ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం, ఫిబ్రవరి 25, 2011

పధ్నాల్గవ సమావేశము, సంపుటము I , నంబరు. 5

వికృతి నామ సం. మాఘ బ. 8

**FRIDAY, THE 25TH FEBRUARY, 2011**

**FOURTEENTH SESSION, VOLUME I, NO. 5**

**6 PHALGUN, 1932 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ మ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ గిడుగు రుద్రరాజు |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి |
| | | శ్రీ చుక్కా రామయ్య |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **అదనపు కార్యదర్శి** | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ప్రత్యేక అధికారి** | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ మహమ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీమతి బి. నరసమ్మ |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| | | శ్రీ జె. రామలింగేశ్వర రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ కలవచెర్ల వెంకటేశ్వర రావు |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| **చీఫ్ మార్షల్** | : | శ్రీ సిహెచ్.వి. చెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీమతి పోరంకి శివదీక్ష |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**అధికార నివేదిక**

**శుక్రవారం, ఫిబ్రవరి 25, 2011**

**విషయ సూచిక**

1. సభా కార్యక్రమం ః
   విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. ప్రకటనులు.

3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు.

4. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

5. అర్జీల సమర్పణ.

6. 2011–12 బడ్జెట్‌పై సాధారణ చర్చ.

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2011,** ఫిబ్రవరి **25**వ తేది, శుక్రవారం

పద్నాల్గవ సమావేశపు ఐదవ రోజు

(సభ ఉదయం **10.00** గంటలకు 'వందేమాతరం' గీతాలాపనతో ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

** ***

MR. CHAIRMAN: Now, Question Hour.

MR. CHAIRMAN: Today, I have received two adjournment motion notices.

The first adjournment motion notice given by Sri Jalli Wilson Garu regarding need to discuss and to solve the problem arising for early completion of the Polavaram Project has been disallowed.

The second and the adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding appointment of SC, ST Commission Chairmen to do the social justice to those communities has also been disallowed.

MR. CHAIRMAN: There two announcements to be made.

**ANNOUNCEMENT-1**

I am to announce to the House that the Computer Centre will be inaugurated today by the Hon'ble Chief Minister at Assembly Library Building at 11.30 A.M. during Tea-Break. All the Members are therefore, requested to participate in the inaugural function.

**ANNOUNCEMENT-2**

**TIME ALLOCATION FOR DISCUSSION ON BUDGET FOR 2011-2012**

| Sl | Party | ::: | Hr.Min |
|---|---|---|---|
| 1. | Indian National Congress | ::: | 2.00 |
| 2. | Telugu Desam Party | ::: | 1.20 |
| 3. | Communist Party of India | ::: | 0.20 |
| 4. | Communist Party of India (Maraxist) | ::: | 0.10 |
| 5. | Progressive Democratic Front | ::: | 0.30 |
| 6. | Democratic Peoples Front | ::: | 0.20 |
| 7. | Telangana Rashtra Samithi | ::: | 0.20 |
| 8. | All India Majlis Ittehad-Ul-Muslimeen | ::: | 0.10 |
| 7. | Independents | ::: | 0.10 |
| | **TOTAL** | ::: | **5.20** |

శ్రీ చేరుపల్లి సీతారాములు (నల్గొండ ) ః అధ్యక్షా, ఎస్‌సి/ఎస్‌టి కమిషన్ చైర్మన్ నియామకం జరపకపోవడం వల్ల దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులను నివారించడానికి తగిన ప్రయత్నాలు జరగడం లేదు. వారి బాధలు వినడానికి ఒక వేదిక లేదు. పోలీసు స్టేషన్లలో వారిని ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదు. ఈ ఎస్‌సి, ఎస్‌టిలపై అగ్రవర్ణాల వారు అనేక సందర్భాలలో, అనేక గ్రామాలలో దాడులు, దౌర్జన్యాలు చేసారు.

కొంతమంది దళితులమీద అటువంటి వివక్షతకు సంబంధించిన అంశాలే కాదు, చేతబడి చేసారనే పేరుతో కొన్ని కుటుంబాల మీద దాడులు చేసి, కాళ్లు, చేతులు విరగగొట్టిన సందర్భాలు వున్నాయి. ప్రభుత్వ మేమో ఎస్‌సి/ఎస్‌టి కమిషన్‌ల చైర్మన్‌ల నియామకం జరుపుతామని చెబుతున్నది. కాని ఆ విధంగా చేయడం లేదు. అందువల్ల ఎస్‌సి/ఎస్‌టి కమిషన్ చైర్మన్ నియామకం జరిపి ఎస్‌సి ఎస్‌టిలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరుతున్నాను. అనేక గ్రామాలలో ఇష్యూస్ వున్నాయి. గతంలో ప్రభుత్వానికి మెమొరాండం కూడా ఇచ్చాము. కాని దాని గురించి చర్చించిన పాపాన పోలేదు. సమస్య పరిష్కారానికి ముందుకు రాలేదు. అందువల్ల నేను ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్‌ను చర్చకు చేపట్టాలని తమరిని కోరుతున్నాను.

మిస్టర్ చైర్మన్ ః ఎస్‌సి/ఎస్‌టి కమిషన్ చైర్మన్ నియామకం చేపడతారా ? గతంలో వున్న నాగార్జున రెడ్డి గారు రిజైన్ చేసి వెళ్లిపోయారు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః సర్, ఆ విషయం గురించి నేను సిఎం గారితో మాట్లాడతాను.

శ్రీ జల్లి విల్సన్ ( కృష్ణా ) ః అధ్యక్షా, పోలవరం ప్రాజక్టు మన జాతీయ ప్రాజక్టుగా వస్తుందని మనం అందరం ఆశిస్తున్న ఈ తరుణంలో కేంద్రంలో వున్న పర్యావరణ శాఖ సృష్టిస్తున్న అడ్డంకులవల్ల ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా పొరుగు రాష్ట్రం ఒడిషా నుంచి అభ్యంతరాలు వస్తున్నాయి. వీటిని అధిగమించడానికి మన రాష్ట్ర ప్రభుత్వం తగిన జాగ్రతలు, చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాము. అందువల్ల మా పార్టీ ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్‌ను చర్చకు చేపట్టాలని తమరిని కోరుతున్నాను.

<u>పామ్ ఆయిల్ రైతులకు ఇస్తున్న విధంగా కొబ్బరి ఉత్పత్తిదారులకు రాయితీలు</u>

LCQ No. 41 (5070) SRI KANDUKULA LAKSHMI DURGESH PRASAD,
SRI GIDUGU RUDRA RAJU,

Will the Minister for Horticulture be pleased to state:

a) Whether there is any proposal to provide concessions to the coconut producers as is being given to the palm oil producers;

b) If so, the details thereof;

c) Whether there is any proposal to provide remunerative price for coconut crop and pension facility to coconut plucking workers;

d) If so, the details thereof?

MINISTER FOR HORTICULTURE, SERICULTURE (SRI RAMREDDY VENKAT REDDY)

a) Yes, Sir.

b) The Coconut Development Board is providing financial assistance of Rs.35,000/- per ha for two (2) years for establishment of New Coconut Gardens.

The Coconut Development Board is providing Financial assistance of Rs.35,000/- per ha in two annual instalments for demonstration of integrated management practices.

c) Government of India has fixed Minimum Support Price for Copra for the season 2011. There is no pension facility for coconut plucking workers.

d) Government of India has fixed Minimum Support Price for copra at Rs.4,525/- per quintal for the season 2011.

10.10 A.M.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ( తూర్పుగోదావరి ) : అధ్యక్షా, కోనసీమ అనగానే పచ్చని చేలు, కొబ్బరి చెట్లు, గల గల పారే నీరు ఇవే కనపడతాయి. అయితే అక్కడ రిచ్‌నెస్ ఎంతుందో అంతే స్థాయిలో పేదరికం కూడా ఉంది. కల్లుగీత కార్మికులకు పెన్షన్ పథకాన్ని వర్తింప చేస్తున్నాం. కొబ్బరిదింపు కార్మికులకు కూడా ఆ తరహా లో పెన్షన్ పథకాన్ని వర్తింపచేయాలని తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించి ప్రభుత్వానికి పంపించటం జరిగింది. నేనడిగిన ప్రశ్నకు మంత్రి గారు సమాధానమిస్తూ ఆ పెన్షన్ ఆలోచన లేదనే మాట చెప్పారు. కొబ్బరి దింపు కార్మికులను మానవతా దృక్పథంతో

మనంచూడవలసిన అవసరం చాలా ఉంది. వారికి కూడా ప్రాణ హాని కలిగే సందర్భాలు, దెబ్బలు తగిలే సందర్భాలు, పని లేని సందర్భాలు చాలా ఎక్కువగా ఉంటాయి. గనుక వాళ్లకు కూడా పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ఏదైతే తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం ఆమోదించిందో దానిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరటం ఒకటి..... ఆయిల్ పామ్ రైతులను మనం చాలా ఎక్కువగా సపోర్ట్ చేస్తున్నాము. బయట మార్కెట్‌లో మొక్క ఒక్కింటికి రు. 70 ఉంటే ప్రభుత్వం సబ్సిడీ మీద రు. 10కే ఇస్తున్నది. అదేవిధంగా బయట ఉన్న పరిస్థితులకంటే భిన్నంగా రు. 17 వేల వరకు ఎరువుల్లో రాయితీ ఇవ్వటం, బిందు సేద్యానికి 90 శాతం సబ్సిడీ ద్వారా ఇవ్వటం, ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఆయిల్ పామ్‌ని మనం చాలా బాగా సపోర్ట్ చేస్తున్న నేపథ్యంలో కొబ్బరికి కూడా ఈ రకంగా సబ్సిడీ మీద మేలురకమైన మొక్కలు అందజేసే కార్యక్రమంలో కానివ్వండి, లేకపోతే ఎరువులు ఇచ్చే విషయంలో గుర్రపు డెక్క లాంటివి సబ్సిడీ మీద ఇచ్చే విషయంలో కానివ్వండి తప్పనిసరిగా గమనించాలనే మాట కూడా మినిస్టర్ గారిని నేను కోరుతున్నాను. అదేవిధంగా పెన్షన్ ఇచ్చే విషయంలో మాత్రం మానవతా దృథంతో ప్రభుత్వం వ్యవహరించాలని కోరుతున్నాను.

శ్రీ గిడుగు రుద్రరాజు ( తూర్పుగోదావరి ) : అధ్యక్షా, 1996వ సంవత్సరంలో మా తూర్పు గోదావరి జిల్లాలో తీవ్రమైన తుఫాను, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నల్లి అనే ఒక వెరైటీ తెగులు కొబ్బరి పంటకు సోకటం జరిగింది. ఈ నల్లి నివారణకు ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపట్టిందా? చేపడితే ఎటువంటి చర్యలు చేపట్టింది? కల్లు గీత కార్మికుల కల్లు గీసే సమయంలో చెట్టుపై నుండి పడి చనిపోతే రెండు లక్షలు ఆ సొసైటీ నుండి ఇవ్వటం జరుగుతుంది. అట్లాగే కొబ్బరిదింపు కార్మికులు కూడా కొబ్బరిని దించేటప్పుడు ప్రమాద వశాత్తూ పడి చనిపోతే వారికి కూడా ఏమైనా ఇస్తున్నారా? అలా ఇవ్వటానికి ఎంతమందిని ఐడెంటిఫై చేశారని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ బి.చెంగల్రాయుడు (కడప) : అధ్యక్షా, మేము ఈ మధ్య కమిటీ పర్యటనలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా పట్టిసీమకు వెళ్లటం జరిగింది. అక్కడ మేం, మా కమిటీ సభ్యులు కృష్ణా రెడ్డి గారు తదితరులం కొబ్బరి దింపు కార్మికుల పనితీరును గమనించడం జరిగింది. నిజంగా వాళ్లు స్కిల్డ్ లేబర్. అక్కడా చెట్లు ఎక్కుతున్నారు. ఇక్కడా చెట్లు ఎక్కుతున్నారు. కాబట్టి వీళ్లకు కూడా పెన్షన్ పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం తప్పనిసరిగా హామీ ఇవ్వాల్సిన అవసరముంది. హామీ ఇస్తారని కూడా ఆశిస్తున్నాను.

శ్రీ ఆర్. వెంకట రెడ్డి: గౌరవ సభ్యులు చెప్పిన విధంగా పెన్షన్ గురించి తప్పనిసరిగా పరిశీలిస్తాము.

**(డాక్టర్ ఎమ్‌విరావ్ గారికి ఆయన చేసిన పరిశోధనలకు గాను లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు వచ్చిందికాబట్టి ఆయనను సభ తరఫున అభినందించాలని శ్రీ గిడుగు రుద్రరాజు గారు ఈ సందర్భంగా చైర్మన్‌కు ప్రతిపాదించగా కరతాళధ్వనులతో సభ ఆయనను అభినందించింది. )**

MR. CHAIRMAN: Dr Rao Garu, you are a Senior Member. First, I expected your supplementary.

డాక్టర్ ఎమ్.వి.రావ్ ( నామినేటెడ్ ) ః ధన్యవాదాలండీ...... మీ ఆశీర్వచనాలు, ప్రేమ వలన నాకు ఈ అవార్డ్స్ వస్తున్నాయి. మొన్న మహేంద్ర అండ్ మహేంద్ర గ్రూప్ వారు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు ఇచ్చారు. ఇక్కడ రెండు విషయాలు తమతో చెప్పాలనుకుంటున్నాను. రుద్ర రాజు గారు నల్లి తెగులు గురించి చెప్పారు. నల్లి తెగులును కంట్రోల్ చేయటానికి 20 ఏళ్ల నుంచిప్రయత్నాలు చేస్తున్నాము. అది మెక్సికో నుంచి వచ్చింది. మెక్సికో నుంచి హవాయ్ ఐలెండ్స్ అక్కన్నుంచి ఫిపిప్పైన్స్, తరువాత ఇండోనేషియా, కొలంబో, తరువాత అక్కడనుంచి కేరళ వచ్చింది. నాలుగు సంవత్సరాల్లో దక్షిణ దేశమంత్రా స్ప్రెడ్ అయిపోయింది. దీనిని కంట్రోల్ చేయటానికి కొన్ని కోట్ల రూపాయలను ఖర్చు పెట్టటం జరిగింది. ఇప్పటి వరకు కంట్రోల్ చేయటానికి దారి కనిపించలేదు. కెమికల్స్‌తో కంట్రోల్ చేయాలంటున్నారు కాని చాలా కష్టంగా ఉంది. పెస్టన్ వెరైటీస్ ఎక్కడో ఉంటాయని, అని వర్జిన్ ఐల్యాండ్స్ నుంచి, పసిఫిక్ ఐల్యాండ్స్ నుంచి కూడా తెప్పించాం. కాని ట్రై చేస్తున్నాం. కాని ప్రపంచంలో ఎక్కడా రెసిస్టెన్స్ అన్నది లేదు. మనం ఇబ్బంది పడుతున్నాం. కొబ్బరి క్వాలిటీ చాలా తగ్గిపోతున్నది. ఇది చాలా దురదృష్టం. ఇది మన ఆంధ్ర లోనూ, కేరళలోనూ ఎక్కువగా ఉంది. కర్నాటకలో కూడా ఎక్కువగా ఉంది.

రెండోది ఆయిల్ పామ్ గురించి మాట్లాడారు. కొబ్బరికి కూడా ఆయిల్ పామ్ మాదిరి కన్షెషన్ ఇవ్వాలని అడిగారు. ఆయిల్ పామ్‌ను ఒక స్పెషల్ ప్రోగ్రామ్‌గా తీసుకొచ్చాము. 1986వ సంవత్సరంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు నాకు బాధ్యత ఇచ్చి ఆయిల్ మిషన్‌కు హెడ్‌గా వేసినప్పుడు నాకు గ్రౌండ్‌నట్ వల్ల ఆయిల్‌ను ఇంప్రూవ్ చేసే అవకాశం లేకపోయిన సందర్భాలలో ఆయిల్ పామ్‌ను ఫస్ట్ టైం తీసుకొచ్చి ఇంట్రడ్యూస్ చేశాము. ఆయిల్ పామ్ నుంచి వచ్చిన ఆయిల్ ఏ పంటలోనూ రాదు. బాగా పండే గ్రౌండ్‌నట్ ఒక హెక్టార్‌కు ఒక టన్ను వస్తే ఇది హెక్టార్‌కు ఆరు టన్నులు, ఏడు టన్నులు, కొంతమంది 11 టన్నులు కూడా తీశారు. The best source of oil is oil-palm. అందువలన ఒక లక్ష ఎకరాల వరకు మన ఆంధ్రలో వేశాము. (ఈ సందర్భంగా ప్రస్తుత రెవిన్యూ మంత్రి మరియు గతంలో వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి లక్ష ఎకరాలు కాదు లక్ష హెక్టార్లు అని సరిచేశారు ) Andhra is Number One in Oil Palm cultivation. మన కోనసీమలో కూడా ఆయిల్ పామ్ పంట బాగా వస్తున్నది. కాబట్టి రైతులు ఎక్కువగా ఆయిల్ పామ్ పంటను వేసే విధంగా మనం ఎంతో ప్రోత్సహించవలసిన అవసరముంది.

**<u>చేపల ఉత్పత్తి తగ్గుదల</u>**

LCQ No. 42 (5035) SRI B. MOHAN REDDY,

Will the Minister for Animal Husbandry, Dairy Development, Fisheries & Veterinary University be pleased to state:

a) Whether it is a fact that fish production in the State has decreased due to improper maintenance of water tanks; and

b) If so, the steps taken in this regard?

MINISTER FOR ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT, FISHERIES & VETERINARY UNIVERSITY (SRI P. VISWARUP)

a) No, Sir.

b) Does not arise.

శ్రీ బి.మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్): మంత్రి గారు విజిటేరియనో నాన్ విజిటేరియనో నాకు తెలియదు. కాని చేపలంటే నాన్ విజిటేరియన్స్‌కు చాలా ఇంటరెస్ట్. ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని విన్నాను. చేపల ఉత్పత్తి, పెంపకం మరియు అభివృద్ధి కోసం ఏవిధంగా కృషి చేస్తున్నారు? పెద్ద పెద్ద చెరువులను చేపల పెంపకం కోసం నిర్మాణం చేసే ఉదేశం ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా అని మంత్రి గారిని అడుగుతున్నాను. ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతంలో కొత్తగా ఎన్నింటిని నిర్మిస్తున్నారు?

శ్రీ పినిపే విశ్వరూప్ (అమలాపురం): అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఉప్పునీటి రొయ్యల ఉత్పత్తిలో, అదేవిధంగా మంచినీటి రొయ్యల ఉత్పత్తిలో మొదటిస్థానంలో ఉంది. మంచినీటి చేపల ఉత్పత్తిలో రెండవ స్థానంలోనూ, సముద్ర చేపల ఉత్పత్తిలో ఐదవ స్థానంలోనూ ఉంది. రాష్ట్రంలో వర్షాలు 2008-09లో మరియు 2009-10లో తక్కువ స్థాయిలో ఉండటం వలన చేపల ఉత్పత్తి ఆ సంవత్సరాల్లో కొంత మేర తగ్గిన మాట వాస్తవం. అయినప్పటికీ చేపల ఉత్పత్తి పెంచటానికి మత్స్యశాఖ వివిధ పథకాల ద్వారా పెద్ద చెరువులు, రిజర్వాయర్లలో పెద్దసైజు చేపపిల్లలను విడుదల చేయటానికి చర్యలు తీసుకుంది. చేప పిల్లల పెంపకంలో మెళకులవలను వివిధ మత్స్య సహకార సంఘాలకు చెప్పటం జరుగుతున్నది. అదేవిధంగా ఈ రాష్ట్రంలో తొలిసారిగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చెరువుల్లో పూడిక తీత పనులను చేపట్టుటకు గ్రామీణాభివృద్ధి శాఖతో టై-అప్ చేయటం జరిగింది. గత ఐదు సంవత్సరాల కాలంలో సాధించిన మంచినీటి చేపల ఉత్పత్తి వివరాలు దీనితోపాటు జతపరచడమయ్యింది. చేపల ఉత్పత్తిని పెంచుటకు దిగువన పేర్కొన్న పథకాలను అమలు చేయటం జరుగుతున్నది. చేపల చెరువుల్లో పూడిక తీత పనులను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టుటకు గ్రామీణాభివృద్ధి శాఖను మత్స్యశాఖ కోరటం జరిగింది. అదేవిధంగా చేపల చెరువుల్లో చేపల ఉత్పత్తిని పెంచుటకు ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ యాజమాన్య పథకం ద్వారా గత మూడు సంవత్సరాల నుండి పెద్ద సైజు చేప పిల్లలను వదలటం జరిగింది. దీని

వలన చేపల ఉత్పత్తి అధికమవుతుంది. 2008 -09 లో 151.96 లక్షల టన్నుల చేపలు ఉత్పత్తి అయితే, 2009 -10 లో 137. 47 లక్షల టన్నుల చేపలు, అదేవిధంగా, 2010 -11 లో 93 .14 లక్షల టన్నుల చేపలు ఉత్పత్తి చేయటం జరిగింది. జాతీయ మత్స్య అభివృద్ధి మండలి వారి ఆర్థిక సహాయంతో పెద్ద పెద్ద చెరువులు, రిజయర్వాయర్‌లలో 2008-09 లో 1741.80 లక్షలు 2009-10 లో 24.72 లక్షలు 2010-11 లో 243.58 లక్షల పెద్ద సైజు చేప పిల్లలను విడుదల చేయడం జరిగింది. 2005-06 లో 1,51,736 లక్షల టన్నుల ఉత్పత్తి సాధిస్తే 2006-07 లో 1,77,486 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి జరిగింది. 2007-08 లో 2,13,396 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి జరిగితే 2008-09 లో 2,79, 423 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి జరిగింది. 200 9-10 లో 2,69,000 లక్షల టన్నులు అంటే కేవలం 10 వేల టన్నులు మాత్రమే తగ్గింది. మొత్తం మీద మన రాష్ట్ర ప్రభుత్వం చేపల ఉత్పత్తిలో దేశంలోనే అత్యున్నత స్థానంలో ఉందని చెప్పుకోవచ్చు.

శ్రీ బి.మోహన్‌రెడ్డి : ప్రభుత్వం ప్రత్యేకంగా చేపల పెంపకం కోసం కొత్తగా ట్యాంకులు కట్టి చేపల ఉత్పత్తి అభివృద్ధికి ఏమన్నా చర్యలు తీసుకుంటున్నారా? అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య ( నెల్లూరు) : అధ్యక్షా, ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీల్లో చేపల వృత్తికి సంబంధం లేని, అనుభవం లేని, ఆ పనులు తెలియని ప్రైవేట్ వ్యక్తులు బినామీ పేర్లతో సొసైటీ చైర్మన్లుగా కొనసాగుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? వస్తే అలాంటి వారిపై ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటుందో చెప్పాలని మంత్రి గారిని తమ ద్వారా అడుగుతున్నాను.

ఉ.10.20

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, ప్రధాన మంత్రి ప్యాకేజ్ క్రింద స్వంతంగా చెరువులను త్రవ్వుకున్న వారికి 40 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతోంది. 809 హెక్టార్లలో చెరువుల నిర్మాణం ఈ పథకం ద్వారా చేపట్టడం జరుగుతుందని గౌరవ సభ్యులు మోహన్ రెడ్డి గారికి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా, మత్స్యకారుల సొసైటీలకు బోగస్ సభ్యులు చైర్మన్లుగా ఉన్న సొసైటీల సమాచారాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే, తప్పనిసరిగా అనర్హులను తొలగించి, అర్హులైన సభ్యులకు మత్స్యకారుల సొసైటీలను అప్పగించడం జరుగుతుందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులు బూదాటి రాధాకృష్ణయ్య గారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో కొండాపురం మండలంలో బోగస్ మత్స్యకారుల సొసైటీలు ఉన్నాయని అధికారుల దృష్టికి, మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చి దాదాపు ఒకటిన్నర సంవత్సరానైనా ఇప్పటివరకు ఎటువంటి చర్య తీసుకోలేదు.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు సదరు బోగస్ సొసైటీల సమాచారం గురించి వ్రాత పూర్వకంగా, వినతి పత్రం ఇస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## విద్యార్థులకు ఆరోగ్య రక్ష పథకం

L.C.Q. No. 5022 (43)

SRI Gidugu Rudra Raju,

Will the Minister for Primary Education and Sarva Siksha Abhiyan be pleased to state:

a) Whether there is any proposal to implement Arogya Raksha Programme for the health of school going children; and

b) If so, the details thereof?

**MINISTER FOR PRIMARY EDUCATION (SRI S.SAILAJANATH)**

a) Yes Sir,

b) Details are placed on the table of the House.

**Brief Note on School Health (JBAR)**

- A School Health program called **Jawahar Bala Arogya Raksha – JBAR** (Child Holistic Improvement Program- CHIP) in the State is proposed for revitalizing the exsisting School Health (SH) services. This Program was launched on an auspicious day for children i.e. Nov 14th 2010 by the Honorable Chief Minister at state level and Hon'ble Ministers/Public Representatives/Collectors at the district level.

- JBAR will cover all children in Government and Government aided schools/hostels form classes 1-10.

- The implementation will be phased on a priority basis i.e. Ashram school / Residential schools, minority schools/ Hostel attached schools/Out of School children enrolled in schools getting education in special training centres / KGBVs etc in the first place followed by all Primary, Upper and High schools, private aided schools and private unaided schools.

- At the District level, a Dy. Civil surgeon/Sr.CAS cadre officer are posted as JBAR Coordinator exclusively for JBAR with Project Officer SSA acting as Nodal Officer from Education side for all practical purposes for working together.

- A State School Health Working Committee (SSHWC) was formed with 3 Officers drafted from School Education and Health departments to operationalise the program under the overall supervision of a Joint Director of Population Stabilisation and School Health in Directorate of Health , Koti.

- The Components of School Health Program in Andhra Pradesh drawn: from the NRHM Guidelines for School Health, are as follows:

Screening, health care and referral:

a) Screening of general health, assessment of Anaemia/Nutritional status, visual acuity, hearing problems, dental check up, common skin conditions, heart defects, physical disabilities, learning disorders, behavior problems.

b) Basic medicine kit to be provided to take care of common aliments prevalent among young school going children.

c) Referral Cards for priority services at District / Sub- District hospitals.

1 Immunization
   a) Fixed day activity: For school children the immunization will be done in the school
   b) Coupled with education about the issue

3. Micronutrient (Vitamin A & Iron Folic Acid ) Management:
   a) Weekly supervised distribution of Iron – Folate tablets coupled with education about the issue
   b) Vitamin – A as per national schedule.

4. De – worming
   a) As per national guidelines
   b) Biannually supervised schedule
   c) Prior IEC with intimation to families to bring siblings to school on the fixed day
   d) Siblings of students also to be covered

5. Health Promoting Schools
    a) Counseling services, promotion of mental well – being.
    b) Physical education, health education
    c) Peer leaders as health educators
    d) Adolescent health education
    e) Health clubs, Health Committees, Health jamborees
    f) First Aid room/ corners or clinics.
6. Capacity building of teachers and involved health personnel
7. Monitoring & Evaluation
8. Mid Day Meal.

- The core components of the program are Health Education, Health Screening of all children twice a year by the concerned PHC doctor along with his/her team.

- Referral is an important part of the program where the Medical Officer (MO) will refer children requiring specialist services to a nearby referral hospital. During the monthly visit by the MPHAs to the Schools, follow up of both prevention and treatment of children including referral will occur.

- A Comprehensive School Health Record has been developed, printed and supplied to all the districts separately for classes 1-5 and 6-10. (82 lakhs printed) to take up screening of all children from 10th January 2011 after the trainings are over.

- Joint training of health and education personnel is planned on a cascade mode at all levels. The training will be of one day at **State and District level** and 2 days in **Mandal level** where comprehensive training manual (1.60 lakhs printed), School Health Records (82 lakhs printed) and two films one exclusive on medical screening of children and another on health education in schools will be used. The trainings planned are completed at all levels in all 22 districts and screening of children at school point is initiated.

- Few IEC Materials (Posters) on health education themes to be used by Teachers as well as MPHAs (Multi Purpose Health Assistants) in schools month wise have been developed for the programme.

- Presently the School Health check up was initiated in the schools priority wise with the help of House surgeons of both private as well as Govt. Medical colleges in the state by providing Mobility and other related facilities.

- On 24th February Deworming/Hands Washing Day is planned across the State in all schools with IEC materials/Mobilization activities. Guidelines have been provided to all the concerned district officers of both Education and Health Departments
- Relevant instructions have been given to the Referral Hospitals for smooth delivery of the services as and when the children are referred.

శ్రీ గిడుగు రుద్రరాజు (తూర్పుగోదావరి) : అధ్యక్షా, ఒక కొత్త కార్యక్రమాన్ని తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి గారిని, మంత్రి గారిని అభినందిస్తూ, ఈ ప్రాజెక్టు అమలు తీరుపై సభకు కొంచెం వివరంగా తెలియజేస్తే బాగుంటుందని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. మంత్రి గారి సమాధానంలో కాదండి, లేదండి అంటే క్రొత్త ప్రోగాం కాబట్టి మాకేమి అర్థం కావడం లేదు. ముఖ్యంగా, ఒకటవ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన ప్రోగ్రాం కాబట్టి, కొంచెం వివరంగా చెబితే బాగుంటుంది. అదే విధంగా, ఈ ప్రోగ్రాం అమలుకు ప్రభుత్వం తీసుకున్న మెజర్స్ ఏమిటి? దీనిని ఏ స్థాయిలో అమలు చేస్తారు? ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యంతో చేపడతారా? పీహెచ్‌సీ స్థాయిలో అమలు చేస్తారా? లేక ఇంకా ఏదైనా స్థాయిని నిర్దేశించారా అనేది వివరంగా తెలియజేస్తే బాగుంటుందని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : రుద్రరాజు గారూ, దీనికి సంబంధించి ఐదు పేజీల నోట్ సభ ముందు ఉంచడం జరిగింది.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (తూర్పుగోదావరి) : అధ్యక్షా, నిర్బంధ ప్రాథమిక విద్యా పథకాన్ని ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వాన్ని ఒక ప్రక్కన అభినందిస్తున్నాను. అదే విధంగా, ప్రాథమిక స్థాయిలో ఎక్కువ మంది పిల్లలు పాఠశాలలకు వెళ్లాలంటే వాళ్లు ఆరోగ్యంగా ఉండాలనే బాధ్యతను ప్రభుత్వం గుర్తించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసేందుకే మాట్లాడుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, "జవహర్ బాల ఆరోగ్య రక్ష" చాలా మంచి పథకం. ఈ పథకాన్ని గత సంవత్సరం నవంబర్,14 వ తేదీ నుండి మొదలు పెట్టిన తరువాత ఇప్పటివరకు ఎంత మంది పిల్లలకు వైద్య సదుపాయం కల్పించారనే దానిపై ఏమైనా లెక్కలు ఉన్నాయా? ఈ పథకం గురించి ఎక్కువ ప్రచారం ఎందుకు జరగడం లేదు ఎందుకు? ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న డాక్టర్లు, నర్సులు పాఠశాలలకు వెళ్లి వైద్యం చేస్తారని చెబుతున్నారు కాని, ఎక్కడా ఆ విధంగా పిల్లలకు వైద్యం చేస్తున్నట్లు మా దృష్టికి రాలేదు. అసలు, పాథమిక ఆరోగ్య కేంద్రాలలోనే డాక్టర్లకు దిక్కు లేదు. ఈ ప్రోగ్రాంలో డాక్టర్లే పాఠశాలలకు వెళ్లి పిల్లలను పరీక్షించి ట్రీట్‌మెంట్ ఇవ్వాలి కాబట్టి ఈ స్కీంతో సంబంధమున్న యూనియన్ లీడర్లతో కాని, ఎం.ఎల్.సీలతో కాని సమావేశాలు పెట్టే అవకాశం ఉందా? ఈ పథకం గురించి ఎక్కువగా ప్రచారం చేసి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తే పిల్లలను బాగా తీర్చిదిద్దడానికి అవకాశం ఉండడమే కాకుండా, పిల్లలకు మెరుగైన ఆరోగ్య సౌకర్యం లభించడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, జవహర్ బాల ఆరోగ్య రక్ష ప్రోగ్రాంను నవంబర్, 14 వ తేదీ నుండి ప్రారంభించారు. డిసెంబరు నెలఖారు లోపు పిల్లలందరికి ఈ ఆరోగ్య రక్ష కార్డులు ఇస్తామని ఆ రోజు సమావేశంలో చెప్పారు కాని ఇంతవరకు చాలా పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పంపిణీ కాలేదు. ఈ కార్డుల పంపిణీ ఎప్పటి లోపు పూర్తి చేస్తారని మీ ద్వారా మంత్రి గారిని ఆడుగుతున్నాను.

శ్రీ యస్. శైలజానాథ్ (సింగనమల) ః అధ్యక్షా, పాఠశాల విద్యను మరింత మెరుగ్గా తీర్చి దిద్దడం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది. దీనికి ఆరోగ్య రక్ష అనే పేరు ఉన్నప్పటికీ, అనేక లక్ష్యాలను సాధించడం కోసం ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. గత సంవత్సరం నవంబర్,14 వ తేదీన ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి డా. కె. రోశయ్య గారి చేతుల మీదుగా ఈ ప్రోగ్రాంను ప్రారంభించడం జరిగింది. ఇక్కడ కొన్ని విషయాలను చెప్పుకోవలసి వస్తుంది. ఒప్పుకోవలసి కూడా వస్తుంది. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దాదాపు రూ.14,000కోట్లను విద్యా శాఖకు కేటాయించడం జరిగింది. జలయజ్ఞం తరువాత, అత్యధిక బడ్జెట్ కలిగిన శాఖ విద్యా శాఖ.

(హర్షద్వానాలు)

అలాగే, విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దే బాధ్యత విద్యా శాఖదే అని నమ్ముతున్నాను. సభ్యులు అడిగిన ప్రశ్న చాలా చిన్నదిగా ఉన్నా విషయం మాత్రం చాలా పెద్దది. దీనిలో భాగంగానే అనేక అంశాలను ప్రభుత్వం శాస్త్రీయంగా పరిశీలించింది. విద్యను అభివృద్ధి చేయడానికి మౌలికసదుపాయాల కల్పన అనేది ఒక భాగమైతే, పిల్లలు బడికి హాజరు కాకుండా ఉండడం, డ్రాప్ అవుట్స్, ఉపాధ్యాయులు పాఠశాలకు హాజరు కాకపోవడం, అనుకోకుండా క్లాసులు తీసుకోకపోవడం వంటి అనేక అంశాలను అందరూ ఒప్పుకుంటున్న విధంగానే, చిప్ ప్రోగ్రాం ద్వారా శాస్త్రీయంగా గుర్తించడం జరిగింది. బాలుడు లేక బాలిక ఆరోగ్యం బాగా లేకపోవడం వల్ల దాదాపు 20 శాతం మంది పిల్లలు క్లాసులను ఎగగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారనే విషయం ప్రధానంగా అర్థమయింది. నాలుగైదు రోజులు లేక ఒక వారం రోజుల పాటు అనారోగ్య కారణాల వల్ల పిల్లవాడు పాఠశాలకు వెళ్లడం మానివేసిన తరువాత సహజంగా పిల్లవాడికి పాఠశాలకు వెళ్లాలనే ఉత్సాహం తగ్గిపోతుంది. ఆ బాలుడు లేక బాలికతోపాటు ఆ కుటుంబంలో ఇంకా చదువుకుంటున్న చిన్న పిల్లలు కూడా సహజంగానే బడి మానివేసే అవకాశం ఉంటుంది. కాబట్టి, ఆరోగ్యకరమైన సమాజాన్ని సృష్టించాలంటే.. ఆరోగ్యకరమైన విద్యా వ్యవస్థ ఉండాలి. ఆరోగ్యకరమైన విద్యా వ్యవస్థ ఒక మంచి విద్యార్థిని తయారుచేసినప్పుడు ఈ రాష్ట్రం, దేశం ముందుకు వెళ్లుతుందనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని తీసుకురావడం జరిగింది.

MR. CHAIRMAN: Detailed note is before the House.

శ్రీ యస్. శైలజానాథ్ ః అధ్యక్షా, దాదాపు 82లక్షల మంది పిల్లల ఆరోగ్యానికి ఉద్దేశించిన ప్రాజెక్టు ఇది. దీనిని జాతీయ గ్రామీణ ఆరోగ్య సంస్థ, సర్వశిక్షా అభయాన్ కలిసి తయారుచేసుకొని చేపట్టడం జరిగింది. రాష్ట్రంలో హైదరాబాద్ జిల్లా మినహా మిగతా జిల్లాలన్నింటిలో అమలు జరుగుతోంది. హైదరాబాద్ అర్బన్ జిల్లా కాబట్టి ఈ కార్యక్రమం నుండి మినహాయించడం జరిగింది. ఈ జిల్లాను కూడా కవర్ చేయడానికి జాతీయ గ్రామీణ ఆరోగ్య సంస్థ, సర్వశిక్షా అభయాన్ ద్వారా ప్రయత్నం చేస్తున్నాం. బహుశా వచ్చే విద్యా సంవత్సరానికి ఈ జిల్లాను కూడా కవర్ చేయడం జరుగుతుంది. ఎక్కడా ఈ పథకం అమలు కనపడడం లేదని సభ్యులు మోహన్‌రెడ్డి గారు చెప్పిన దానిలో వాస్తవం లేదు కాని, వాళ్లు ఆశించిన స్థాయిలో కనపడకపోయి ఉండవచ్చు. ఈ కార్యక్రమాన్ని క్రొత్తగా ప్రారంభించినా మొత్తం మీద బాగానే అమలు జరుగుతోంది. జిల్లా స్థాయిలోను, మండల స్థాయిలోను ట్రైనింగ్ క్యాంపులు ఇప్పటికే పూర్తి అయ్యాయి. చాలా పాఠశాలల్లో క్యాంపులు పెట్టడం

జరిగింది. ఆషామాషీగా ఈ పథకాన్ని చూడడం జరగదు. దీనిని పిల్లలు నేర్చుకునే స్థాయి నుండి మొదలు పెడితే వారి యొక్క మానసిక వికాసం అభివృద్ధికి తోడ్పడుతుంది. అలాగే, బహుశా మీ తరంలోనూ, మా తరంలోను చిన్నప్పుడు చూచి ఉండకపోవచ్చు. కాని ఇప్పుడు చాలా మంది పిల్లలకు దృష్టి లోపం ఉంటుంది. పిల్లలు దీనిని కనుక్కోలేరు. వాళ్లు చెప్పలేరు. అలాగే, కొద్దిమంది పిల్లలకు వినికిడి సమస్య ఉండే అవకాశం ఉంది. మరికొద్దిమంది పిల్లలకు గుండె సమస్యలు ఉండే అవకాశం కూడా ఉంది. అలాగే, రాజకీయ, ఆర్థిక, సామాజిక కారణాల దృష్ట్యా, భారతదేశంలోని చాలా మంది పిల్లలకు ఇప్పటికి కూడా పోషకాలు కలిగిన బ్యాలెన్స్‌డ్ డైట్‌ను సరిగా అందించకపోవడం వల్ల అనేక మంది పిల్లలు అనారోగ్యానికి గురవడం చూస్తున్నాం. చిన్న చిన్న లోపాల వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్-ఎ, విటమిన్-బి మొదలైన వాటి లోపాల వల్ల చాలా మంది పిల్లలలో పెద్ద ఎత్తున అంధత్వాన్ని, కుంటి తన్నాన్ని, బుద్ధిమాంద్యతను కలుగచేసే పరిస్థితులను చూస్తున్నాం. చిన్న, చిన్న ఇన్‌ఫెక్షన్లు పిల్లలకు గుండె జబ్బులను కలుగచేస్తున్నాయి. చిన్నప్పుడు రుమాటిక్ జ్వరం వస్తే, కాలక్రమేణా అది పెద్ద ఆపరేషన్ అవసరమయ్యే రుమాటిక్ హార్ట్ డిసీజ్‌గా మార్పు చెందే అవకాశం ఉంది. కాని, ఒక చిన్న పెన్సిలిల్ ఇంజక్షన్ ఇస్తే తగ్గిపోవడానికి అవకాశం ఉంది.

MR. CHAIRMAN: We are not going for short discussion.

SRI S.SAILAJANATH: No, Sir. Actually all the Hon'ble Members were requested.

MR. CHAIRMAN: Five pages detailed note is circulated before the House.

శ్రీ యస్. శైలజానాథ్ : అధ్యక్షా, దీనిలో ఎవరిని ఇబ్బంది పెట్టే ఉద్దేశ్యం లేదు. దీని పట్ల..

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, మంత్రి గారిని టెక్నికాలిటీస్ గురించి అడుగుతున్నాను. ఏ విధంగా చేస్తారనే దాని మీద అడిగాను.

శ్రీ యస్. శైలజానాథ్ : అదే చెబుతున్నాను అధ్యక్షా. గౌరవ సభ్యులు దీనిలో ప్రత్యేకతను గురించి తెలియజేయమన్నారు కాబట్టి చెప్పడం జరుగుతోంది. మండల స్థాయిలో ఒక డెప్యూటీ సివిల్ సర్జన్ లేక సీనియర్ సివిల్ సర్జన్ నాయకత్వంలో సర్వశిక్షా అభయాన్ నుండి ఒకరిని, పారా మెడికల్ నుండి ఒకరిని పెట్టి ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాము. జిల్లా స్థాయిలో కూడా జిల్లా కలెక్టరు, అలాగే, ప్రాజెక్టు ఆఫీసరు, వివిధ సంక్షేమ శాఖల అధికారులతో కమిటీని ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని చేయడం జరుగుతోంది. రాష్ట్ర స్థాయికి వచ్చే సరికి విద్యా శాఖ నుండి ముగ్గురు, డైరక్టర్ ఆఫ్ హెల్త్ ఆఫీసు నుండి ఇద్దరు అధికారులను తీసుకొని ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాము. బీసీ,ఎస్సీ, ఎస్టీ, మహిళా, శిశు సంక్షేమ శాఖల వంటి అన్ని సంక్షేమ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాము. This is a noval programme. ఈ విషయంలో సభ్యులందరి సహకారాన్ని కోరతున్నాను. ఇప్పటికే, అకడమిక్ మోనిటరింగ్ కమిటీల ద్వారా తల్లిదండ్రులతోనూ, ఉపాధ్యాయులతోనూ, గ్రామంలో ఉన్న సోషల్ వర్కర్లతోనూ కలిసి దీని మీద పనిచేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మనవి చేస్తున్నాను.

MR CHAIRMAN : L.C.Q. No. 5327 (44) is deemed to have been answered.

## భాషాపండితుల అప్‌గ్రేడేషన్

LCQ No. 5327 (44) SRI Pochim Reddy Subba Reddy, MLC

Will the Minister for Secondary Education be pleased to state:

a) Whether it is a fact that the former Chief Minister assured to upgrade Grade-II Language Pandit Posts in High Schools into Grade-I Posts;

b) If so, whether it is also a fact that the said assurance has not been Implemented till now; and

c) If so, the time by which the posts will be upgraded?

MINISTER FOR SECONDARY EDUCATION (SRI K. PARTHASARATHI)

a) No, Sir.

b) Does not arise.

c) Does not arise.

**<u>తి.తి.దే.ను పురావస్తు శాఖకు అప్పగించుట</u>**

ఉ. 10.30

ప్రశ్న నెం . 5268 (45)

సర్వశ్రీ కనుకుల జనార్థన్ రెడ్డి, దాడి వీరభద్రరావు, బాలసాని లక్ష్మీ నారాయణ, ఎం .ఎల్.సిలు

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) తిరుమల తిరుపతి దేవస్థానాన్నంతటిని పురావస్తు శాఖకు అప్పగించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు : (శ్రీ జూపల్లి కృష్ణారావు )

అ) లేదండీ.

ఆ ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కనుకుల జనార్థన రెడ్డి ( నామినేటెడ్) : అధ్యక్షా, ఈ ప్రశ్నకు సమాధానం మంత్రిగారు మేడిపండు ఉన్నట్లు చెప్పారు. కొన్నింటికి లేదు అని చెప్పారు. ది.5.2.2011న పేపర్లో పురావస్తు జాబితాలో వెంకన్న, రాష్ట్రప్రభుత్వానికి కృష్ణారావు లేఖ అని ఒక వార్త వచ్చింది. ఇది వాస్తవం కాదా? మనం రోజూ, దేవుడు మనలను రక్షించాలి అని ప్రార్థన చేస్తుంటాము. అయితే ఆయనకు రక్షణ కరువైనదని బయట వార్తలు వస్తున్నాయి. అసలు ఈ.వోగారికి ఆర్కియాలజీ శాఖకు లేఖ వ్రాయాలని ఆయన మనసులోకి ఎందుకు వచ్చిందో తెలియదు. అక్కడ వారి పరిపాలన చూస్తుంటే ....... చాలావరకు ఎన్నో సేవల టికెట్ల విషయంలో గానీ, ఎప్పుడు పడితే అప్పుడు తలుపులు మూయడం, ఇష్టారాజ్యంగా చేయడం, కొన్ని సంవత్సరాలకు గాను టికెట్లు ఇష్యూ చేయడం, క్యాన్సిల్ చేయడం వంటి విషయాలు వాస్తవం కాదా? ఇన్ని చేసిన తరువాత వారి నిర్ణయాన్ని క్యాన్సిల్ చేయడం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, అధికారులు వారి

పరిధిని అతిక్రమించకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. అలాగే, టిటిడి బోర్డును మరల ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏమైనా ఉన్నదా అని మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, టిటిడి దేవస్థానంతోబాటుగా ఇతర 8 దేవాలయాలకు సంబంధించి 21.1.2011 నాడు వాస్తవంగా ఆర్కియాలజీ డిపార్టుమెంట్‌కు లేఖ వ్రాయలేదు, ఇది రాష్ట్ర సాంస్కృతిక శాఖ నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాని యొక్క సారాంశం: “Bill 2010 with Tirumala Tirupati Devastanam having the same estate, right, title and interest and the emolument without any restriction on customary religious observances and also without any infringement of Andhra Pradesh Charitable and Endowment Act., 30/1997” and to address a letter to the Ministry of Culture, Government of Andhra Pradesh to take necessary action on the above accordingly టిటిడి అథారిటీ వారు ఈ డిపార్ట్‌మెంట్‌కు ఒక లేఖ వ్రాయడం జరిగింది. టిటిడి పరిధిలోని పద్మావతి అమ్మవారి దేవస్థానం, గోవిందరాజస్వామి వారి దేవస్థానం మొదలగునవి ఉన్నాయి. వాస్తవంగా ఈ లేఖ వ్రాసిన సంగతి ప్రభుత్వం దృష్టికి వచ్చిన తరువాత సంబంధిత అధికారులతో మాట్లాడి, చేసిన తీర్మానాన్ని విత్‌డ్రా చేయడం జరిగింది. టిటిడి దేవాలయాలన్నీ ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌కు ఇచ్చేస్తున్నారనే అభిప్రాయం వచ్చింది. ఆ విధంగా చేస్తే దేవాలయాలు మూతపడతాయని ప్రజలంతా అనుకున్నారు. ఆ విధంగా దేవాలయాలు మూత పడవు. అయితే, వాస్తవమేమిటంటే శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి దేవాలయం, శ్రీనివాస మంగాపురం – ఆర్కియాలజీ ఆధ్వర్యంలో ఉన్నది as far as emolument is concerned. శతాబ్దాలనుండి మన సంపద డామేజి కాకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అక్కడ నిత్య ధూపదీప నైవేద్యాలతోపాటు అన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయి. తిరుమలలోని వెయ్యి కాళ్ల మండపం కూడా డిమాలిష్ చేయడం జరిగింది. మళ్లీ దానిని ఇప్పుడు పునర్నిర్మాణం చేస్తున్నారు. దీనియొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే అనేక శతాబ్దాలనుండి మనకు వచ్చిన సంపద యొక్క స్ట్రక్చర్‌ను ఎవరూ మార్చకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఆ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ : తిరుమలలో శ్రీవారి గుడి, మెయిన్ బిల్డింగ్స్ కట్టడం గురించి సభ్యులు అడిగారు.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, ఇందులో అర్కియాలజీ డిపార్ట్‌మెంట్ వారికి రిఫర్ చేయలేదు. మన రాష్ట్రానికి సంబంధించిన సాంస్కృతిక శాఖకు రిఫర్ చేయడం జరిగింది. ఆ తరువాత ప్రజలలో వచ్చిన స్పందన, పత్రికలలో వచ్చిన వార్తలను చూసి ఆ రిజల్యూషన్‌ను విత్‌డ్రా చేయడం కూడా జరిగింది. సభ్యుల అభిప్రాయమేమంటే, ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌కు దేవాలయాలను అప్పజెబితే, నిత్యం జరిగే ధూప దీప నైవేద్యాలు జరగవని అంటున్నారు.

శ్రీ గిడుగు రుద్రరాజు : మా అభిప్రాయం అది కాదు. ఇది భక్తుల మనోభావాలకు సంబంధించినది. దానిని తీసుకువెళ్లి మీరు సెంట్రల్ గవర్నమెంట్ చేతిలో పెడితే ఎలా? You need to take the permission from the Central Government that is why we are very particular.

శ్రీ జూపల్లి కృష్ణారావు : ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌కు కేవలం స్ట్రక్చర్‌ను మార్చకుండా ఉంచడానికే తప్ప, మిగతా కార్యక్రమాలు – అంటే అగ్రిమెంట్ ప్రకారం పూజలు, మున్నగునవి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికే రైట్స్ ఉన్నాయి. దానికి సంబంధించిన క్లాజెస్‌ను కూడా స్పష్టంగా ఉన్నాయి. సభ్యులు అడిగిన ప్రధాన ప్రశ్నకు సంబంధించిన ఆ నిర్ణయాన్ని విత్‌డ్రా చేయడం జరిగింది.

శ్రీ ఎస్.జగదీశ్వరరెడ్డి (మహబూబ్‌నగర్) : అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రజల నమ్మకంతో కూడుకొన్నటువంటి సంస్థ. అసలు దీనిని ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌కు అప్పజెప్పాలనే ఆలోచన ఎందుకు వచ్చింది? ఆ ఆలోచన వచ్చి, ఈ విధంగా లెటర్ వ్రాసిన వారిపైన ఏమైనా చర్యలు తీసుకున్నారా? ఈ ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌కు అప్పజెపితే ఏవిధమైన ఇబ్బంది ఉండదని మంత్రిగారు చెబుతున్నారు. కానీ, మహబూబ్‌నగర్ జిల్లాలోని జోగులాంబ ఆలయం ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ పరిధిలో ఉన్నది. అక్కడ కొత్తగా జోగులాంబ ఆలయం నిర్మించడానికి పర్మిషన్ తీసుకురావడానికి ఇరవై సంవత్సరాలు పట్టింది. ఒక్కసారి అర్కియాలజీ డిపార్ట్‌మెంట్‌కు ఇచ్చిన తరువాత ఏ మాత్రం మరమ్మత్తులు చేపట్టడానికి గానీ, మరేదైనా చేయడానికి గానీ సాధ్యం కాదు, కాబట్టి వీటికి సంబంధించి ఏ విధమైన చర్యలు చేపట్టారో తెలియజేయవలసిందిగా మీ ద్వారా గౌరవ మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

ఉ. 10.40

శ్రీ కె.ఆర్. అమోస్ (సికింద్రాబాద్ అసెంబ్లీ ) : అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం స్పెసిఫైడ్ అథారిటీ ఆధీనంలో ఉంది కాబట్టి, ఆ అధారిటీని టెంపరరీగా మేనేజ్‌మెంట్ చేయవలసిందే కానీ, పాలసీ డెసిషన్స్ తీసుకోవడానికి వాటికి అధికారం లేని పరిస్థితి ఉన్నది. అటువంటి స్పెసిఫైడ్ అథారిటీ కోట్ల రూపాయలతో కేరళలోనూ, మరొక ప్రాంతంలోను ఇంకొక దేవాలయం నిర్మిస్తామనే పద్ధతిలో ఉంటున్నారు కాబట్టి, ఈ స్పెసిఫైడ్ అథారిటీ పీరియడ్‌ను తీసివేసి, రెగ్యులర్ కమిటీని వేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందా?

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, మనం ఆర్కియాలజీకి ఇవ్వడం ఒకటి, మరొకటి – సంవత్సరానికి ఒకసారి మాత్రమే తిరుమల దేవుడిని దర్శించుకోవాలనే ప్రతిపాదనను మేము పత్రికలలో చూడడం జరిగింది. ప్రజలు నాలుగు సార్లు వస్తే వారికి ప్రభుత్వం టి.ఎ., డి.ఎ.లు ఇస్తున్నారా, ఒకేసారి చూడాలంటే ఎలా, తిరుమల వెళ్ళినవాళ్లే దేవుడికి తమ సొమ్మును సమర్పిస్తున్నారు. ఈ నిర్ణయం చాలా తప్పు. అక్కడ ఉన్నటువంటి ఉన్నతాధికారులు కూడా సరిగ్గా స్పందించడం లేదు, ఎం.ఎల్.సి.లంటే అసలు గౌరవం ఉండడం లేదు. ఫోన్లు చేసినా రెస్పాన్స్ రావడం లేదు, ఇదేమిటో మాకు అర్థం కావడం లేదు. మాకు ఉండాల్సిన ప్రోటోకాల్‌ను కూడా తీసివెయ్యండి, మాకు అక్కరలేదు...

శ్రీ కసుకుల జనార్థన్ రెడ్డి : మోహన్ రెడ్డి గారు ఎం.ఎల్.ఎ.లు వెళ్ళినా రెస్పాన్స్ ఉండడం లేదు...

శ్రీ బి. మోహన్ రెడ్డి : అదే విషయం చెబుతున్నాను, అక్కడ ఉన్నటువంటి అధికారులను మార్చి వేరే అధికారులనైనా నియమించండి. ప్రస్తుతం అక్కడ ఉన్నతాధికారులకు మేము 100 సార్లు ఫోన్ చేస్తే, ఒకసారి తీస్తారు....

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ (ఖమ్మం) : అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, గతంలో ఉన్న పాలకవర్గ సభ్యుల మీద , టిటిడి బోర్డు అధికారులకు ప్రభుత్వం కొన్ని విచక్షణా కోటా అనే అధికారాలను కల్పించింది. ఎందుకంటే, బోర్డు అధికారులు కావున, వారికి నెలకు ఒకసారి మొదలైనవి కల్పించింది. కానీ ఈ అధికారులను అడ్డం పెట్టుకుని నలుగురు అధికారులు, ఛైర్మన్ కలిసి సుమారుగా రూ.40,000 లకు సంబంధించిన సేవా టిక్కెట్లు వారు తీసుకుని, చాలా డబ్బులు దుర్వినియోగం అయిందనే వార్తలు కూడా వచ్చాయి. వాటి మీద ప్రభుత్వం డి.ఐ.జి. స్థాయి అధికారిని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు వేశారు. వాళ్ల ఆగస్టు16, 2010వ తేదీనాడు, సుమారుగా రూ.65 వేల కోట్ల రూపాయల వరకూ దుర్వినియోగం జరిగిందని, పాలకపక్ష సభ్యుల మీద క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వడం జరిగింది. వీటి మీద ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకున్నారా? పాలక పక్ష సభ్యులకు కానీ, అక్కడ ఉన్న అధికారులకు కానీ, ఈ విచక్షణాధికారం క్రింద ఉన్న కోటాను సంవత్సరానికి ఇన్ని టికెట్లనా, లేకపోతే ఎన్ని టికెట్లయినా తీసుకోవచ్చా అనే విషయాన్ని మీ ద్వారా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. గతంలో సుబ్బిరామిరెడ్డి గారు కూడా 2060వ సంవత్సరం వరకూ ఇంకా ఎవరికీ టిక్కెట్లు దొరకకుండా మొత్తం వాళ్ళ కుటుంబ సభ్యుల పేరు మీదే తీసుకోవడం జరిగింది. దీనికైనా ప్రభుత్వం మాడిఫికేషన్ చేసి తగిన నిర్ణయాలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, సాధారణంగా తిరుమల తిరుపతి దేవస్థానం మేనేజ్‌మెంట్ ఎలా ఉందంటే, పెనం మీద నుంచి దూకి పొయ్యిలో పడ్డట్లుగా ఉంది. ట్రస్ట్ బోర్డు వారు ఏదో అక్రమాలు చేస్తున్నారు, ప్రొటెక్ట్ చేయలేకపోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ట్రస్ట్ బోర్డు అపాయింట్‌మెంట్ కూడా ఆపి, ఒక మంచి నిర్ణయం తీసుకుని స్పెసిఫైడ్ అథారిటీని వేశారు. వాళ్లు కూడా ఏం చేస్తున్నారో తెలియనటువంటి పరిస్థితులలో బాధ్యతారహితంగా రోజుకొక స్టేట్‌మెంట్ ఇస్తుంటే, దేవుడి మీద నమ్మకం ఉన్న వారందరూ కూడా చాలా భయభ్రాంతులయ్యే పరిస్థితి వస్తుంది. వీటికి సంబంధించి కల్చరల్ డిపార్టుమెంట్‌కు వ్రాశామని పురావస్తు శాఖ మంత్రిగారు చెప్పారు. కానీ, ఈవో గారు సమాధానమిస్తూ, పురావస్తు శాఖ కలగజేసుకుంటే, శ్రీకాళహస్తిలోని రాజగోపురం పడిపోయేటటువంటి పరిస్థితి ఉండేది కాదేమోనని, అందుచేత మేము పురావస్తు శాఖకు ఇవ్వడానికి ప్రతిపాదించామని చెప్పడం జరిగింది. అందులో ఏం వ్రాశారో తెలియదు కానీ, ఈ విషయంలో ఈవో గారు చాలా క్లియర్‌గానే ఉన్నారు. అంతేగాకుండా, 75 సంవత్సరాలు దాటిన దేవాలయాలన్నింటిని కూడా మాకు అప్పజెప్పమని, మీరే కాదు, మేము కూడా తింటామని, గత నాలుగు రోజుల క్రింద పురావస్తు శాఖ అధికారి కూడా ఒక ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇది చాలా విచ్చలవిడితనంగా ఉంది. హిందూ ధర్మం తాలూకు పవిత్రతను పాడుచేయడానికి, ఇందులో ఆర్కియాలజీ డిపార్టుమెంట్ ప్రవేశించే అధికారం ఎందుకు వచ్చింది? ఒక మతసంస్థలో దానికి సంబంధించిన ఇన్‌స్టిట్యూషన్‌లో ఇతర డిపార్టుమెంట్ వారు ఇంటర్‌ఫియర్

అయ్యే అవకాశం ఎందుకు కల్పిస్తున్నారు? అంటే వీళ్ళకు హిందూ దేవాలయాలే దొరికాయా? ఈ విధంగా ఆర్కియాలజీ డిపార్టుమెంట్‌వారు, మరొక ప్రక్క రైల్వే శాఖ వారు వస్తే దానిని కూడా మాకు ఇచ్చేయమంటే, వాటిని కూడా ఇచ్చేస్తారా, ఇంత దారుణమైన పరిస్థితులు రావడం జరుగుతుందా? ఇందులో ఎండోమెంట్స్ డిపార్టు మెంట్ మేము పని చేయలేము, ఈ దేవళ్ళను కాపాడలేము, దేవాలయాలను మెయిన్‌టైన్ చేయలేము అని చేతులెత్తేసినట్లేనా, is it not the inefficiency of the endowments Department? ఇలా ఎన్ని దేవాలయాలను అప్పజెప్పేస్తారు? సార్, వీటికి సంబంధించి నేను ప్రశ్న కూడా వేశాను, ఇంకా ఇందులో రెండు, మూడు పాయింట్లు ఉన్నాయి, వాటిని కట్ చేసి, ఒకటే వాక్యంగా జనార్ధన్ రెడ్డి గారు అడిగిన దానికి చెప్పారు. అదేవిధంగా టిటిడికి సంబంధించిన టిక్కెట్లను బ్లాకులో అమ్ముతున్నారని, ఇద్దరు ట్రస్టు బోర్డు సభ్యుల మీద క్రిమినల్ కేసులు పెట్టారు, మేమంతా హర్షించాము. కానీ, ఈ రోజున ఈవో గారి ఆఫీసు నుంచి సేవా టిక్కెట్లు సుమారు రూ.500ల టిక్కెట్లు వెయ్యి రూపాయలకు, 30 టిక్కెట్లు కావాలంటే, 30 టిక్కెట్లు బాహాటంగా ఇచ్చారు. అంటే, ఈవో గారి ఆఫీసులోనే బ్లాక్ మార్కెటింగ్ సెక్షన్‌ను ఓపెన్ చేసి, బ్లాకులో నా స్నేహితులు తీసుకున్నారు. మీ పలుకుబడి ఏదీ ఉపయోగించకుండా, రూ.30,000లు ఇచ్చేస్తే, వాళ్లు టిక్కెట్లు ఇస్తున్నారని నాతో అన్నారు....

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : సుమారుగా ఎన్ని రోజుల క్రితం.

శ్రీ దాడి వీరభద్ర రావు : 15 రోజుల క్రితం.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ఇది పెద్ద సబ్జక్టు. దీని మీద స్పెషల్ డిస్కషన్‌కు అనుమతించండి. ఇంకా ప్రశ్నలు చాలా ఉన్నాయి, మీరు 11.00 గంటల వరకు టైం పెట్టారు. ఇది చాలా ఇంపార్టెంట్ , రిలవెంటు సబ్జక్టు, దేవుడికి సంబంధించింది. కానీ, ప్రస్తుత ప్రశ్న టిటిడిని పురావస్తు శాఖకు బదలాయింపు చేస్తున్నారా, లేదా అనే సబ్జెక్టులో మొత్తం దేశం అంతా త్రిప్పి, త్రిప్పి అన్ని అంశాలు అంటే విజిలెన్స్ రిపోర్టు, మొదలైనవి వచ్చాయి. అదే అరగంట సేపు చర్చకు అవకాశం ఇవ్వండి. ఎందుకంటే, ఇంకా ప్రశ్నలు ఉన్నాయి, వాటిల్లో మా ప్రశ్న కూడా వ్యవసాయానికి సంబంధించి ఉంది కావున మీరే దీనిని చూడాలి.

మిస్టర్ ఛైర్మన్ : అరగంట సేపు చర్చకు అంటున్నారు, ఏం చేద్దామో, చెప్పండి.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, మోహన్ రెడ్డి గారు అడిగిన ప్రశ్నకు సంబంధించి సంవత్సరంలో ...

మిస్టర్ ఛైర్మన్ : అది కాదు, సభ్యులు అడిగింది, అరగంట సేపు చర్చకు అంటున్నారు...ఇంకా చాలా ప్రశ్నలు ఉన్నాయి.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అవునండి, ఇది ప్రత్యేకంగా షార్ట్ డిస్కషన్ రూపంలో గానీ, వేరే రూపంలో గానీ వచ్చినా, చేయడానికి అవకాశం ఉంది...

మిస్టర్ ఛైర్మన్ ః అయితే, half-an- hour discussion.

శ్రీ జూపల్లి కృష్ణారావు ః సార్, దీనికి షార్ట్ డిస్కషన్‌గా టేకప్ చేద్దాము.

మిస్టర్ ఛైర్మన్ ః ఆ విధంగానే చేద్దాము. I would fix up the date.

శ్రీ జూపల్లి కృష్ణారావు ః అధ్యక్షా, మోహన్ రెడ్డి గారు వేసిన ప్రశ్నలో సంవత్సరానికి ఒకసారి దర్శనమునకు సంబంధించి అన్నారు, అటువంటిది వాస్తవం కాదు, ఆ నిర్ణయం ఏదీ తీసుకోలేదు.

మిస్టర్ ఛైర్మన్ ః కేవలం పేపర్లో వచ్చిందే...

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అన్ని పేపర్లలోను వచ్చింది.

శ్రీ జూపల్లి కృష్ణారావు ః పేపర్లలో వచ్చిన దాని పైన నూరు శాతం తీసుకుని నేను మాట్లాడడం లేదు, టిటిడి ద్వారా అటువంటి నిర్ణయం ఏదీ తీసుకోవడం జరగలేదు. రెండవది సేవా టిక్కెట్లకు సంబంధించి కూడా లక్ష్మీనారాయణ గారు అడిగారు, దీనికి సెపరేట్‌గా చర్చకు అవకాశం ఇవ్వండి.

శ్రీ దాడి వీరభద్రరావు ః అది కాదు సార్, అరగంట చర్చకు సంబంధించిన అంశం మమ్మల్ని అడగాలి కదా, you have satisfied me, I don't want half-an-hour discussion. I want reply now itself. నన్ను అడగకుండా, మీరు అందర్నీ అరగంట కావాలా, రెండు గంటలు కావాలా అంటే ఎలా సార్? నాకు ఇప్పుడే సమాధానం కావాలి. ఏంటండీ, కనీసం ఆ మాత్రం కూడా మాకు గౌరవం లేకపోతే ఎలా సార్?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ః ఎల్.ఓ.పి. గారు ఒక్క నిముషం, నా రిక్వెస్టు ఏమిటంటే, ఛైర్మన్ గారూ, దయచేసి ప్రశ్నను చూసినట్లయితే, పురావస్తు శాఖకు ఇస్తున్నారా, లేదా ఇవ్వవలసిన అవసరం ఏం వచ్చింది? దానికి సంబంధించి అయినా మంత్రిగారిని...

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, నా ప్రశ్నను ఎందుకు కట్ చేయవలసి వచ్చిందని అడుగుతున్నాను. అందులో సప్లిమెంటరీలు ఉన్నాయి, నాకు సమాధానం ఇప్పుడే కావాలి. నాకు దీనికి సంబంధించి ఎక్స్‌ప్లనేషన్ కావాలి.

ఉ. 10.50

మంత్రి గారు తెలివితేటలు ప్రదర్శిస్తున్నారు. ఒక ప్రశ్నకు మాత్రమే సమాధానం చెబుతామంటున్నారు. అంటే సప్లిమెంటరీలు వేయడానికి వీలు లేదా? అసలు మేము ఇచ్చిన ప్రశ్నలు ఎందుకు కట్ చేశారు?

మిస్టర్ ఛైర్మన్ : మినిస్టర్ గారు సమాధానం చెబుతారు.

శ్రీ దాడి వీరభద్రరావు : నాకు సమాధానం మంత్రి గారు కాదు సార్, మీరే చెప్పాలి. నేను నాలుగు ప్రశ్నలు వేశాను. వాటన్నింటిని తొలగిస్తే ఎలాగండి? ఎందుకు తొలగించారు? రెండు ప్రశ్నలు మాత్రమే అనుమతిస్తారా? మిగతా ప్రశ్నలను ఉంచరా? ఆ ప్రశ్నలు తొలగించినందువలన నేను మంత్రి గారి నుంచి మాటలు పడాలా?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : సార్, లీడర్ ఆఫ్ అపోజిషన్ గారికి తెలియనిది ఏమీ కాదు. ఎల్ఓపి గారూ దయచేసి కూర్చోండి.

శ్రీ దాడి వీరభద్రరావు : ఎవరు ప్రశ్న వేసారో వాళ్ల ప్రశ్నకు సమాధానం చెబితే శాటిస్ఫై అవుతాం. కూర్చుంటాం.

(ఈ సందర్భంలో తెలుగుదేశం సభ్యులు లీడర్ ఆఫ్ అపోజిషన్‌కు మద్దతుగా తమ స్థానాల ముందు లేచి నిలబడ్డారు)

MR. CHAIRMAN: We will take a decision in your consultation.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, వారు(ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి) మంత్రిగా కూడా చేశారు.

SRI DADI VEERABHADRA RAO : We are very much worried about T.T.D. దేవుణ్ణి మింగేస్తారా? రెండు కొండలు చాలు ఏడు కొండలు అక్కర లేదని పాత సిఎం గారు జీఓ ఇచ్చారు. రెండు కొండలు చాలు మిగతా రెండు కొండలు మా అబ్బాయికి ఇచ్చేస్తాం, మిగతా మూడు కొండలు మా అల్లుడికి ఇచ్చేస్తాం.......

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)
(ప్రతిపక్ష సభ్యులనుంచి, ట్రెజరీ బెంచెస్ నుంచి సభకు తీవ్ర అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : 5 కొండలు ఎవరికిస్తారని నేను అడుగుతున్నాను? (ట్రెజరీ బెంచెస్ నుద్దేశించి)

SRI N.RAGHUVEERA REDDY: Sir, it is very unfortunate.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి అందరూ కూర్చోండి. వీరభద్రరావు గారూ ఒక్క నిమిషం. రెవెన్యూ మినిస్టర్ గారు మాట్లాడతారు.

శ్రీ దాడి వీరభద్రరావు : నాకు ఇప్పుడే సమాధానం కావాలి సార్.

మిస్టర్ ఛైర్మన్ : మీరు కూర్చుంటే మంత్రి గారు సమాధానం చెబుతారు. Let the House come in order. He is ready to give answer also.

శ్రీ దాడి వీరభద్రరావు : దేవాదాయ శాఖ మంత్రి గారిని సమాధానం చెప్పమనండి. రెవెన్యూ మంత్రి గారు కాదు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : నేను సమాధానం చెప్పను. సమాధానాన్ని సంబంధిత మంత్రి గారే చెబుతారు. నా అప్పీల్ ఏమిటంటే వారు (శ్రీ దాడి వీరభద్రరావు) కూడా మంత్రిగా చేశారు, వారికి తెలియదని కాదు. కౌన్సిల్ నుంచి ఏ ప్రశ్న వస్తుంది, ఏమిటనే విషయం మీ ఛాంబర్‌కు వచ్చి మీతో మాట్లాడవచ్చు. దానికి మా అభ్యంతరం ఏమీ లేదు. మంత్రి గారికి వచ్చిన ప్రశ్న మీదే సమాధానం చెప్పగలుగుతారు. మీరు ఉప ప్రశ్న వేయవచ్చు. కానీ మెయిన్ ప్రశ్నకు సంబంధించి రిలవెంట్ ఉప ప్రశ్నలు ఏమేమి వేస్తే వాటికి సమాధానాలు ఉంటాయి అనేది చూడాలి. ఇప్పుడు నాకు చెప్పి తీరాలి అని లీడర్ ఆఫ్ అపోజిషన్ గారు అడగటం ఎంత వరకు భావ్యమో వారి విజ్ఞతకే వదలి వేస్తాను. దీన్ని అడ్డం పెట్టుకుని వేరే ఆరోపణలు వేయడమనేది, సభలో లేని వారి గురించి అందులోనూ భూమి మీద లేనటువంటి వారి మీద ఆరోపణలు చేయడమనేది సబబు కాదు. ఈ ప్రశ్నకు అర్ధగంట సమాధానం కావాలని ప్రభుత్వం అడగలేదు. సభ్యులు సజెస్ట్ చేశారు, మీరు డెసిషన్ తీసుకోండి. రిలవెంట్ ప్రశ్నలకు పరిమితమైతే గౌరవంగా ఉంటుందనేది నా అప్పీల్.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, మంత్రి గారు దీనికి సంబంధించి తప్ప ఇంకేమీ ప్రశ్నలు వేయకూడదని ఒక రూలింగ్ ఇచ్చారు. ఆ రూలింగ్ ఛైర్మన్ గారికిచ్చారు. దాన్ని ఛైర్మన్ గారు ఫాలో అవ్వాలి. అంటే మంత్రి గారు చెప్పినట్లుగా ఛైర్మన్ గారు ఫాలో అవ్వాలి. అది తప్ప ఇంకో ప్రశ్న వేయడానికి వీలు లేదని ప్రభుత్వం మాకు ఒక డైరెక్షన్ ఇస్తున్నది. ఆ డైరెక్షన్ ప్రకారం మేము అమలు పరచాలన్నమాట(వ్యంగ్యంగా).

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి గారు ప్రొసీజర్ చెప్పారు.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, మంత్రి గారు సమాధానం చెప్పారని అన్నారు. ఏమి సమాధాన మిచ్చారు? జనార్ధన్‌రెడ్డి గారు ఇచ్చిన ప్రశ్న ఇది ఆరియ్యాలజీ డిపార్ట్‌మెంటు తీసుకుందా అని అడిగితే లేదండి అన్నారు. అటువంటి అవకాశం లేదండీ అన్నారు, తరువాత ఉందండీ అన్నారు. ప్రశ్న వేసిన తరువాత దీని మీద తీసుకున్నారు, ఒక తీర్మానం చేశారు ఆ తీర్మానం మీద తిరిగి ప్రభుత్వం డైరెక్షన్స్ ఇవ్వడం వలన దాన్ని రద్దు చేసుకున్నారు అని సమాధానం ఇవ్వాలి కదా? మరి వారి సమాధానం ఏమిటి? లేదండీ, లేదండీ అని చెప్పిన

తరువాత మేము కూర్చోవడమేనా? ఇంకొక ప్రశ్న అడగకూడదా? సమాధానం రాబట్టడానికి మేము ప్రయత్నం చేయకూడదా? ఇది టిటిడి తాలూకు international issue.

మిస్టర్ ఛైర్మన్ : పురావస్తు శాఖకు తీసుకోవచ్చా లేదా అనే దానికి సంబంధించి రిలవెంట్ సప్లిమెంటరీ ప్రశ్నలు వేయమంటున్నారు. అవి కాకుండా ఏదన్నా డిస్కషన్ ఉంటే the Minister concerned came forward to discuss other than the Archaeology matter also. దానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. Government is ready for both ways either to discuss or to answer. ప్రశ్న లిమిటెడ్‌గా వచ్చింది కాబట్టి......

శ్రీ దాడి వీరభద్రరావు : నేను ప్రశ్న లిమిటెడ్‌గా వేయలేదు సార్. నా తాలూకు ప్రశ్నలను మీ పేషీ వారు కట్ చేశారు. నా బాధ అది. అందులో నా పేరు కలిపేశారు. ఇప్పుడేమో మీరు ఆ ప్రశ్న వేయలేదు కాబట్టి సమాధానం రాదని చెబుతున్నారు. నేను ఆ ప్రశ్న వేసాను. మీ సెక్షన్ వాళ్లను అడగండి.

మిస్టర్ ఛైర్మన్ : పరిశీలించి ఈ అంశాన్ని కూడా చర్చకు పెడదాం. That is why accommodated your views. For that reason, when you said that it needs half-an-hour discussion. He has agreed also. ఈ సభలో అందరి వ్యూపాయింట్స్ చర్చకు వస్తాయి. I will talk to you and both the Ministers and I will give the date today. దేవస్థానానికి సంబంధించి, కట్టడాలు మొదలైన విషయాలకు సంబంధించి మాట్లాడదాం.

శ్రీ దాడి వీరభద్రరావు : మీరు ఎప్పుడు డేట్ ఇస్తారో చెప్పండి సార్?

మిస్టర్ ఛైర్మన్ : టీ బ్రేక్‌లో I will give the date.

శ్రీ జూపల్లి కృష్ణారావు : సార్, జనార్ధన్‌రెడ్డి గారు రెండు పాయింట్లు చెప్పారు. సేవా టిక్కెట్లు అమ్ముకున్నారనేది ఒకటి, హిందూ ధర్మ పరిరక్షణకు, దేవాలయ పరిరక్షణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటాం. సేవా టిక్కెట్లు బ్లాక్‌లో అమ్ముకుంటున్నారని చెప్పారు. దానికి సంబంధించి ఎక్కడ ఎవరు తప్పు చేసినా దాని పైన ఎంక్వైరీ కండక్ట్ చేసి గతంలో జరిగిన దానిపైన యాక్షన్ తీసుకోవడంతో పాటుగా మరలా ఏవైతే చెప్పారో దాని పైన కూడా తప్పనిసరిగా ఎంక్వైరీ చేసి చర్యలు తీసుకుంటాం. ధార్మిక పరిషత్‌కు సంబంధించి కూడా వీలైనంత తొందరలో ఎండోమెంట్ కమిటీ వేసే ఏర్పాటు చేస్తాం. గౌరవ ప్రతిపక్ష నాయకులు జీఓకు సంబంధించి ఏదైతే మాట్లాడారో వాస్తవంగా దానికి సంబంధించిన పూర్తి సమాచారం నా దగ్గర లేదు. నాకు తెలిసినంత వరకు పంచాయతీ రాజ్ డిపార్టుమెంటు వారు ఏడుకొండలూ తిరుమల పరిధిలో ఉన్నాయని జీఓలో చెప్పారు. అంతే తప్ప ఎవరికీ ఇవ్వలేదు. దానికి సంబంధించిన పూర్తి సమాచారం కూడా మీరు సమయం ఇచ్చినప్పుడు షార్ట్ డిస్కషన్‌లోకి వస్తే లీడర్ ఆఫ్ అపోజిషన్ గారు అడిగిన ప్రశ్నలకు కూలంకషంగా సమాధానం చెబుతాం.

శ్రీ దాడి వీరభద్రరావు : మంత్రిగారూ ఇదంతా మీ ప్రిస్టేజీకి సంబంధించిన ప్రశ్న. మేము మిమ్మల్ని కార్నర్ చేయదలచుకోలేదు. దేవుడి తాలూకు విషయంలో సక్రమంగా జరిగేలా చూడండని ప్రభుత్వాన్ని మేము అడుగుతున్నాం. మీరు ఇ.ఓ. గార్ని వదిలేశారు. ఇ.ఓ.గారు చేసేవి ఎంత adverse గా వస్తున్నాయో మీకు తెలుసు. మీరు మరలా కలుగజేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. మీరు కలుగజేసుకొని ఆపకపోతే రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో ఉద్యమాలు వచ్చి ఉండేవి. మీరు టోటల్‌గా అటానమస్ సంస్థగా వదలి వేస్తే వాళ్లు విచ్చలవిడిగా...... వాళ్లు ఎందుకంత పర్వర్టెడ్‌గా చేస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. టెంపుల్ మీద ప్రయోగం చేస్తే ఎలాగ సార్? ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ అయితే మంచిది.

శ్రీ జూపల్లి కృష్ణారావు : వీలైనంత తొందరలో కమిటీ వేసి పరిష్కారం చేస్తాం.

శ్రీ దాడి వీరభద్రరావు : కమిటీ వేయమని మేము అడగలేదు. ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ అయ్యి దేవాలయాన్ని ప్రొటెక్ట్ చేయండి అని చెబుతున్నాం.

11.00

(ఈ సందర్భంలో తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా సభ్యులు శ్రీ కనుకుల జనార్ధన్‌రెడ్డి గౌరవ ఛైర్మన్ గారిని అభ్యర్థించసాగారు)

CHAIRMAN: LCQ No. 5211(46) is postponed at the request of the Member.

<u>పంటరుణాలపై వడ్డీ మాఫీ</u>

ప్రశ్న నెం.5157 (47) శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి , ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని సుమారు 670 మండలాలలో పంట రుణాలపై వడ్డీని ప్రభుత్వం మాఫీ చేసిన విషయం వస్తవమేనా?

ఆ) రాష్ట్రంలోని ఇతర ప్రభావిత మండలాలకు సదరు పథకాన్ని విస్తరింపజేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఇ) అయితే, ఎప్పటిలోగా ఈ పథకాన్ని అమలు చేయడమవుతుంది?

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ వై.ఎస్.వివేకానంద రెడ్డి )**

అ) ఆ) ఇ) అధ్యక్షా, రాష్ట్రంలోని 669 మండలాలకు సంబంధించిన పంట రుణాల పై వడ్డీని ప్రభుత్వం మాఫీ చేసిన విషయం వాస్తవం. ఫ్లడ్ ఎఫెక్టెడ్ ప్రాంతాలైన మరో 11 మండలాలకు సంబంధించిన పంట రుణాలపై వడ్డీని కూడా మాఫీ చేసే ప్రతిపాదనలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. ఆ 11 మండలలాలకు సంబందించిన వివరాలను సేకరించిన తరువాత, ఆ లబ్ధిని ఆ 11 మండలాలకు కూడా వర్ధింపజేస్తాం.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (ఖమ్మం) ః అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే, రైతు కుంటుంబం నుంచి వచ్చిన ముఖ్యమంత్రి గారు, భారీ వర్షాల నేపథ్యంలో, రాష్ట్రం తన పరిధిలో ఉన్న వీలైనంత సహాయాన్ని అందించడానికి రైతు పక్షపాతిగా 669 మండలాలలోని రైతుల యొక్క పంట రుణాలపై వడ్డీని రూ.300 కోట్లను మాఫీ చేసినందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. మార్గదర్శకాల పరంగా, ఇప్పటివరకు వ్యవసాయ శాఖ వారు ఏ విధమైన మార్గదర్శకాలను బ్యాంకులకు జారీ చేశారు? అవి బ్యాంకులకు అందినవా లేదా? ఎప్పటి నుండి అమలులోకి వస్తాయి? అదనంగా మరో 11 మండలాలకు కూడా ఈ పథకాన్ని వర్థింపజేస్తామని మంత్రిగారు చెప్పారు. దానిని కూడా ఆహ్వానిస్తూ, కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను. ముఖ్యంగా వాయిదాలను ఒకేసారి చెల్లించలేకపోయినట్లయితే, మూడేళ్లలో మూడు వాయిదాల రూపంలో చెల్లించే విధంగా వెసులుబాటును కల్పించారు. ఒకే సారి చెల్లించినట్లయితే ఋణం ఉండదు. దానికి సంబంధించిన చర్యలు ఎంతవరకు తీసుకున్నారు? అలాగే, ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన ఇబ్బందులు పడుతున్న రైతాంగానికి తరువాత సీజనుకు ఇది రిలేటెడ్‌గా వుంటుంది. రబీ రుణాల పంపిణీకి సంబంధించి మొత్తం రూ.8,787 కోట్ల 89 లక్షలు వారి టార్గెట్. అయితే ఇప్పటివరకు కేవలం రూ.5,600 కోట్లు మాత్రమే వచ్చింది. మిగిలిన సొమ్మును రాబట్టే విషయంలో సత్వర చర్యలు తీసుకుంటున్నారా లేదా? తీసుకుంటే ప్రోగ్రెస్ ఏమిటి? వడ్డీ మాఫీకి సంబంధించిన మార్గదర్శకాల జారీ విషయంలో ఎందుకు జాప్యం జరుగుతున్నది? గత సమావేశాలలో ప్రకటన కూడా జారీ చేశారు. ఇబ్బందుల్లో ఉన్న అన్న దాతల దృష్ట్యా, రైతుల సంక్షేమం కోసం, తక్షణ చర్యలు తీసుకొని, రైతాంగాన్ని కాపాడాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వై.ఎస్.వివేకానందరెడ్డి ః అధ్యక్షా, మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన కొన్ని రోజుల్లోనే సంభవించిన ఈ ఘోరవిపత్తును దృష్టిలో పెట్టుకొని, రైతు ప్రయోజనాలను కాపాడాలి, రైతును ఆదుకోవాలనే ఒక సత్సంకల్పంతో, గతంలో లేనంతకంటే ఎక్కువగా రైతులను ఆదుకునే ప్రక్రియను ఈ ప్రభుత్వం చేపట్టింది. రుణాలకు సంబంధించి పూర్తి మాఫీని ఆయా మండలాల రైతులకు కల్పించడమే కాకుండా, ఇంప్లిమెంటేషన్ పైన కూడా, చెల్లించాల్సిన రుణాలన్నింటినీ మార్చి లెలాఖరులోగా రీషెడ్యూల్డు చేయడం జరుగుతుంది. రబీకి సంబంధించిన రూ.8,787 కోట్ల టార్గెటు, గౌరవ సభ్యులు చెప్పిన దానికంటే కొంచెం పెరిగింది. మొత్తం రూ.6,686 కోట్లు అనగా దాదాపు 76 శాతం రబీ ఋణాలను ఇవ్వడం

కూడా జరిగింది. చాలా మంది కౌలు రైతులకు రుణ వసతి లభ్యం కావడం లేదనే విషయాన్ని గత నాలుగైదు సంవత్సరాల నుండి గుర్తించిన మన ప్రభుత్వం, కౌలు రైతులందరికీ రుణాలను ఇప్పించడానికి చట్ట పరంగా తగిన నిర్ణయాలను చట్టసభల ద్వారా తీసుకొని, అందరికీ కూడా రుణాలను ఇప్పించడంతోపాటు ద్వారా ప్రతి ఒక్క కౌలు రైతుకి కూడా మనం రుణాలను ఇప్పంచడమే కాకుండా, క్రాప్ ఇన్సూరెన్స్‌ను కూడా ఇప్పించాలనే ప్రయత్నం జరుగుతోంది. Re-schedulement అనేది అన్ని జిల్లాల్లో జరగలేదు. ఈ re-schedulement అనే ప్రక్రియ కేవలం రూ.227 కోట్ల వరకు జరిగింది. ఎవరైతే ఇంకా మిగిలి పోయిన రైతులు ఉన్నారో, వారికి కూడా ఇవ్వడం జరుగుతుంది.

CHAIRMAN: LCQ No.5121 (48) is postponed at the request of the Member.

<u>వెటర్నరీ డాక్టర్ల పోస్టుల భర్తీ</u>

ప్రశ్న నెం. (49) 5120 శ్రీ కె.ఆర్.ఆమోస్,

గౌరవనీయులైన పశుసంవర్థక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ, వెటర్నరీ విశ్వవిదాలయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) అర్హులైన అభ్యర్థులు లభ్యంగా లేనందు వల్ల ఆసుపత్రులలో అనేక వెటర్నరీ డాక్టర్ల బ్యాక్‌లాగ్ ఖాళీలు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) మన రాష్ట్రంలోని 6 వెటర్నరీ పాలిటెక్నిక్‌లలో 3 సంవత్సరాల మల్టిపర్పస్ వెటర్నరీ అసిస్టెంటు కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు వెటర్నరీ, అసిస్టెంటు పదవిని చేపట్టడానికి అర్హులు కాని విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

ఈ) రాష్ట్రంలో వెటర్నరీ డాక్టర్లు, వెటర్నరీ అసిస్టెంట్ల కోసం పెరుగుతున్న అవసరాలను తీర్చడానికి, అర్హులైన అభ్యర్థుల కొరతను తగ్గించడానికి, కొత్త వెటర్నరీ కళాశాలలను, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలను ఏర్పాటు చేయడానికి, తీసుకున్న చర్యలు ఏమిటి?

**<u>గౌరవనీయులైన పశుసంవర్థన, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమ, వెటర్నరీ విశ్వవిద్యాలయ శాఖ మంత్రి (శ్రీ పి.విశ్వరూప్)</u>**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) అమలులో ఉన్న ప్రస్తుత నియమాల ప్రకారం, వెటర్నరీ అసిస్టెంటుగా నియామకానికి మల్టిపర్పస్ వెటర్నరీ అసిస్టెంటు కోర్సు అభ్యర్థులు అర్హులు కారు.

ఈ) ప్రస్తుతం కొత్త వెటర్నరీ కళాశాలలు, పాలిటెక్నిక్‌లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచించడం లేదు.

శ్రీ కె.ఆర్.ఆమోస్ : అధ్యక్షా, మన ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం. కానీ, మూగ జీవులు లేకుండా ఆ రైతులు పని చేయడం కష్టం. కాబట్టి, వాటికి తగిన ఏర్పాట్లను చేయడానికి ఈ వెటర్నరీ ఆసుపత్రులు చాలా అవసరం. ఇప్పటికే 500 పోస్టులు ఖాళీలుగా ఉన్నాయన్నారు. అందులో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టులు కూడా పెండిగులో ఉన్నాయన్నారు. అలా పెండింగులో ఉన్నప్పటికీ కూడా పాలటెక్నిక్‌లో మూడు సంవత్సరాల కోర్సు పూర్తి చేసిన వారిని కాదని, రెండు సంవత్సరాల డిప్లమా కోర్సును చదివిన వారిని అసిస్టెంట్లుగా నియమిస్తున్నారు. ప్రతి మండలం స్థాయిలో కూడా కనీసం 104 మాదిరిగా, ఏర్పాట్లు చేసినట్లయితే రైతులకు ఉపయోగపడుతుంది. మండలం వైజ్ ఒక పద్ధతిలో రైతులకు సహకరించడానికి, మూగజీవులకు మంచి ఆరోగ్యానిచ్చి వాటిని కాపాడటానికి అవకాశం ఉన్నప్పుడు – మరి క్రొత్తగా కూడా కాలేజీలను ప్రారంభించలేమని అంటున్నారు. ప్రైవేటులో ఎన్ని ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తుంటారు. ఇటువంటి ప్రాముఖ్యత కలిగిన అంశం మీద ప్రైవేటులోనైనా కాలేజీలను ప్రారంభించడానికి అవకాశాలు ఉన్నాయోమో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

ఉ.11.10

శ్రీ పి.విశ్వరూప్ : అధ్యక్షా ! రాష్ట్రంలోని పశు సంపదను అభివృద్ధి పరచి, పశు గణాభివృద్ధి సేవలు అందించడానికి పశు సంవర్ధక శాఖలో వివిధ కేటగిరీల సిబ్బందితో 5279 పశు వైద్యశాలలు ఉన్నాయి. అందులో 2132 పశు వైద్యశాలలు పట్టభద్రులైన పశువైద్యులచే నిర్వహింపబడుతున్నాయి. 2036 సహాయ పశు వైద్య శస్త్ర చికిత్స సర్జన్ పోస్టులు ఉంటే అందులో 457 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. 259 ఎస్.సి, ఎస్.టి బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌ల భర్తీ కొరకు మేము నోటిఫికేషన్ జారీ చేస్తే అర్హత కలిగిన అభ్యర్థులు లేనందున 47 ఖాళీలు మాత్రమే భర్తీ అయ్యాయి. మిగిలినవి భర్తీ కాలేదు. జి. ఓ యం.యస్ నెం.6 ప్రకారం యానిమల్ హజ్‌బెండరీ ఆదేశాలననుసరించి పశు వైద్య పాలిటెక్నిక్ కళాశాలలందు విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న రెండు సంవత్సరాల పశు వైద్య పాలిటెక్నిక్ కోర్సు తప్పనిసరిగా పాస్ అయి ఉండాలి. లేదా జీవశాస్త్రంలో ఇంటర్మీడియట్ లేదా తత్సమానమైన పరీక్ష లేదా డైరీ మరియు పౌల్ట్రీ ఒకేషనల్ వృత్తి విద్యా కోర్సులు కానీ, శ్రీరామచంద్రాపురంలోని పాలిటెక్నిక్ కళాశాలలో కానీ, శ్రీ వెంకటేశ్వరా విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న రెండు సంవత్సరాల పాలిటెక్నిక్ డిప్లమో కోర్సు గానీ చేసి ఉండాలి. ఇవన్నీ కూడ ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేయగలమే కానీ వాటిని డీవియేట్ చేసి ఉద్యోగాలు ఇవ్వలేము.

మల్టీ పర్పస్ వెటర్నరీ అసిస్టెంట్ కోర్సు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారిచే నడుపబడుతున్న రెండు సంవత్సరాల కోర్సు మాత్రమే. ఇది వేరే కాదు. ప్రైవేట్‌గా ప్రభుత్వం ఈ వైద్య కళాశాలలను నిర్వహించవచ్చు కదా అని గౌరవ సభ్యులు అడిగారు. మరి ఇప్పటివరకు అటువంటి నిర్ణయం తీసుకోలేదు. నోవా కాలేజీ, ప్రియదర్శిని కాలేజీ ప్రైవేట్ భాగస్వామ్యంతో పశు వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చాయి. తప్పనిసరిగా ముఖ్యమంత్రిగారితో మాట్లాడి దానిమీద నిర్ణయం తీసుకుంటాము. ఎందుకంటే ఇవి కూడా ఇంజనీరింగ్ కాలేజీలలాగా ఎక్కడపడితే అక్కడ ఇచ్చుకుంటూ పోతే తరువాత ఆ విద్యార్థులు కూడ నిరుద్యోగులై రోడ్లపై ఉండే పరిస్థితి వస్తుంది. కాబట్టి ఇవన్నీ ఆలోచించే నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. ఆర్ ఆమోస్ : అధ్యక్షా! మన రాష్ట్రంలో వెటర్నరీ కోర్సులకు 240 సీట్లు మాత్రమే ఉన్నాయి. 240 సీట్లకు కాలేజీలలో చదువుకోవడానికి అవకాశం ఉన్నపుడు 500 పోస్టులు ఫిలప్ చేయడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది ? ఎక్కడి నుంచి ఫిలప్ చేయగలరు? దీనిపై సీరియస్‌గా నోట్ తీసుకోవాలి. గవర్నమెంట్ జి. ఓలో ప్రొవిజన్ లేకపోతే జి. ఓను అమెండ్ చేసుకోవాలి. రూల్స్‌ను చేంజ్ చేయాలి. అన్ని కాలేజస్ నుండి తక్కువగా వస్తున్నారు కాబట్టి అంతటా ఉండడానికి ప్రయత్నం చేయాలి.

శ్రీ పి.విశ్వరూప్ : ఈ ఎస్. సి, ఎస్.టి బ్యాక్‌లాగ్ పోస్టుల విషయంలో కాలేజీలలో రిజర్వేషన్ ప్రకారం ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికి వారు అర్హతలతో బయటకు వచ్చి అప్లై చేసిన వెంటనే ఉద్యోగం ఇస్తున్నాము. వెటర్నరీ సైన్స్‌లో చదివిన ప్రతి ఒక్క ఎస్. సి, ఎస్.టి అభ్యర్థులకు ఈ రోజు వరకు ఉద్యోగం ఇస్తున్నాము. ప్రభుత్వ విధానం ముందుకు తీసుకురావలసిన అవసరం ఉంది. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్‌లో కాలేజ్‌ల స్థాపనకు సంబంధించి ప్రభుత్వానికి కొన్ని అప్లికేషన్స్ వచ్చాయి వాటిపై తప్పనిసరిగా తొందరలోనే ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, నిర్ణయం తీసుకుంటాము. ఇప్పుడు దాని గురించి ఏమీ చెప్పలేము.

## <u>భూభారతి పథకానికి పదవుల భర్తీ</u>

ప్రశ్న నెం.50 (5224)

శ్రీ చేరుపల్లి సీతారాములు :

గౌ. అయిన రెవిన్యూ సహాయ మరియు పునరావాస శాఖమంత్రి దయచేసి, ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) వందలాది పదవులను భర్తీ చేయనందున భూ భారతి పథకం అమలు పని చాలా మందకొడిగా వుందన్న విషయం ప్రభుత్వానికి తెలుసా ?

ఆ) అన్ని ఖాళీలను భర్తీ చేయడం ద్వారా ఉద్దేశించిన విధంగా పథకాన్ని అమలుచేయడానికి ఏదేని చర్య తీసుకోవడం జరిగిందా ; అయితే ఆ వివరాలేమిటి ?

## గౌరవనీయ రెవిన్యూ, సహాయ మరియు పునరావాస శాఖా మంత్రి
## (శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి )

అ) నిజామాబాదు జిల్లాలో భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రగతి కుంటుపడడానికి గల అనేక కారణాలలో సిబ్బంది కొరత కూడా ఒకటి.

ఆ) నిజామాబాదు జిల్లాలో భూ భారతి పైలట్ ప్రాజెక్టును అమలు చేయడం కోసం ప్రభుత్వం 267 పదవులను (22 రాష్ట్ర స్థాయి పదవులు, 245 జిల్లా స్థాయి పదవులు) ఏర్పాటు చేసింది. సదరు పదవులను భర్తీ చేసే విధానం డిప్యూటేషను మరియ / లేదా ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన వుంటుంది. తగినంత సిబ్బంది లభ్యంగా లేనందున జిల్లా యంత్రాంగం 44 మంది సిబ్బందిని మాత్రమే యిచ్చింది. రాష్ట్ర స్థాయిలో 12 పదవులను భర్తీ చేయడమయింది.

ప్రత్యేక చర్యలు చేపట్టి అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన 45 మంది అదనపు సిబ్బందిని (పదవీవిరమణ చేసిన అధికారులతో సహా) నియమించింది. కనీసం పదవీ విరమణ చేసిన సర్వే, రెవెన్యూ అధికారులు కూడా లభ్యంగా లేనందున మిగతా పదవులను భర్తీ చేయడానికి వీలుకాలేదు.

అయితే, అందుబాటులో వున్న సిబ్బందితో 12 గ్రామాలు మినహా జిల్లా వ్యాప్తంగా చట్టబద్ధమైన పని పూర్తయింది. 799 గ్రామాల డేటాను తుది పరిశీలన కోసం రెవిన్యూ శాఖకు అప్పగించడమయింది. ఈ పని 2011, జూన్ నాటికి పూర్తి కాగలదని నిర్ణయించడమయింది.

శ్రీ చెరుపల్లి సీతారాములు : సమాధానంలో అనేక కారణాలలో సిబ్బంది కొరత కూడా ఒకటి అన్నారు. అనేక కారణాలేంటో సభకు తెలియచేయాలని కోరుతున్నాము. రెండవది రాష్ట్ర ప్రభుత్వం 267 మందిని నియమించాలని, జిల్లా స్థాయిలో 245 మందిని నియమించాలని నిర్ణయిస్తే అందులో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో 12 మందిని, జిల్లా స్థాయిలో 44 మందిని అని సంఖ్య ఇచ్చారు. అసలు రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్రాజెక్టును కొనసాగించడానికి చిత్తశుద్ధి ఉన్నదా, లేదా? ఉంటే 267లో 12 మందిని మాత్రమే కేటాయించడానికి అవసరం ఏమి ఉంది. ఈ ప్రాజెక్టును అమలు చేస్తారా లేదా తెలియచేయాలని, అలాగే ఈ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో ఎన్ని నిధులు కేటాయించారో తెలియచేయాలి.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా ! గౌరవ సభ్యులు అడిగినట్లు ఇతర కారణాలు కూడా.... ఒకటి మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్. ఎందుకంటే ఈ ఏరియల్ ఫోటోగ్రఫీ తీయడానికి వారి పర్మిషన్ అవసరమౌతుంది. దాదాపు 8 మాసాలు వారు పర్మిషన్ ఇవ్వడానికి సమయం తీసుకున్నారు. అదొక కారణం. రెండవది టెండర్స్ పిలిచిన తరువాత ఏజన్సీలు మరీ ఎక్కువగా కోట్ చేస్తే వారితో నెగోషియేట్ చేయడానికి 4 మాసాలు టైం పట్టింది.

మొదటగా మన దగ్గర ఉన్నటువంటి లెక్కల ప్రకారం 4,40,000 భూ కమతాలు మాత్రమే ఈ రికార్డులో ఉంది. ఫీల్డ్‌లో చూస్తే 8,80,000 అయ్యింది. అంటే మొదట ఒక సంవత్సరంలో చేయాలనుకునేది రెండు సంవత్సరాలు పట్టింది. సంఖ్య పెరగడం, కొత్త ప్రాజెక్టు అవడం వల్ల మన ప్రభుత్వంలో ఉన్నటువంటి శాఖలలో కూడా ఆ నైపుణ్యం లేకపోవడం, ఏజెన్సీలలో కూడా నైపుణ్యం లేకపోవడం వల్ల ఆలశ్యం అయ్యింది. భారత దేశంలో ఇటువంటి ప్రాజెక్టు చేపట్టడం మొదటిసారి, మన రాష్ట్రంలోనే చేశాము. ఎక్స్‌పీరియన్స్ లేకపోవడం కూడా మరొక కారణం. అదే విధంగా లాస్ట్ ఇయర్ మనం ఒక చట్టం తెచ్చినపుడు ఇది మొత్తం అయ్యేంతవరకు ఏజెన్సీకి డబ్బులు ఇవ్వము అని అన్నాము. ఇది బాగా లేట్ అవడంతో ఏజెన్సీకి డబ్బు ఇవ్వలేకపోయాము. మళ్ళీ ఆరు మాసాల క్రితం కొంచెం సవరించి వారు చేసినంత పనికి Rs. 3.00 కోట్లు ఇవ్వడం అయ్యింది. అది ఒక కారణం.

ఇది ఇంప్లిమెంట్ చేసే ఆసక్తి ఉందా, లేదా అంటున్నారు గౌరవసభ్యులు. నిజానికి గవర్నమెంట్ వద్ద ఈ భూములకు సంబంధించిన రికార్డ్స్ ఇవన్నీ కూడా బాగా చిందరవందరగా అయిపోయాయి. 1985 వరకు బాగా ఉండేది. పకడ్బందీగా ఉండేది. 1985 తరువాత ప్రభుత్వాలు చాలా ఎక్స్‌పర్‌మెంట్స్ చేసి గ్రామ వ్యవస్థను, మండల వ్యవస్థను ఏర్పాటు చేసి, ఈ రికార్డ్స్‌ను పంచాయతీలకు ఇవ్వడంతో డిస్టార్జ్ అయిపోయాయి. ఇవన్నీ కూడా మళ్ళీ పట్టాల మీద తీసుకొని రావాలనే చిత్తశుద్ధితో మేము పనిచేస్తున్నాము. దానికి ఇది ఉపయుక్తంగా ఉంటుందని మేము భావిస్తున్నాము. భారత ప్రభుత్వం కూడ ఇటువంటి ఒక చట్టం తీసుకురావాలని ప్రయత్నం చేస్తోంది. మన నుండి కూడా వారు కామెంట్స్ అడిగారు మేము పంపడం జరిగింది. దాని ప్రకారంగా మనం ఒక చట్టం తీసుకొని రావాలి. ఇది నిజామాబాద్‌లో కూడా ఇంప్లిమెంట్ కొరకు చట్టం తీసుకొని రావలసి ఉంటుంది. దీనికి కొంత టైం పడుతుంది. అడ్వకేట్ జనరల్ గారికి ఇచ్చాము. భారత ప్రభుత్వం కూడా కన్సెంట్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. దీనితోపాటు మరికొన్ని జిల్లాలకు కూడా తీసుకోవాలని భావిస్తున్నాము. యూరప్ కంట్రీస్‌లో మాత్రమే ఇటువంటి విధానం ఉంది. ఇది మొదట కొంత ఇబ్బంది అవుతుంది. ఆలశ్యం అవుతుంది. ఒకటి రెండు జిల్లాలలో ఇంప్లిమెంట్ చేశాక మళ్ళీ చేస్తాము.

స్టాఫ్‌కు సంబంధించి చెప్పాము. నిజామాబాద్‌లో ఇప్పుడు స్టాఫ్ గురించి irrelevant to speak about that subject. మిగిలిన జిల్లాలలో తీసుకునేటప్పుడు తగిన చర్యలు తీసుకుంటాము. ఈ శాఖలు కూడ 22 సంవత్సరాలుగా రెవెన్యూలో కానీ, సర్వేలో కానీ ఒక్క పోస్టు కూడా ఫిలప్ చేయలేదు. 3, 4 మాసాల క్రితం ఈ సర్వేలో కొన్ని పోస్టులు ఫిలప్ చేశాము.

MR CHAIRMAN: I am to inform to the House that as we have to inaugurate the Computer Lab in Legislature Library, I will adjourn the House now and the House will meet again at 12.15 p.m.

(The House then adjourned at 11.19 AM. to meet again at 12.15 p.m.)

ఉ.11.20,

**(తేనీటి విరామానంతరం సభ తిరిగి మ.12.21గంటలకు సమావేశమైనది)**
**(గౌరవ చైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)**

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ( ఖమ్మం ) : అధ్యక్షా! ఇది ఆన్ రికార్డు. మంత్రులు సభలో లేకపోవడమనేది ఇది రెండవ సారి అవుతుంది. ఇది సీరియస్ ఇష్యూ. దయచేసి వారు సభా మర్యాదని పాటించాలి. వారు ఎంత బిజీగా ఉన్నా ఎక్కడ వున్నా కనీసం ఇద్దరో, ముగ్గురో కోరం గురించైనా రావాలి, సభా మర్యాదని పాటించాలి. It is not correct. It is not fair on the part of Ministers.

శ్రీ పై శివరామి రెడ్డి ( అనంతపూర్ ) : సార్ ! బడ్జెట్ సెషన్ నడుస్తోంది, అపోజిషన్ లీడర్ గారు మాట్లాడబోతున్నారు. అవన్నీ నోట్ చేసుకోవాలి. చాలా ఇంపార్టెంట్ విషయాలు, ఇష్యూస్ వున్నాయి. అసెంబ్లీ లో పెద్దగా బిజినెస్ కూడా లేదు. ఖాళీ గా వున్నప్పుడు కూడా ఇక్కడకు రాకపోవడం అనేది శోచనీయం సార్. అందరం కూడా బాధ పడతున్నాము. దయచేసి సభకు రావలసిందిగా మీ ద్వారా వారిని కోరుతున్నాము.

శ్రీ మతి నన్నపనేని రాజకుమారి (గుంటూరు ) : అధ్య క్షా! ఎంతో హుందాగా, ప్రశాంతంగా జరుగుతుందని మంచి పేరు వచ్చింది మన హౌస్‌కి. బాగా జరుగుతుందని వాళ్ళు రావడం లేదా ? జరగడంలేదని రెస్ట్ తీసుకుంటున్నారా మంత్రులు ? కనీసం పది మందన్నా ఉండాలికదండీ. సభ వాయిదా వేసి అయినా పిలిపించండి వాళ్ళని .

MR. CHAIRMAN: Now, item No. II of the Agenda. All the papers are deemed to have been laid on the Table of the House.

## PAPERS LAID

1. A copy of the 40th Annual Report of the Andhra Pradesh State Agro Industries Development Corporation Limited for the year 2008-2009, as required under Section 619-A (2) of the Companies Act, 1956.

2. A copy of the 22nd Annual Report of the Andhra Pradesh Technology Services Limited for the year 2007-2008, as required under Section 619-A (3) of the Companies Act, 1956, along with reasons for delays.

## అర్జీల సమర్పణ

శ్రీ పాలడుగు వెంకటరావు : సార్ ఇది రోశయ్య గారికి కూడా తెలుసిన విషయం. దేవాలయాలకు సంభందించి ఆదిరిపల్లి లో ఒక వేద పాఠశాల వుంది. నేను కూడా చాలా సార్లు వెళ్ళాను. ఈ మధ్య ఎందుకు మూసి వేశారో తెలీదు. ఆ పాఠశాల క్రింద 1,01,020 ఎకరాలు భూమి ఉంది. ఒక్కొక్క ఎకరం ఐదు కోట్ల రూపాయల నుంచి పది కోట్ల రూపాయల చేసేటటువంటి ప్రాంతంలో విజయవాడ చుట్టూ ఉంది. సూరి పర్వతం గారు వాళ్ళ ఫ్యామిలీస్ చేసినటువంటి పని. అది ఈ రోజున ఒక వెయ్యి కోట్ల రూపాయల ఆస్తి. కానీ స్కూలు లేదు, ఆ భూమి ఎక్కడ ఉందో తెలీదు. రికార్డులలో ఎక్కడెక్కడా భూమి ఉంది అనేది వివరాలు నమోదు చేయబడి వున్నాయి. ఆ భూమి తిరిగి పాఠశాలకు చెందేలాగ చేసి, పాఠశాల సక్రమంగా నడపబడే లాగా డైరెక్షన్స్ ఇచ్చేటట్టు మీరు చేయాలి. ఇంకొకటి అధ్యక్షా! ఒక్క ఎకరము అడవిలో ఏదయినా ప్రాజెక్టు రావాలంటే పెద్ద పెద్ద పర్మిషన్లు కావాలి. పెద్ద వాళ్ళకి ఎన్ని వేల ఎకరాలు తీసుకున్నా పర్మిషన్ అక్కరలేదు. ఫారెస్టు డిపార్ట్‌మెంటు మంత్రిగారు అని నేనడంలేదు కానీ, వారు నిద్ర పోతున్నారా ? అడవిలో నిద్ర పోతున్నారా బయట నిద్ర పోతున్నారా నాకు తెలీదు. మొత్తం మీద వేల ఎకరాల భూమిని పెద్దల చేతిలో పెట్టి వారు మాత్రం హాయిగా ఉన్నారు. ఇక్కడ నేను 3000 ఎకరాలకు సంభందించిన అటవీ భూమి గురించి చెబుతున్నాను. అది పెద్ద వాళ్ళ చేతిలో వుంది. ఫారెస్టు వాళ్ళు చేయలేక పోతే మీరు పేద వాళ్ళను తీసుకువెళ్ళి ఆ 3000 ఎకరాలు ఓ 1500 మందికి హాండ్‌ఓవర్ చేసే అవకాశం ఉంది. వాళ్ళయినా యాక్షన్ తీసుకోవాలి లేదా మీరయినా యాక్షన్ తీసుకొని పేద ప్రజలకు ట్రాన్స్‌ఫర్ అన్నా చేయాలి. ఇది నేను ఫారెస్టు మినిస్టర్ గారికి తమ ద్వారా ఇస్తున్నాను. నూజివీడు తాలుకా కాటంపాడు ఫారెస్టు.

(అర్జీని సమర్పించారు)

MR. CHAIRMAN: Now, item No. III of the Agenda i.e. General Discussion on the Budget for the year 2011-2012. Sri Dadi Veerabhadra Rao, will initiate the discussion on the Budget.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా! బడ్జెట్ ని చాలా భారీ గా ప్రవేశపెట్టారు రామనారాయణరెడ్డి గారు. క్రిందటి సంవత్సరం కంటే ఎక్కువ ఉండాలి, అలా అయితేనే తప్ప ప్రజలు మనల్ని గుర్తించరు అనే పద్ధతిలో దీని ఫిగరు పెంచి రూ.1,28,542 కోట్లు బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. ఇందులో జీవం ఏమాత్రం కూడా లేదు సార్. ఇది నిర్జీవం అయినటు వంటి బడ్జెట్. ఇందులో ఒక కిక్ లేదు ఒక స్పిరిట్ లేదు. ఇందులో ఏముందండీ, రైల్వే బడ్జెట్‌ని పెడుతున్నారంటే ప్రజలందరూ టి.వీ ల ముందుంటారు, ఏదో అనౌన్స్ చేస్తారని. విధానాలు వస్తాయి, కొన్ని పాలసీలు డిసైడ్ చేస్తారు అనేటటువంటి ఆశ బడ్జెట్ అనేసరికి వస్తాయి. కానీ ఈ సారి బడ్జెట్ లో ప్రజలందరినీ కూడా నిరాశ పరచడంజరిగింది. ఏమీ లేవు పాతవే అలా కొనసాగిస్తున్నారు. కొత్తగా పెట్టేటటువంటి పరిస్థితి ఏమీ లేదు. ఇటువంటి బడ్జెట్ పెడతారని మేము ఊహించలేదు. ఇందులో ప్రతిపాదించిన, కొన్ని రియాలిటీస్ ఉంటాయా అంటే రియాలిటీస్ లేవు. ఎంచుకోవడం తప్ప టోటల్ అమౌంటు రావడం అనేటువంటిది కానీ ఖర్చు పెట్టడం వంటిది కానీ బడ్జెట్ లెక్కల ప్రకారంగా ఏ మాత్రం అమలు జరగడంలేదు. గతం లో, అంటే 2008-09 సంవత్సరములో లక్ష కోట్ల రూపాయలు బడ్జెట్ ను పెద్దలు రోశయ్య గారు ప్రవేశ పెట్టారు.

**మ. 12.30.**

అప్పుడు ఒక లక్షా 436 కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అందులో ఖర్చయింది రూ.80,467 కోట్లు మాత్రమే. అంటే ఇరవై వేల కోట్ల రూపాయలు కోత పడిపోయింది. అంటే డబ్బులేక కోతపడిందా, లేదా వేరే కారణమా అనేది ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. ఆ విధంగా మొత్తం మీద ఇరవై ఐదు శాతం ఖర్చు పెట్టకుండానే అయిపోయింది. అదే విధంగా 2009-10వ సంవత్సరంలోనైనా సవరించుకుంటారనుకుంటే అప్పుడు కూడా ఒక లక్ష మూడు వేల 485 కోట్లకు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. అందులో కూడా 22% ఖర్చు కాలేదు. రూ.85,107 కోట్లు మాత్రమే ఆనాడు ఖర్చు పెట్టడం జరిగింది. 2010-11వ సంవత్సరపు బడ్జెట్‌ను చూసినట్లైతే, రివైజ్డు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. లక్షా 11,056 కోట్ల రూపాయలు. అది కూడా చూస్తే మనకు కనిపిస్తున్నదేమిటంటే, మార్చి నెల గడిచే వరకు లెక్క తేలదు. కానీ, అందులో కూడా మొత్తానికి ఇరవై వేల కోట్ల రూపాయల మేరకు unspentగా ఉండిపోయే పరిస్థితి ఉంది. ఇప్పుడు మళ్లీ రియాలిటీస్‌లోకి వెళ్లి నిజంగా మనకు వచ్చే రాబడి ఎంత? ఖర్చు ఎంత? అనే విషయాన్ని ఆలోచన చేసుకుని సరైనటువంటి బడ్జెట్‌ను సభలో ప్రవేశపెడతారేమోనని మేమంతా ఆశించాం. కానీ అది కూడా లేదు. ఇంకా ప్రజలను మోసం చేసేటటువంటి బడ్జెట్‌గానే ఉంది తప్ప ఇది ఆచరణకు సాధ్యంకానటువంటి బడ్జెట్ అని నేను అనుకుంటున్నాను. ఇందులో మళ్లీ ప్రణాళికకు సంబంధించినటువం1టి పద్దులో 37% మాత్రమే ఉంచారు. ప్రణాళికేతర ఖర్చు 63% చేర్చడం జరిగింది. అంటే ప్రణాళిక ఖర్చుల క్రింద రూ. 47,558 కోట్లు, ప్రణాళికేతర ఖర్చు క్రింద రూ. 80,984 కోట్లు. So, 37:63 is it healthy Budget? ఇది ఎంత మాత్రం కూడా ఆరోగ్యకరమైనటువంటి బడ్జెట్ కాదు. శాశ్వతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేటటువంటి స్కీమ్స్‌ను ప్రవేశపెట్టి వాటికి తగినటువంటి ప్రాధాన్యతనిచ్చి ప్రణాళికబద్ధమైనటువంటి ఖర్చును పెంచితే నిజమైనటువంటి అభివృద్ధి రాష్ట్రంలో కనపిస్తుంది. కానీ పోటీగా పోటి పడి 63% వరకు ప్రణాళికేతర ఖర్చు వెళ్లిపోయిందంటే ఇది ఆరోగ్యకరమైనటువంటి బడ్జెట్ కాదని నాకనిపిస్తోంది.

ఇక ద్రవ్యలోటును 17 వేల 602 కోట్లుగా చూపించడం జరిగింది. ఇంత చేసినా ఇంత పెంచినా ఆఖరుకి మళ్లీ ద్రవ్యలోటే ఉంది. ఇంత పెంచినప్పటికి కూడాను. So ద్రవ్యలోటును గతంలో కూడా constantగా ఇస్తున్నారు. గతంలో అంటే, 2009-10లో 14 వేల కోట్లు. 2010-11లో 13 వేల కోట్లు, ఇప్పుడు ఈ రకంగా రావడమనేటటువంటిది జరిగింది. అంటే 17 వేల 602 కోట్లుగా చూపడం జరిగింది. అంటే ఈ లోటును ఎలా పూరిస్తారు? ఎఫ్.ఆర్.బి.ఎమ్. చట్టమేదైతే ఉందో దానికనుగుణంగా 4% సీలింగ్ ఉంది. ఆ సీలింగ్‌కు లోబడి దీన్ని పెంచి అప్పులు తీసుకురావడానికి వీలుగా ఒక కాజ్ చూపించుకోవడం కోసం ఇవాళ ఈ ద్రవ్యలోటును చూపిస్తున్నారనేటటువంటిది మాకు కనిపిస్తోంది. ప్రణాళిక వ్యయం చూసినట్లైతే నీటిపారుదల శాఖకు కేవలం 15,010 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం జరిగింది. గతం నుంచి కూడా ఇదే స్టాటిక్ ఫిగర్ 15,000 కోట్ల రూపాయలే నీటిపారుదల రంగానికి వస్తోంది. Second priority, Panchayat Raj & Rural Development Departmentకు ఇచ్చారు. రూ. 4,953 కోట్లు. ఇది ప్రణాళిక వ్యయంలోనిది. విద్యుత్తుకు రూ.4,461 కోట్లు, వైద్య, ఆరోగ్యానికి రూ. 2,117 కోట్లు. కానీ వ్యవసాయానికి కేవలం రూ.2,148 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. వెల్ఫేర్ యాక్టివిటీస్‌కు వచ్చేటప్పటికి అందులో కూడా తగ్గించారు.

హౌసింగ్‌కు రూ.2,300 కోట్లను కేటాయించడం జరిగింది. అది కూడా సఫిషియంట్‌గా ఇచ్చేటటువంటి బడ్జెట్ కాదు ఇది. దంతా కూడా ప్రణాళిక వ్యయంలో పెట్టినటువంటివి కూడా పూర్తి స్థాయిలో వాటిని, ఆ కార్యక్రమాలను పూర్తిచేయడానికి కావల్సినటువంటి కేటాయింపులు బడ్జెట్‌లో జరగలేదని అభిప్రాయపడుతున్నాను.

అలాగే ప్రణాళికేతర వ్యయాన్ని చూసినట్లైతే, రూ. 80,984 కోట్లు. ప్రణాళికేతర వ్యయంలో కూడా ప్రభుత్వోద్యోగుల జీతాలకు 33.50% వెళ్తోంది. ఋణాల మీద, మనం తెచ్చినటువంటి అప్పుల మీద వడ్డీలు చెల్లించడానికి 14.12% బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఋణాలను ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో చెల్లించాలి. 11.99% దానికి కేటాయించడం జరిగింది. ఇవన్నీ కలిపితే 59.61% పూర్తిగా జీతాలు, ఋణాలపై వడ్డీలు, ఋణాల చెల్లింపులు వీటి మీదే పోతుంది. అంటే మొత్తం 60% ప్రణాళిక వ్యయం క్రింద పోతుంది. ప్రణాళికేతర ఖర్చుల క్రింద కేవలం 40% మాత్రమే మిగిలే పరిస్థితి కనబడుతోంది. ఆ 40%లో కూడా పెన్షన్లు అని, రెండు రూపాయలకు కిలో బియ్యం పథకమని, విద్యుత్తు అని, స్కాలర్‌షిప్స్ అని వీటన్నింటికి కూడా అందులోనే కేటాయించడమనేటటువంటిది జరుగుతోంది. ఏది కూడా పూర్తి స్థాయిలో, సంతృప్తికరమైనటువంటి స్థాయిలో మాత్రం లేవనేది చాలా స్పష్టంగా ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌లో కనిపిస్తోంది. క్రిందటి సంవత్సరం కేటాయింపుల్లో కూడా ప్రణాళిక వ్యయంలో నాలుగు వేల కోట్లు కోత విధించారు. అదే విధంగా ప్రణాళికేతర ఖర్చుల్లో నుంచి నుంచి కూడా నాలుగు వేల కోట్లను ఎక్కువగా చూపించారు మళ్లీ. ప్రణాళిక ఖర్చును తగ్గించి ప్రణాళికేతర ఖర్చుకూ ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇంకా పెంచారు. అంటే బడ్జెట్‌లో చూపించిన దానికంటే ఎక్కువగా వీళ్లు ప్రణాళికేతర ఖర్చు క్రింద ఖర్చు పెట్టడం జరిగింది. ప్రణాళిక పద్దుల్లో నుంచి తగ్గించడం జరిగింది. అది కూడా సరైనటువంటి విధానం కాదు. ఎందుచేతనంటే, ప్రణాళికలో స్పేర్ చేసిందే తక్కువ. దానిలో మళ్లీ ఖర్చు పెట్టకుండా మిగిలిపోయిందంటే చాలా అన్యాయం చేస్తున్నట్టే. శాశ్వత ప్రాతిపదిక మీద అభివృద్ధి కార్యక్రమాలకు అన్యాయం చేస్తున్నట్టుగానే మనకు కనిపించేటటువంటి పరిస్థితి ఉంది.

తరువాత రాబడి ఎలా పెరిగిందనే విషయానికొస్తే ఇందులో స్టేట్ ట్యాక్సస్ ఏవైతే ఉన్నాయో ఆవి 2010-11లో 46,999 కోట్ల రూపాయలు. అదే విధంగా 2011-12 ప్రస్తుత బడ్జెట్‌లో 56,438 కోట్లు ఈ దఫా పెట్టడం జరిగింది. అంటే అప్పటి కంటే ఇప్పుడు స్టేట్ రెవెన్యూస్‌లో అంటే స్టేట్ ట్యాక్సస్ రూపంలో 20% excessగా చేశారు. పది వేల కోట్ల రూపాయలను పన్నుల రూపంలో వచ్చే రాబడిని పెంచి చూపించారు. అంటే ఇది ఖచ్చితంగా పన్నుల ప్రభుత్వం క్రింద తయారవుతోంది. లేనటువంటి పన్నులనన్నింటిని కూడా విధిస్తారు. మాట్లాడితే కూడా వీళ్లు పదే పదే మ్యానిఫెస్టోలో చెబుతుంటారు. ఏమంటారంటే మేమెప్పుడు పన్నులను విధించమనీ, విధించడం లేదనీ, పన్నులు లేనటువంటి పరిపాలనను చేస్తామని చెప్పే వారు. కానీ మాటలకు చేతలకు ఎక్కడా పొంతన ఉండేటటువంటి పరిస్థితి లేదు. ఇవాళ పది వేల కోట్ల రూపాయలని అన్నారు. ఇంకా ఎంత పెరుగుతుందో తెలియనటువంటి పరిస్థితి. కాబట్టి ఖచ్చితంగా పన్నులు వసూలు చేసేటటువంటి దానికోసం ఈ ప్రభుత్వం ముందుందని అందరూ అభిప్రాయపడుతున్నారు.

అదే విధంగా పన్నులను గత ఆరు సంవత్సరాల క్రిందటి నుంచి చూసినట్లైతే ట్యాక్సెస్ రూపంలో 2004లో 13,805 కోట్ల రూపాయలు వచ్చింది సార్. ఇవాళ 56,438 కోట్ల రూపాయలైంది. అంటే ఆరు సంవత్సరాల్లో నాలుగు రెట్లు ట్యాక్సెస్ పెరిగాయి.

శ్రీ పాలడుగు వెంకట్రావు: వేటిపైన ట్యాక్సెస్ పెరిగాయి?

శ్రీ దాడి వీరభద్రరావు: చెబుతాను. వ్యాట్ ఉంది. పర్సెంటేజీలు పెంచారు. మిగిలినటువంటి ఎక్సైజ్, సేల్స్ ట్యాక్స్ తదితర వాటి మీద ట్యాక్స్‌ను పెంచారు.

శ్రీ పాలడుగు వెంకట్రావు: సార్, నేనేమి అడుగుతున్నానంటే అసలు ట్యాక్స్ పెంచడం లేదు, ట్యాక్స్ వేయడం లేదు. దేని మీద వేస్తున్నాం? బియ్యం మీద ట్యాక్స్ వేస్తున్నామా? కూరగాయల మీద ట్యాక్స్ వేస్తున్నామా? ఆయిల్స్ మీద ట్యాక్స్ వేస్తున్నామా? కన్స్యూమర్స్ ఐటమ్స్ మీద ట్యాక్స్ అసలు వేయడమే లేదు. ట్యాక్సెస్ త్రాగుడు మీదనే వేయడం జరుగుతోంది. యాక్చువల్‌గా భూమి మీద పన్ను వేయడం లేదు కదా? భూమి మీద పన్ను లేదు. ఏమైనా ఉంటే మీరు బయటపెట్టండి?

శ్రీ దాడి వీరభద్రరావు: నేను బయట పెట్టాల్సింది ఏమి లేదు. రామనారాయణ రెడ్డి గారే బయట పెట్టారు.

శ్రీ పాలడుగు వెంకట్రావు: ట్యాక్స్ ఏమీ లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు: వినండి మరి. మీరు ఏమి లేదంటే సరిపోతుందా? నేనేమైనా అబద్ధాలు చెబుతున్నానా?

శ్రీ పాలడుగు వెంకట్రావు: చెప్పడం లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు: ఇప్పుడు చెప్పేదేముంది? మీరు పుస్తకం చూడండి. పుస్తకం చదివితే మీకు తెలుస్తుంది. పన్నుల్లో 56,438 కోట్ల రూపాయలను ఈ సంవత్సరం బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. పది వేల కోట్ల రూపాయలు అదనంగా రెవెన్యూను పన్నుల రూపంలో తీసుకుంటున్నామని మీరు అందులో స్పష్టంగా వ్రాసారు. అన్నింటికి మంత్రి గారు సమాధానం చెబుతారు కదా? ఏ రకంగా పెంచిన విషయాన్ని వారే చెబుతారు. దాని కోసం ఆ రకంగా మెన్షన్ చేయాల్సిన పనేముంది. పది వేల కోట్ల రూపాయల రెవెన్యూను ప్రభుత్వం పెంచుతున్నామని చెప్పడం జరిగింది. ఏ రకంగా రెవెన్యూ పెరుగుతుందండి? మొత్తం మీద ఏదో ఒక రెవెన్యూ, ఎక్సైజ్ కానివ్వండి, కమర్షియల్ ట్యాక్స్ కానివ్వండి వీటిని పెంచడం జరుగుతుంది.

శ్రీ పాలడుగు వెంకట్రావు (కృష్ణా ) : నేనేమి చెప్పడం లేదు. మొత్తం మీద నాకున్నటువంటి **difference of opinion** ఏమిటంటే అసలు ఈ రాష్ట్రానికి రావల్సినటువంటి ఆదాయాన్ని మనం తీసుకోవడం లేదు. ఎరియర్స్‌ను వదిలేస్తున్నాం. వాటిని వదిలివేసి, ఎక్సైజ్ తదితర వాటి మీద వచ్చినదాన్ని చూపిస్తున్నాం తప్ప య్యాక్చువల్‌గా రావల్సినటువంటి ఎరియర్స్‌ను అట్లాగే వదిలివేశాం. దాని వల్ల ప్రమాదం ఉందని నేను భావిస్తున్నాను.

మ.12.40

అధ్యక్షా, పాలడగు వెంకట్రావు గారు అధికార పార్టీకి సంబంధించి వ్యక్తి కాబట్టి వారు ఇచ్చే సలహాలను ప్రభుత్వం అమలు జరపడానికి అవకాశం ఉంటుంది. ప్రతిపక్షాల సలహాలను ఎలాగూ తీసుకోరు. ఈ విధంగా, బడ్జెట్ ప్రసంగలోని ఆరు, ఏడు పాయింట్లను చూచినట్లయితే, నాలుగు రెట్లు పన్నులు పెంచుకుంటూ రావడమనేది జరిగింది. పన్నేతర ఆదాయం రూ.12,339కోట్లగా చూపించారు. దీనిలో మేము బాధ పడేది ఏమిటంటే.. గనులు, ఖనిజాల వల్ల వచ్చే ఆదాయం కేవలం రూ.2,995కోట్లుగా చూపించారు. అసలు ఇది ప్రభుత్వానికి బ్రహ్మాండమైన ఆదాయ వనరు. అధికంగా ఆదాయాన్ని తీసుకురాగలిగే శాఖలలో గనులు, ఖనిజాల శాఖ ముఖ్యమైనది. పూర్తి స్థాయిలో ప్రభుత్వం కాని, అధికారులు కాని బుర్ర పెట్టడం లేదు. కేవలం కొంతమంది వ్యక్తుల చేతులలోకి గనులు వెళ్లిపోవడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన ఖజానా పూర్తి స్థాయిలో రావడం లేదు. దీనిలో నష్టపోతున్నది ప్రజలు, ప్రభుత్వం. లాభం మటుకు లీజ్ తీసుకునే కొంతమంది వ్యక్తులకు మాత్రమే వెళుతోంది. కాబట్టి, దీనిని ఒక ట్రాన్సపెరెంట్ విధానంలో, పాత పాలసీలను మార్చి, కొత్త పాలసీ విధానాలను అమలు పరచే విధంగా టెండర్ల విధానాన్ని ప్రవేశ పెట్టినట్లయితే ఒక్క గనులు, ఖనిజాల శాఖ నుండే ఖచ్చితంగా రూ.లక్ష కోట్ల రూపాయలకు తక్కువగా కాకుండా రాబడి వస్తుంది. ఈ ఆదాయంతో ట్యాక్స్ ఫ్రీ గవర్నమెంట్‌ను నడవవచ్చు. అసలు ఒక్క రూపాయి కూడా పన్ను విధించాల్సిన అవసరం లేకుండా, కేవలం గనుల, ఖనిజాల నుండే మొత్తం బడ్జెట్ తాలుకు ఆదాయాన్ని తీసుకురాగలిగే అవకాశం ఉన్న శాఖ ఇది. ఇటువంటి దానిని నిర్లక్ష్యం చేయడమనేది జరుగుతోంది. దీని వల్ల ఎవరకి లాభం? కేవలం ఒక 20, 25 మంది వ్యక్తులకు తప్ప ప్రజలెవరికి ఉపయోగం లేదు. ఈ విధంగా లాభ పడిన వారు ఈరోజు ప్రభుత్వాన్ని ప్రశ్నించే పరిస్థితి వచ్చింది.

బకాయిల విషయానికి వస్తే.. గత సంవత్సరానికి సంబంధించి బకాయిలే చాలా పెద్ద మొత్తంలో చెల్లించవలసి ఉంది. ఫీజు రీ–ఇంబర్స్‌మెంట్ క్రింద రూ.2600కోట్లు, ఆర్అండ్‌బి శాఖకు రూ.500కోట్లు, విద్యుత్తు సబ్సిడీకి రూ.10,600కోట్లు, జలయజ్ఞానికి రూ.3,800, గృహ నిర్మాణానికి రూ. 500కోట్లు, మహిళా సంఘాలకు పావలా వడ్డీ క్రింద రూ.1250కోట్లు, రైతుల కిచ్చే పావలా వడ్డీ తాలూకు ఇంకా రూ.850కోట్లు బకాయిలు ఉన్నాయి. ఇవన్నీ కలిపితే, దాదాపు రూ.20,000కోట్ల వరకు పాత బకాయిలు చెల్లించాల్సిన పరిస్థితి ఉంది. ఇక క్రొత్త బడ్జెట్‌లో చేయడానికి ఏమి మిగులుతుంది? ఇప్పటికే, మొదటి రెండు క్వార్టర్లకు మాత్రమే ప్రభుత్వ కార్యక్రమాలు ఫ్రీగా జరుగుతున్నాయి కాని, మూడో క్వార్టర్ దగ్గర నుండి రాష్ట్ర ప్రభుత్వం లెక్కపెట్టుకునే పరిస్థితి ఉంది. ఏ విధంగా చూసినా, దీనికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తారనే నమ్మకం లేదు.

ప్రతి రూపాయిని కూడా వెతుక్కునే పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. ఇన్‌సాల్వ్ పిటీషన్ దాఖలు చేయడానికి ప్రొవిజన్ లేదు. కానీ, అవకాశం ఉంటే మాత్రం ఈ ప్రభుత్వం ఇన్‌సాల్వ్ పిటీషన్ దాఖలు చేస్తుందని మా అభిప్రాయం. ఎందుచేతనంటే, వివిధ శాఖలకు సంబంధించిన ఆస్తులను తాకట్టు పెట్టడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని వార్తలు రావడం జరిగింది. స్కాలర్‌షిప్‌ల పథకం కొనసాగింపు కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖలకు సంబంధించిన ఆస్తులను తాకట్టు పెట్టాలంటున్నారు. ప్రభుత్వ శాఖల ఆస్తులే కాదు, ఈ పథకం ద్వారా లబ్ధిపొందుతున్న లబ్ధిదారుల పేర్లను కూడా తాకట్టు పెట్టాలని బ్యాంకు వాళ్లు అంటున్నారు. ప్రభుత్వం చెల్లించకపోతే, లబ్ధిదారుల నుండి తిరిగి రాబట్టుకోవడానికి బ్యాంకు వాళ్లు తయారవుతున్నారు. అందుచేత, ప్రభుత్వం మీద బ్యాంకర్లకు, ప్రజలకు నమ్మకం పోయింది. రాష్ట్రం ఆర్థికంగా దివాళ తీసే పరిస్థితిలో ఉందా అనే అనుమానం అందరిలోనూ రావడం జరుగుతోంది. అన్నింటి మీద ఫ్రీజ్. ఏ బిల్లు గురించి అడిగినా సర్వర్ డౌన్ అని అంటారు. సహాయ నిరాకరణలో డౌనా? ప్రభుత్వం డౌనా? లేక అక్కడున్నటువంటి సెక్షన్లు డౌనా? మాకేమి తెలియడం లేదు. ఈ ఇష్యూ జిల్లాలలో కూడా ఉంది. మేము ఏ ప్రశ్న అడిగినా కూడా సర్వర్ డౌన్ అయింది కాబట్టి మేము ఏమి చేయలేమని అంటున్నారు. డబ్బు లేదు, ఏమి చేయమంటారని అంటున్నారు. పుంఖాను పుంఖాలుగా జీవోలు వస్తున్నాయి కాని డబ్బు మాత్రం విడుదల కావడం లేదు. జీవో జారీ చేసేది ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ కంకరెన్సుతో. డబ్బు లేకపోతే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ కంకరెన్సు ఎలా ఇస్తుందో అర్థం కావడం లేదు. ఫైనాన్స్ కంకరెన్స్ ఉన్నప్పుడు డబ్బు ఎందుకు రిలీజ్ చేయడం లేదు? లోపాలు ఎందుకు జరుగుతున్నాయి? మనకు మనమే మోసం చేసుకునే పద్ధతిలో బడ్జెట్‌ను తయారు చేసి ప్రజలను మోసం చేస్తే.. ప్రజలేమి మోసపోరు. మిమ్ములను మీరే మోసం చేసుకునే పరిస్థితి రాదా ? అని అడుగుతున్నాను. ట్రాన్స్‌పరెంట్ అవిధానం లేకపోవడం వల్ల ప్రభుత్వం ఇరుకున పడే పరిస్థితి వస్తుంది.

మరొక విషయం, బడ్జెట్ పాస్ అయిన తరువాత ఖర్చు చేసేటప్పుడు అకౌంటబిలిటీ గురించి లెజిస్లేచర్‌కు రావడం లేదు. బడ్జెట్ పాస్ అయిన తరువాత ఇక దీనిని మీరు ఖర్చు పెట్టుకోవచ్చని చట్ట సభలు ఎగ్జిక్యూటివ్స్‌కు అనుమతిని ఇస్తున్నాయి. ఎగ్జిక్యూటివ్స్ దీనిని అమలు పరచడం లేదు. లోపం ఎక్కడ ఉంది? దీనిని తిరిగి ఎగ్జామిన్ చేయడానికి ప్రజాప్రతినిధులకు అవకాశం లేదు. అటువంటి పరిస్థితులలో యంత్రాంగం నడుస్తోంది. చివరకు అధికారులు ఏది చెబితే అది కరెక్ట్ అయిపోతుంది. బడ్జెట్ తయారు చేసేటప్పుడు ఆర్థిక శాఖ మంత్రి గారు పలానా శాఖకు ఇంత కోత పెట్టండని చెప్పుకునే పరిస్థితి రావడం జరుగుతోంది. దీనిని పరిష్కరించడానికి, కొన్ని రాష్ట్రాలలోను, పార్లమెంటులోను పనిచేస్తున్న డిపార్ట్‌మెంటల్ స్టాండింగ్ కమిటీలను ఛైర్మన్ గారి సారథ్యంలో స్టడీ చేయమని గత ముఖ్యమంత్రి రోశయ్య గారు చెప్పడం జరిగింది. ఛైర్మన్ గారి సారథ్యంలో మేము కొన్ని రాష్ట్రాలకు వెళ్లి పరిశీలన చేయడం జరిగింది. పార్లమెంటులో స్టాండింగ్ కమిటీలన్నీ చాలా బ్రహ్మాండంగా, చాలా పవర్‌ఫుల్‌గా పనిచేస్తున్నాయి. ప్రధాని మంత్రిని కలిసినప్పుడు, స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేయమని, రోశయ్య గారికి నేను చెప్పానని చెప్పమని ప్రధాన మంత్రి చాలా స్పష్టంగా చెప్పారు.

మిస్టర్ ఛైర్మన్ : రిపోర్టు గురించి ఆల్ ఇండియా స్పీకర్ల సమావేశం జరిగినప్పుడు చర్చ వస్తే, అప్పుడు స్పీకర్‌గా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి గారు కూడా మాకు లక్షల కోట్ల బడ్జెట్ ఉంది కానీ, దానిపై సమగ్రమైన చర్చ జరగడం లేదు. పార్లమెంటులో మాదిరిగా స్టాండింగ్ కమిటీలుంటే సమగ్రమైన చర్చకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఆల్ ఇండియా స్పీకర్ల సమావేశంలో లోక్‌సభ స్పీకర్ గారు ఒక డైరక్షన్ ఇచ్చారు. స్టాండింగ్ కమిటీల విధానాన్ని అన్ని రాష్ట్రాలు అమలు చేయండి, బాగుంటుందని సలహా కూడా ఇవ్వడం జరిగింది. ఇప్పుడు, లీడర్ ఆఫ్ ది హౌస్, ముఖ్యమంత్రి గారితో, శాసన సభ స్పీకర్ గారితో త్వరలో మాట్లాడి స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఓ.కె. స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేసినట్లయితే బడ్జెట్‌పై సమగ్రంగా చర్చించడానికి అవకాశం ఉంటుంది. మామూలుగా, ఇక్కడ మేము ఏదో ఒక అరగంట పాటు మాట్లాతాము. అది అంతటితో అయిపోతుంది కాని ఉద్దేశ్యం నెరవేరదు. ఇక్కడ శాసన మండలిలో ఐదారు గంటల పాటు అయినా బడ్జెట్‌పై మాట్లాడడం జరుగుతోంది. అక్కడ శాసన సభలో బడ్జెట్‌పై చర్చ జరిగే పరిస్థితి కూడా లేదు. బడ్జెట్‌ను తయారు చేసేటప్పుడు ప్రజా ప్రతినిధుల ప్రమేయం ఉంటే ఇది రియల్ బడ్జెట్ అని భావించడానికి అవకాశం ఉంటుంది. పార్లమెంట్‌లో స్టాండింగ్ కమిటీ విధానం విజయవంతమైంది. ఛైర్మన్ గారి సారథ్యంలో కమిటీ ఇచ్చిన రిపోర్టును హౌస్‌కు సమర్పించడం జరిగింది. సభలో పెట్టే బిల్లుల మీద చర్చ జరిపి చట్టాలను తీసుకువస్తున్నాము. బిల్లులపై కూడా టైం కేటాయించలేక, సమగ్రంగా చర్చించలేకపోతున్నాం. ఆదర,బాదరాగా చర్చిస్తున్నాం. కేవలం ఒక గంటలోనే రెండు, మూడు బిల్లులను కూడా పాస్ చేస్తున్న పరిస్థితి ఉంది. దీనికి సాన్‌క్టిటీ ఉండే పరిస్థితి లేదు. ఏదో మొక్కుబడి చర్చలు తప్ప, నిజంగా బిల్లును పరిశీలించి, పరిశోధించి రెవ్యూ చేసే అవకాశం రావడం లేదు. కాబట్టి, స్టాండింగు కమిటీలు ఆ పనిని కూడా చేపట్టడానికి అవకాశం ఉంటుంది. సభలో ప్రవేశ పెట్టిన బిల్లులన్నింటిని ప్రిపేర్ చేయడం, ప్రజలతో కూడా ఇంటరాక్ట్ అయి వాటిని ఒక కొలిక్కి తీసుకురావడమనే విధానం ఉంటుంది కాబట్టి స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తే సిస్టమ్ స్ట్రీమ్‌లైన్ కాబడి, రాష్ట్ర ప్రజానీకానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. స్టాండింగ్ కమిటీల ఏర్పాటుపై ఛైర్మన్ గారు హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియపరుస్తున్నాను. అంతేకాదు, పోస్ట్ బడ్జెట్ ఎక్సర్‌సైజ్ కూడా చేయాలి. బడ్జెట్ అయిపోయింది. బడ్జెట్ అండర్ ప్రాసెస్‌లో ఉన్నపుడు పెట్టే ఖర్చులను ఎవరు రెవ్యూ చేయాలి? ఖర్చు సక్రమంగా జరుగుతుందా? లేదా అనే విషయాన్ని రెవ్యూ చేయడానికి మంత్రులకు కూడా సమయం ఉండదు. అధికారులే రెవ్యూ చేసుకుంటుంటారు. వాళ్లను సూపర్‌వైజ్ చేయడానికి కూడా ఒక యంత్రాంగం అంటూ లేనటువంటి పరిస్థితులు ఇక్కడ ఉన్నాయి. కేంద్రంలో, ప్రధాన మంత్రికి సలహా ఇవ్వడానికి వీలుగా Prime Minister's Economic Advisory Committee అని ఒకదానిని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి రంగరాజన్‌గారు ఛైర్మన్‌గా, దాదాపు 18 మంది నిష్ణాతులైన, అనుభవజ్ఞులైన సభ్యులతో ఈ కమిటీ పనిచేస్తుంది. ఖర్చు పెట్టేటప్పుడు వాళ్లు ఎగ్జిక్యూటివ్స్‌ను కూడా పిలిచి ఎక్కడిక్కడ, ఎప్పటికప్పుడు మొదటి క్వార్టర్, రెండవ క్వార్టర్, మూడవ క్వార్టర్, నాల్గవ క్వార్టర్ వారీగా రెవ్యూ చేసి, అవసరమైన సూచనలు, సలహాలు

ఈ కమిటీ ఇవ్వడం జరుగుతోంది. నిధుల ఖర్చులో ఏమైనా ఇబ్బందులు వస్తే, వాటిని పరిష్కారం చేయడానికి ఈ కమిటీ ప్రయత్నం చేస్తుంది. ఇది కూడా చాలా ఉపయోగకరంగా ఉంది.

మ. 12.50

మన దగ్గర పిఏసి లో కాగ్ రిపోర్టు వచ్చిన తరువాత స్టడీ చేయడం జరుగుతుంది. అది కూడా పర్పస్ సర్వ్ అవదు. పోస్టుమార్టమ్‌లాగా అవుతుంది. అలా కాకుండా ఎప్పటికప్పుడు అదే సంవత్సరంలో దీని మీద స్టడీ చేసి పూర్తిగా రెవ్యూ చేసే యంత్రాంగం రావలసిన అవసరం ఉన్నది. ప్రజల తాలూకు డబ్బును సక్రమంగా ఎగ్జిక్యూటివ్స్ ఖర్చు పెడుతున్నారా లేదా అనేటువంటిది చూడవలసి ఉన్నది. వేస్ట్ ఎక్స్‌పెండిచర్‌ను వీడౌట్ చేయడానికి ఈ కమిటీ ద్వారా అవకాశం ఉంటుంది, అలాగే మానిటరింగ్‌కు అవకాశముంటుంది. కాబట్టి ఈ రకమైన పరిస్థితిని చుసినట్లయితే, ముఖ్యమంత్రిగారు కూడా ఒక 'ఎకనామిక్ అడ్వయిజరీ కౌన్సిల్'ను వేసి పది, పదిహేను మంది ఎమినెంట్ మెంబర్లను తీసుకున్నట్లయితే బాగుంటుందని, పబ్లిక్ మనీ సక్రమంగా వినియోగించేలా ఈ కమిటీ ఉపయోగపడుతుందనే ఆశతో చెబుతున్నాను. జిడిపి విషయానికి వస్తే **8.58** గ్రోత్ చెందే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. ప్రధాన మంత్రిగారు జిడిపి ఇన్‌క్లూజివ్ గ్రోత్ గురించి మాట్లాడారు. పెద్దల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం పనిచేయకూడదు, పేదల ఆర్థికాభివృద్ధికోసం ప్రభుత్వం పనిచేయాలి. ఈ జిడిపి దేనివల్ల వస్తోంది? నోబుల్ అవార్డ్ గ్రహీతలైన ప్రముఖులు శ్రీ అమర్త్యసేన్, జోసఫ్ స్టింగ్‌లీడ్స్ వంటి వారు కొన్ని ప్రపోజల్స్ పెట్టడం జరిగింది. వీటిలో ముఖ్యంగా మైనింగ్ విషయంలో త్రవ్వుకొని వెళ్లిపోవడం జరుగుతుంది. During the course of mining రోడ్లు పాడైపోవడమో లేక కాలుష్య వాతావరణం ఏర్పడడమో, ప్రజలు అనారోగ్యం పాలు కావడమో జరుగుతోంది. వీటన్నింటిని స్టడీ చేసి సొల్యూషన్ కనిపెట్టాలని వీరిరువురు సూచించడం జరిగింది. దీనికి గ్రోత్ ఇండికేటర్ కావాలి. వీటన్నింటిని పరిశీలించి ఇండికేటర్స్‌ను కనిపెట్టవలసిందిగా కోరుతున్నాను. వాళ్లిద్దరూ ఎకనామిస్ట్‌లు ఒక ఆల్టర్నేటివ్ సిస్టమ్‌ను సూచించారు. HDI - Human Development Index. ప్రపంచంలో చాలా దేశాలు దీనిని పాటిస్తున్నారు. జిడిపి గ్రోత్‌తోపాటుగా హెచ్‌డిఐ కూడా పారలల్‌గా పనిచేస్తోంది. ఈ మధ్యనే ఫ్రాన్స్ దేశానికి సంబంధించిన అధినేత సర్కోజీ కూడా ఈ హెచ్‌డిఐ రీజనబులుగా ఉన్నది, దీనిద్వారా మల్టిపుల్ సిస్టమ్స్‌ను చేయడానికి అవకాశముంటుందని చెప్పడం జరిగింది. ఈ సిస్టమ్‌ను స్టడీ చేసి ఇంట్రడ్యూస్ చేసినట్లయితే బాగుంటుందని భావిస్తున్నాను.

తలసరి ఆదాయానికి సంబంధించి చూసినట్లయితే, వచ్చే సంవత్సరం ఒక్కొక్కరికి రూ. 60,224లు అని చెప్పారు. బడ్జెట్‌లో తలసరి ఆదాయం అరవైవేలు అంటున్నారు. నెలకు అయిదువేల రూపాయల ఇన్‌కం రావాలి. ఎంతమందికి వస్తోంది సార్? ఈ రాష్ట్రంలో ఎంతమంది ధనవంతుల తాలుకు ఆస్తులపై ఆధారపడి ఈ తలసరి ఆదాయాన్ని తయారు చేశారు? గతంలో రోశయ్యగారితో కూడా ఇదే విషయం మాట్లాడడం జరిగింది. మన చుట్టుపక్కల ఉన్న ఎంతోమంది దాదాపు 60 –70 శాతం మంది ప్రజలు రోజుకు వంద రూపాయలు తమ తిండికోసం సంపాదించుకుకోలేని స్థితిలో ఉన్నారు. ఇది నిజం. మరి తలసరి ఆదాయం

గురించి దీనిని ఎవరు నమ్ముతారండీ? ఇది ప్రాక్టికల్‌గా జరిగేపనికాదు. గతంలో నీలం సంజీవరెడ్డి గారు కూడా మన దేశంలో రెండువందల మంది కాపిటలిస్ట్‌లు ప్రభుత్వాన్ని గుప్పెట్లో పెట్టుకుంటున్నారని అన్నారు. ఈ రోజు అదే పరిస్థితి. మన రాష్ట్రంలో ఉన్న నలభై, యాభైమంది చేతులలోకి రాష్ట్ర సంపద వెళ్లిపోయి, తలసరి ఆదాయాన్ని అందరికీ ఆపాదించే పరిస్థితి ఉన్నది. మన చుట్టూ ఉన్న ఎంతమంది పేదలు తినడానికి తిండికూడా లేని పరిస్థితులలో ఉన్నారో మనకు తెలుసు. దినదినగండం నూరేళ్ల ఆయుర్దాయం అనుకునేవాళ్లు ఉన్నారు. 'Rich become richest, middle-man becomes poor and the poor becomes poorest'. అదీ మన రాష్ట్ర పరిస్థితి. ఈ ఫిగర్స్‌ను పట్టుకొని మన రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది అనుకుంటే మనలను మనం మోసం చేసుకున్నట్లే. ఖచ్చితంగా దీనిమీద దృష్టి పెట్టి యావరేజిగా గ్రోత్ రేటు ఉండే విధంగా చూసినట్లయితే తమ తాలూకు స్కీమ్సుకు రూపకల్పన చేసుకోవడానికి అవకాశముంటుంది. టాక్సు విషయానికి వస్తే టాక్సులు పెంచితే అప్పులు ఎందుకు తేవాలండీ? ఈ సంవత్సరం వరకూ చూసినట్లయితే మన రాష్ట్రంలో రూ.1,41,150 కోట్ల రూపాయలు అప్పుల్లో ఉన్నాము. ఏడు సంవత్సరాల కాలంలో చూస్తే రూ. 82,380కోట్ల రూపాయల అప్పును రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావలసిన పరిస్థితి ఎందుకు వస్తోంది? ఇవాళ రూ.1,56,617కోట్లు అప్పు ప్రభుత్వ గ్యారంటీతో మన మీద బర్డెన్‌గా ఉన్నది. ఈ వాస్తవాన్ని మనం మరిచిపోవడానికి లేదు. రాష్ట్ర జనాభా 8.40 కోట్లు ఉన్నదనుకుంటే ఈ రూ.1,56,617 కోట్ల రూపాయలను డివైడ్ చేస్తే ఒక్కొక్కరి మీద తలసరి అప్పు రూ.18,645లు భారం పడుతోంది. తలసరి రాబడి, సంపద పేద ప్రజలకు వెళ్లడం లేదు కాని అప్పులు మాత్రం ఖచ్చితంగా సాధారణ ప్రజలు భరించే పరిస్థితి రావడం జరిగింది. ఇన్ని అప్పులు చేయవలసిన అవసరం ఉన్నదా? అప్పులు చేసేటట్లయితే టాక్సులు పెంచకండి. టాక్సులు పెంచినట్లయితే అప్పులు చేయకండి. రెండింటికి అవినాభావ సంబంధం ఉన్నది. ఇదీ, అదీ అంటే ప్రజలు నలిగిపోయే పరిస్థితి ఉంది.

మ. 1.00

ప్రభుత్వం చాలా కష్టపడి బడ్జెట్‌ను పాస్ చేస్తున్నారు, దానికి సంబంధించిన ఆదాయం కూడా వస్తోంది కానీ, ఇందులో pilferage మున్నగు విషయాలలో చాలా అవినీతి పెరిగిపోయే పరిస్థితి రావడం జరిగింది. గత రెండు సంవత్సరాల క్రితం వరకు ఏసిబి వారు చాలా చక్కగా రైడ్స్ చేసి, పనిచేసేవారు. కానీ, మాకు వచ్చిన సమాచారం ప్రకారం ఏసిబి వాళ్ళని రైడ్స్ తగ్గించమని ప్రభుత్వం ద్వారా ఆదేశాలు వచ్చాయని తెలుస్తోంది. ఆ రకంగా చేయడం సరైన విధానం కాదు. ఎక్కడైతే అవినీతి ఉందో, దానిని పట్టుకోవడానికి ఆ వ్యవస్థ పూర్తి స్థాయిలో పనిచేసి, అక్రమంగా ఆస్థులు సంపాదించిన వారిపైన, అవినీతిపరుల మీద దండయాత్ర చేయవలసిన అవసరం ఉంది. మనకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ ఉంది. వారు కొన్ని వేల రిపోర్టులు ప్రభుత్వానికి వ్రాయడం జరిగిందన్నారు. మేము దేని గురించైనా ఆ అధికారులను అడిగితే, తాము ప్రభుత్వానికి వ్రాశామని అంటున్నారు. మరి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోదు ? ప్రభుత్వంలో అనేక శాఖలు ఉన్నాయి, రెవెన్యూ శాఖ క్రింద ఉన్న కమర్షియల్ డిపార్టుమెంట్ వారు కొన్ని పరిశ్రమల వాళ్లు టాక్సులు కట్టకుండా, ఎగవేస్తున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. కానీ, ఇంతవరకు ప్రభుత్వం వాటి మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు?

ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ డిపార్టుమెంట్‌ను ఉంచదలచుకుంటే, వాళ్లు ఇచ్చిన నివేదికల మీద ముందుగా యాక్షన్స్ ప్రారంభించండి. లేకపోతే ఆ డిపార్టుమెంటులన్నీ మనం కంట్రోల్ చేయలేము కాబట్టి వాటన్నింటినీ పూర్తిగా తీసిపారేయండి. వాటి మీద కనుక అటువంటి కంట్రోల్ ఉన్నదనుకుంటే ఆ శాఖ ఇచ్చిన నివేదికల మీద ప్రభుత్వం చర్యలు తీసుకునేలా చేయాలి. అదేవిధంగా ఆ శాఖలు ఇచ్చినటువంటి యాక్షన్ టేకెన్ రిపోర్టును కూడా తెప్పించి, వాటన్నింటిపైనా తగిన చర్యలు తీసుకునేలా చేయాలి. అదేవిధంగా లోకాయుక్త గురించి, Lokayukta recommendations are not mandatory for implementation. అయితే, ఇంప్లిమెంట్ చేయవచ్చు, లేకపోతే మానేయవచ్చు. లోకాయుక్తకు కూడా పూర్తి స్థాయిలో హక్కులు లేవు. కాబట్టి అవినీతిని అరికట్టడానికి అందులో కూడా ఒక జడ్జిమెంట్ ఇచ్చారంటే, ఆ జీవోలు పేపర్ల వరకు మాత్రమే పరిమితమై, ఆ తరువాత చెత్తబుట్టలో పడవేయడమే తప్పు, వాటిని ఖచ్చితంగా అమలు చేసే స్టాట్యుటరీ ఆబ్లిగేషన్ ఈ రాష్ట్రప్రభుత్వానికి లేదు. ఆ లోపం కూడా ఉంది, కావున లోకాయుక్త తాలూకు రికమెండేషన్లు అమలు జరపడానికి వాటికి స్టాట్యుటరీ ప్రొవిజన్ కల్పించవలసిందిగా కోరుతున్నాను. అప్పుడు లోకాయుక్త వ్యవస్థకు న్యాయం చేసిన వారుగా ఉంటారు. ఏదైనా అవినీతిని అరికట్టడానికి మనకు ఇలాంటివన్నీ ఉన్నాయి. అంతేగాకుండా, శాఖల వారీగా విజిలెన్స్ డిపార్టుమెంట్లు, టాస్క్‌ఫోర్సు డిపార్టుమెంట్లు ఉన్నాయి. ఎవరూ పనిచేయడం లేదు, అందరూ డిపార్టుమెంట్లలోనే కూర్చుంటున్నారు, ఏదన్నా మామూళ్లు వస్తే, అందరూ తీసుకుంటున్నారు. డిపార్టుమెంటు వారితో పాటు, వీళ్లు కూడా మామూళ్లు తీసుకునే పరిస్థితి ఉంటోంది. కాబట్టి డిపార్టుమెంట్ల క్రింద అటాచ్ అయిన విభాగాలు బాగా పనిచేయడానికి మీరు తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగా కిరణ్ కుమార్ రెడ్డిగారు అధికారంలోకి వచ్చాక, నేను ఈ మధ్యనే ఆయనతో అన్నాను, వారు మంత్రి పదవి చేయకుండానే, డైరెక్టుగా ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చారు. ఈ రోజు మంత్రి పదవిలో ఉన్నటువంటి వారిని ఢక్కా ముక్కీలు తిన్న రోశయ్యగారి లాంటి వారినే బురిడీ కొట్టించే ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు ఉన్నారు. ఇక్కడ ఉన్న అధికారులు చిన్న వాళ్లు కాదు. కిరణ్ కుమార్ రెడ్డి గారిని ముందు నిలబెట్టి బ్యూరోక్రాట్స్ పరిపాలన చేస్తారా, లేక కిరణ్ కుమార్ రెడ్డి గారు పరిపాలన చేస్తారా అనేది మా అనుమానం. ఎందుకం టే, ముఖ్యమంత్రిగారు అధికారంలోని వచ్చిన వెంటనే మన రాష్ట్రంలో ఉన్నటువంటి అడ్వైజర్స్ అందరినీ రాజీనామాలు చేయమని చెప్పారు, వారందరూ రాజీనామాలు చేశారు. వాటిని ఎందుకు యాక్సెప్ట్ చేయలేదు. ఒక ముఖ్యమంత్రి విధాన నిర్ణయం తీసుకున్నప్పుడు, దానిని అమలు జరిపే బాధ్యత ఆ ముఖ్యమంత్రి మీద ఉంది. లేకపోతే ఆ విధంగా అనకూడదు. కానీ, వారందరినీ తీసేస్తున్నట్లుగా అంటే వారందరూ రాజీనామాలు సబ్‌మిట్ చేశారు. వాటికి సంబంధించి ముఖ్యమంత్రిగారు ఇంతవరకూ యాక్సెప్ట్ చేయలేదు. దానివలన ఆ అధికారులు గత మూడు నెలల నుంచి ఆఫీసులకు వెళ్ళలేదు, ఎలాగో రాజీనామా చేశాము కాబట్టి, వేరే చోటకు వెడతాము అన్నట్లుగా వారు ఉన్నారు. ఈమధ్యనే కొంతమంది ఆఫీసులకు వెళ్ళి కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటినుంచీ, వారు మా రాజీనామాలను యాక్సెప్ట్ చేయలేదు కాబట్టి మేము ఇంకా పదవిలోనే ఉన్నామని, మా జీతాలు ఇవ్వాలని, వాళ్లు జీతాలు కూడా డ్రా చేసినట్లు తెలిసింది. ఆ అధికారులు జీతాలు డ్రా చేశారు కాబట్టి, వారు అధికారంలో ఉన్నారని మేము

అనుకోవాలి. అంటే, ప్రభుత్వానికి ఒక చిత్తశుద్ధి అంటూ లేకపోతే ఎలా, అడ్వైజర్స్ ఏం ఆలోచన చేస్తున్నారు? పోనీ, వాళ్ళకంటే, మంచి వాళ్ళను పెట్టుకుంటే, వాళ్ళైనా మంచి అడ్వైజ్ చేస్తున్నారా, వారి ఆలోచనలు ఈ రాష్ట్రానికి గానీ, ముఖ్యమంత్రిగారికి గానీ ఉపయోగ పడ్డాయా? కాబట్టి ఈ వ్యవస్థ సరైనది కాదని నాకు అన్పిస్తోంది. ఎప్పుడైతే ముఖ్యమంత్రిగారు వాళ్ళందరినీ రాజీనామాలు చేయమన్నారో, దానిని ఆమోదించడానికి కూడా ఈ ప్రభుత్వం ముందుకు వస్తే, ప్రజలందరికీ కూడా నమ్మకం కలుగుతుంది, లేదంటే, in effect to Government క్రింద, మాటలకు, చేతలకు పొంతన లేని ప్రభుత్వం క్రింద ఉంటుంది.

ఈ బడ్జెట్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఏ విధమైన డబ్బును కేటాయించలేదు. ఇప్పటికే మున్సిపల్ ఎలెక్షన్సు అయిపోయాయి, కార్పొరేషన్లలో వాటి పీరియడ్లు అయిపోవడంతో అందులో కొన్ని ఖాళీ అయిపోయాయి. రేపు పంచాయతీలు, సర్పంచ్‌లు, మండలాలు, జిల్లాపరిషత్తులకు సమయం అయిపోతోంది, వీటన్నింటికి కూడా ఎన్నికలు జరిపించవలసిన అవసరం ఉంది, దీనికి ప్రొవిజన్ కల్పించలేదు. కాబట్టి వీటన్నింటికి సంబంధించి ఒక స్పెషల్ ఆఫీసరును నియమించడం జరిగింది. కావున ప్రజాస్వామ్య పరిపాలన రావాలంటే, ఖచ్చితంగా ఎన్నికలు జరపవలసిన అవసరం ఉంది. బడ్జెట్‌లో ఎన్నికలకు సంబంధించి ఎందుకు ప్రొవిజన్ కల్పించలేదు. వీటికి సంబంధించి కేటాయింపులు ఎందుకు జరపలేదో, ఈ సంవత్సరం కూడా ఎన్నికలు జరిపించడానికి రాష్ట్రప్రభుత్వం సుముఖంగా లేదు అనే సిగ్నల్‌ను రాష్ట్ర ప్రజలకు ఇచ్చారు. దానిని మంత్రిగారు క్లారిఫై చేయవలసిన అవసరం ఉంది. మంత్రిగారు సమాధానం చెప్పేలోగా రెవెన్యూ మినిస్టరు గారు మేము చెప్పిన మాటలను వింటారని ఆశిస్తున్నాను.

కమర్షియల్ టాక్సు డిపార్టుమెంటు, ఎక్సైజ్ డిపార్టుమెంట్ రెండూ రాబడి వచ్చే శాఖలే. ఇందులో కమర్షియల్ టాక్సు డిపార్టుమెంట్‌ను కనుక చూసినట్లయితే, వందల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. కోర్టుకు వెళ్ళిన వారు, కోర్టు కొట్టేసినా, తిరిగి వాళ్ళ మీద చర్యలు తీసుకోకుండా ఉన్నటువంటి కేసులు చాలా ఉన్నాయి. ఇందులో కొన్ని వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి బకాయిలు ఉన్నాయి. ఈ మధ్యనే మేము పత్రికలలో కూడా చూడడం జరిగింది...

శ్రీ పాలడుగు వెంకట్రావు : రూ.9,000 కోట్లు.

శ్రీ దాడి వీరభద్ర రావు : ఇప్పుడే వెంకట్రావు గారు అంకె చెప్పారు, ఈ మధ్యలో కమర్షియల్ టాక్సెసుకు సంబంధించి ఒన్ టైం సెటిల్ మెంట్ క్రింద బకాయిలు ఉన్న వాటికి సంబంధించి, కొంత సొమ్మును నెగోషియేట్ చేసి, ఇంత ఇవ్వండని, మీకు సెటిల్‌మెంట్ చేస్తామనే పద్ధతిలో చర్యలు తీసుకుంటున్నామని ప్రకటన రావడం జరిగింది. ఇది మంచిపద్ధతి కాదని నా అభిప్రాయం. రాబడుల కోసం ఇంత ఇదిగా ప్రజలనే బాదుతున్నారే? ఆల్‌రెడీ ఎంజాయ్ చేస్తున్న కాపిటలిస్టులు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి వాళ్లకు ఎందుకు ఎగ్జమ్షన్ ఇవ్వాలి మనం. ఇవ్వవలసిన అవసరం ఎందుకు వచ్చింది? The tax has already been collected from the consumer వాళ్ళ దగ్గర నుంచి టాక్సు వసూలు చేసి, ప్రభుత్వానికి కట్టకుండా, వాళ్ళ

దగ్గర పెట్టుకుని, ప్రభుత్వానికి జమ చేయాలి. కానీ, వాళ్లు జమ చేయకుండా, కన్స్యూమర్ల దగ్గర నుంచి వాళ్లు కలెక్ట్ చేసి, ఆ సొమ్మును తినేసి, దానిని రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించకుండా ఉన్నటువంటి కేసులు. వీరిని క్షమించవలసిన పరిస్థితి లేదు. యాక్టులో ఇంట్రెస్ట్ ప్రొవిజన్ కూడా ఉంది. వడ్డీ సహితంగా వారి వద్ద వసూలు చేసి, తగిన చర్యలు తీసుకోండి. రికవరీకి ఆర్.ఆర్. యాక్టు అన్నారు, దానిని ఎంతమంది ఉపయోగిస్తున్నారు. వీటికి సంబంధించి రెవ్యూ చేసి, ఆర్.ఆర్. యాక్టును ప్రవేశపెట్టి, వారందరి దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసే విధానాన్ని చూపించకపోతే, చాలా కష్టం. ఎందుకంటే, ఇన్ని వేల కోట్ల రూపాయలు పోయేటటువంటి పరిస్థితి రావడం జరుగుతోంది.

పెట్రోలు, డీజిలుకు సంబంధించి ఇప్పటివరకూ సుమారు 19 సార్లు ధరలను పెంచడం జరిగింది. ఇందులో కేంద్ర ప్రభుత్వ విధానాల గురించి నేను మాట్లాడడం లేదు, రాష్ట్ర ప్రభుత్వం కూడా వీటికి సంబంధించిన వాట్‌ను కూడా తగ్గిస్తే బాగుంటుందేమోనన్న సలహాలు సూచనలను మేము ఇవ్వడం జరిగింది, అదే రీతిలో డీజిల్‌ను, పెట్రోలు మీద తగ్గిస్తారేమోనని ఆశించాము, కానీ అటువంటిది జరగలేదు. అవి పెరగడం వలన మొత్తం సామాన్య ప్రజల కుటుంబ ఖర్చులు అన్నీ పెరిగిపోయే పరిస్థితి వచ్చింది. ఇకపోతే, మద్యాన్ని పూర్తిస్థాయిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌కం సోర్స్ క్రింద పెట్టుకోవడం జరిగింది. అదే విధంగా రూ.9,014 కోట్లు ఆదాయం వస్తుందన్నారు, అమ్మకం పన్నుతో కలిపినట్లయితే, దాదాపు రూ.18,000 కోట్లు రావడం జరిగింది, వీటికి సంబంధించి యాక్చ్యువల్ ఫిగర్ మంత్రిగారే చెప్పవలసి ఉంది. తరువాత వీటిని బట్టి చూసినట్లయితే, మద్యం అమ్మకాలు, సుమారు రూ.50,000 కోట్లు దాకా వచ్చే పరిస్థితి ఉంది. వీటిని ఏ మాత్రం ఒక పద్ధతిలో నడిపే పరిస్థితి లేదు. లైసెన్సులు లేని బెల్టు షాపులు ఇంకా సుమారుగా లక్ష వరకు ఉన్నాయి. అదేవిధంగా ఎం.ఆర్.పి రేట్లు ముద్రిస్తున్నారు తప్ప, దానిని ఎవరూ ఇంప్లిమెంట్ చేయలేదు. కనీసం ఆ షాపుల ముందు ఒక చిన్న బోర్డు అయినా పెట్టించమని అడిగాము.

ము.1.10

చిన్న కిరాణా కొట్టు దగ్గర చక్కెర ఇంత, మినపప్పు ఇంత , పెసరపప్పు ఇంత అని రేట్ల తాలూకు బోర్డు పెడుతున్నారు. బోర్డు పెట్టకపోతే వాళ్ల మీద యాక్షన్ తీసుకుంటామంటున్నారు. వైన్ షాపుల ముందు రేట్లు పెట్టక పోవడం వలన ప్రజల్లో అనుమానం వచ్చే పరిస్థితి ఉంది. ఖచ్చితంగా రేట్ల తాలూకు బోర్డులు పెట్టాలి. ఎందుకంటే నిర్ణయించిన రేట్ల కంటే చాలా ఎక్కువ వసూలు చేస్తున్నారు. పైగా మేము ఆక్షన్‌లో ఎక్కువకు పాడుకున్నాం కాబట్టి ఎక్కువ రేట్లు వసూలు చేస్తున్నాం అని చెబుతున్నారు. ఇందులో పార్టీలతో సంబంధం లేదు. ఏ పార్టీ వాళ్లైనా ఇదే పరిస్థితి. డబ్బు సంపాదనే ధ్యేయంగా పెట్టుకుని ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారు. కాబట్టి దాని మీద చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

రూల్స్ ప్రకారం షాపులను నడిపే విధంగా దయచేసి చర్యలు తీసుకోండి. చట్టాలున్నాయి. కానీ చట్టాన్ని అధిగమిస్తున్నారు. ఎక్సైజ్ డిపార్ట్‌మెంటుకు నెలవారీగా ఎంతెంత మామూళ్లు చెల్లిస్తున్నారో నేను గత సెషన్‌లో రేట్లతో సహా చెప్పాను. ఎక్సైజ్ శాఖలో విజిలెన్స్ డిపార్ట్‌మెంటు ఉంది. టాస్క్‌ఫోర్స్ కూడా ఉంది. వాళ్లు కూడా

మామూళ్లు వసూలు చేస్తున్నారు. టాస్క్‌ఫోర్స్ వాళ్లు కూడా ఎక్కడా రైడ్ చేయడం లేదు. వాళ్లు కూడా మామూళ్లు తీసుకుంటున్నారు. ఎక్సైజ్ డిపార్ట్‌మెంటు వాళ్లకు డబ్బులిస్తున్నారు కాబట్టి మాకు కూడా డబ్బులివ్వాలి లేదంటే మేము షాపులకు వస్తాం అని చెబుతున్నారు. అందువలన మామూళ్లన్నీ వీళ్లకీ, వాళ్లకీ కలిపి ఇస్తున్నారు. వైన్ షాపుల్లో మద్యం లూజ్‌గా అమ్ముతున్నారు. బార్లలో పబ్బులు నిర్వహిస్తున్నారు. పబ్బులకు లైసెన్స్ లేదు. కానీ బార్లన్నీ పబ్బుల క్రింద డిక్లేర్ చేశారు. ప్రభుత్వం అసలు ఉందా, లేదా? ప్రభుత్వం అవినీతిని ఆపే ప్రయత్నం ఏమన్నా చేస్తున్నదా? కనీసం మంత్రులైనా దీని మీద రెవ్యూ చేస్తే బాగుంటుంది.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : కొన్ని చోట్ల గొప్ప తగ్గింపు ధరలు అని కూడా రాస్తున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, నేను ఎక్కడో చూశాను. ఈ రాష్ట్ర ప్రజలు 60 లక్షల టన్నుల బియ్యం వాడుతున్నారు. 30 లక్షల లీటర్ల మద్యం త్రాగుతున్నారు. అంటే దాదాపు 2 కోట్ల ప్రజలు మద్యం త్రాగుతున్నారు. అంటే మహిళలు పోను మిగతా వాళ్లలో 50 శాతం మంది మద్యం త్రాగుతున్నారు. రాష్ట్రం మొత్తం మీద బియ్యం కొనుగోళ్ల మీద రూ.12 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు. కానీ మద్యం కొనుగోలుకు రూ.25 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు. అంటే రాష్ట్ర ప్రజలు బియ్యం కొనుక్కోవడానికి ఎంత ఖర్చు పెడుతున్నారో దానికి రెట్టింపు మద్యంకు ఖర్చు పెడుతున్నారు. ఇది జీవన పరిస్థితి. కాబట్టి అసలు ఈ రాష్ట్రం ఎక్కడకు పోతున్నది, ప్రజలు ఎక్కడకు పోతున్నారు, ఎటువంటి సంస్కృతికి మనం ప్రోత్సాహం ఇస్తున్నాం? కేవలం మన బడ్జెట్, మన డబ్బు కోసం మనం చూసుకున్నట్లైతే వ్యవస్థ నాశనమై పోయే పరిస్థితి రావడం జరుగుతుంది. రోశయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే దీన్ని ఒక కొలిక్కి తీసుకు వస్తారని మేము ఆశించాం. వారిని చాలా సార్లు ఇబ్బంది పెట్టాం. అర్థరాత్రి దాకా సభలో పట్టుకున్నాం. ఆరోజు రోశయ్య గారు కదల్లేదు, మెదల్లేదు.

శ్రీమతి సి.హెచ్.గంగా భవాని( పశ్చిమ గోదావరి ) : మద్యపాన నిషేధాన్ని ఎత్తి వేసింది మీ ప్రభుత్వమే కదా, ఇప్పుడు ఇట్లా ఎందుకు మాట్లాడుతున్నారు?

శ్రీ దాడి వీరభద్రరావు : మీరు తిరిగి నిషేధం పెట్టవచ్చు కదా? ఈ బడ్జెట్‌లో ఎప్పుడూ లేని ఖర్చు మేము ఈరోజు చూస్తున్నాం. గత 50 సంవత్సరాల్లో ఏ బడ్జెట్‌లోనూ ఇది లేదు. ఒక వినూత్న కార్యక్రమం అభివృద్ధి, సంక్షేమం అనే జంట లక్ష్యాలతో ముఖ్యమంత్రి గారి వద్ద ఉండేలా ప్రత్యేక నిధి క్రింద రూ.400 కోట్లు కేటాయించారు. ఇటువంటి హెడ్ ఎక్కడా లేదు. డిఫరెంట్ హెడ్స్ ఉన్నాయి తప్ప ముఖ్యమంత్రి గారికో ప్రత్యేక హెడ్ అని ఈరోజు క్రియేట్ చేశారు. ఇది మంచి సాంప్రదాయమా? డిపార్ట్‌మెంట్స్‌కి డబ్బు ఇవ్వాలి కానీ ముఖ్యమంత్రి గారికి రూ.400 కోట్ల డబ్బు ఇవ్వడమేమిటి? దీన్ని మేము వ్యతిరేకిస్తున్నాం. ఇది సరియైన విధానం కాదు. ఇది బ్యాడ్ ప్రెసిడెంట్ ఇంట్రడ్యూస్ అవుతుందని నా భయం. ఈరోజు ఇనిషియల్ స్టేజ్ కాబట్టి రూ.400 కోట్లు అన్నారు. దీన్ని ఒప్పుకుంటే తరువాత ముఖ్యమంత్రి గారి దగ్గర రూ.5 వేల కోట్లు అంటారు. ముఖ్యమంత్రి గారు తలచుకుంటే పని చేయించవచ్చు కదా? డిపార్ట్‌మెంట్స్ దగ్గర డబ్బు ఉన్నా ముఖ్యమంత్రి

గారు చెబితే పని జరగదా? ఆయన దగ్గర ఒక హెడ్ పెట్టుకుని డబ్బు పెట్టుకోవలసిన అవసరం లేదు. కాబట్టి ఇది సరియైన విధానం కాదని నా అభిప్రాయం.

మైనింగ్ సిస్టమ్‌లో చాలా డబ్బు సంపాదించవచ్చని నేను ఇందాకే చెప్పాను. ఇందులో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. బయ్యారం విషయంలో గానీ వంతాడ విషయంలో గానీ ఓబులాపురం గానీ, బ్రాహ్మణీ స్టీల్స్ విషయంలో గానీ, బాక్సైట్ విషయంలో గానీ, డీబీర్స్ విషయంలో గానీ ఇక్కడ నల్లమల అడవుల్లో చెంచులందర్నీ తరిమేస్తున్నారు. వజ్రాలు వెతుకుతున్నామని వాళ్లు చెబుతున్నారు. వంతాడకు లైసెన్స్ క్యాన్సిల్ చేయమని జిల్లా కలెక్టర్ గారే ప్రభుత్వానికి లెటర్ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకూ లైసెన్స్ క్యాన్సిల్ చేసే పరిస్థితి కనబడలేదు. బ్రహ్మణి స్టీల్స్ ఉంది. వాళ్లు పూర్తి చేయలేక పోయారు. రాజశేఖర్ రెడ్డి గారు హామీ ఇచ్చారు. వాళ్లు పెద్ద పెద్ద ప్రకటనలు ఇచ్చారు. మొత్తం నిద్రపోయే పరిస్థితి ఉంది. ఆ ల్యాండ్‌ను తిరిగి రాష్ట్ర ప్రభుత్వం వాపసు తీసుకోవాలి కదా? ఎందుకు వాపసు తీసుకోవడం లేదు? పైగా అతను ఇంకొకరికి అమ్మే ప్రయత్నం చేస్తున్నాడు. ఒకరికి ఎలాట్‌మెంటు చేసిన తరువాత చేస్తే అతను చేయాలి, లేకపోతే ప్రభుత్వం తిరిగి వాపసు తీసుకోవాలి. తిరిగి మీరు ఇంకెవరికన్నా ఇవ్వండి. అంతే తప్ప ఎవరికో ల్యాండ్ ఇస్తే వాళ్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి వాళ్లు మనం ఇచ్చిన భూమిని లాభాలకు అమ్ముకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తున్నది. అది చాలా డేంజరస్ సిట్యుయేషన్. ప్రేక్షక పాత్ర వహించడమనేది సరియైన విధానం కాదు. ఈ మధ్య సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ కూడా అదే అన్నారు. ప్రభుత్వాలు ఎప్పుడు కూడా ప్రేక్షక పాత్ర వహించకూడదు, వాళ్లు యాక్టివ్‌గా ఉండాలి, పనిచేయాలని ఆయన కూడా చెప్పారు. కాబట్టి ఏవైతే ప్రభుత్వ భూములు మనం ఇచ్చామో వినియోగంలోకి రాని భూములన్నింటినీ కూడా రద్దు చేసి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. వాళ్లకు నోటీస్ ఇచ్చామంటున్నారు కానీ దానికి పూర్తి స్థాయిలో న్యాయం చేయడం లేదు.

విద్యుత్ విషయంలో సుమారుగా రూ.10 వేల కోట్లు ఈ నాలుగు సంవత్సరాల్లో అప్పులు చేసి విద్యుత్ సంస్థలు పవర్‌ను కొనుగోలు చేశాయి. రూ. 10 వేల కోట్లు అప్పు చేయడం వలన రూ.700 కోట్లు ప్రతి సంవత్సరం వడ్డీ క్రింద చెల్లిస్తున్నారు. వాళ్లకు సహాయం చేసే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదు. డిస్కమ్‌కు చెల్లించ వలసిన బకాయిలు రూ.10 వేల కోట్లున్నాయి. ఏపీ జెన్‌కో వారు రూ.86 వేల కోట్లతో 16000 మెగావాట్ల సామర్థ్యంతో కొన్ని పవర్ ప్రాజెక్ట్‌ని మొదలు పెట్టడానికి ప్రతిపాదన చేశారు. దానికి కేపిటల్ ఇన్వెస్ట్‌మెంటుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి కొంత కావాలని అడిగితే, ఈరోజు వరకూ రాష్ట్ర ప్రభుత్వం వాళ్లకు ఇవ్వలేదు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా కేటాయిస్తే బాగుండేది. ఇది కూడా కేటాయించలేదు. ప్రభుత్వ రంగంలో కూడా విద్యుత్ సంస్థలు పెడతామని జెన్‌కో వారు ముందుకు వచ్చినప్పుడు తప్పనిసరిగా వారికి కొంత ఆర్థిక సహాయం చేస్తే బాగుంటుందని సూచన చేయడం జరుగుతున్నది. అదే విధంగా ఎమ్ఒయుల్లో మార్పులు జరుగుతున్నాయి. గతంలో ఎమ్ఒయులు ఇచ్చారు. మేము ప్రొడ్యూస్ చేసిన విద్యుత్‌ను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ఫిక్స్‌డ్ రేటుతో అమ్ముతామని చెప్పడం జరిగింది. ఆ ఎమ్ఒయులను రద్దు చేస్తున్నారు, అమెండ్ చేస్తున్నారు, ఆ విధంగా చేసి 25 శాతం ప్రభుత్వానికి ఇచ్చేలాగా, 75 శాతం వాళ్లు ప్రైవేట్‌కు నేరుగా అమ్ముకునే లాగా చేస్తే కొన్ని లక్షల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడుతున్నది.

విద్యుత్‌ను తక్కువ ధరకు ఇవ్వడానికి వాళ్లు ఒప్పుకున్నారు. అట్లా ఒప్పుకున్న తరువాత దాని ప్రకారం మనం కొనుక్కుంటే మనకు సేఫిటీ. వాళ్ల దగ్గర 25 శాతం మాత్రమే మనకు ఇచ్చే పరిస్థితి ఉంటే మిగిలిన 75 శాతం మనకు రాకపోతే ఆ 75 శాతం బయట ఎక్కువ రేటుకు మనం కొనే పరిస్థితి ఏర్పడుతుంది. It amounts to lakhs of crores. తక్కువ డబ్బు కాదు. కాబట్టి అటువంటి ఎమ్ఒయులను దయచేసి మార్పు చేయడానికి ముందుకు రాకూడదని నేను డిమాండ్ చేస్తున్నాను. పాత ఎమ్ఒయులు ఏవైతే ఉన్నాయో ఆ ఎమ్ఒయు ల ప్రకారమే పవర్ ప్రాజెక్టులను కంటిన్యూ చేయాలి. అంతే తప్ప వాటిని మార్పు చేసే పరిస్థితి ఉండకూడదు.

జలయజ్ఞం విషయానికొస్తే ఇది పూర్తి కావడానికి రూ.2 లక్షల కోట్లు ఉంటే గానీ పూర్తి అయ్యే పరిస్థితి లేదు. అందుచేత ఇది ఎన్ని సంవత్సరాలకు పూర్తి అవుతుందో తెలియని పరిస్థితి. తీసిన కాలువలుపూడుకు పోయే పరిస్దితి రావడం కూడా జరుగుతోంది. ఇంత వరకూ రూ.58 వేల కోట్లు ఖర్చు పెట్టాం.

1.20 PM

అందుచేత కొంత ప్రయారిటీస్ ఇచ్చేశారు కాబట్టి, ఆ ప్రయారిటీల ప్రకారమైనా చేయాలి. కృష్ణ, మహారాష్ట్ర, కృష్ణా నదీ జలాలు, గోదావరి నదీ జలాలు ఏవైతే ఉన్నాయో, ఆ జలాల తాలుకు వివాదాలలో మనం విజయం సాధించలేకపోయాము. బ్రిజేష్ కుమార్ రిపోర్ట్ ఏదైతే ఉందో, అది మనకు అనుకూలంగా రాలేదు. అందుచేత జలయజ్ఞంలో పెట్టిన పెట్టుబడంతా వ్యర్థమైపోయే పరిస్థితి వస్తోంది. ప్రాజెక్టులు కట్టినా కూడా నీళ్లు రావనే పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. కాబట్టి వాటిని సేవ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అదేవిధంగా వ్యవసాయానికి గత సంవత్సరంలో రూ.3,028 కోట్లు మంజూరు చేశారు. కానీ ఈ సంవత్సరం కేవలం రూ.2,606 కోట్లు మాత్రమే కేటాయించారు. సుమారుగా రూ.500 కోట్లు తగ్గించారు. వ్యవసాయం మాకు ప్రధానమైన అంశం – రైతే మాకు రాజు అని చెప్పి ఓట్లు సంపాదించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఈరోజున ఇంత తక్కువ బడ్జెట్‌ను వ్యవసాయ రంగానికి కేటాయించడమనేది, అది రైతును మోసగించేటటువంటి ప్రక్రియ, అందుచేత వడ్డీ మాఫీకి సంబంధించి ఇందాక డిస్కషన్ కూడా వచ్చింది. రూ.350 కోట్లను వడ్డీ మాఫీకి చెల్లించాలి.

అలాగే, 20 లక్షల టన్నుల తడిసిన ధాన్యం బయట ఉండిపోయింది దానిని కొనుగోలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలి. 25 వేల టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. స్వామినాథన్ కమీషన్ రిపోర్టు అమలు చేయడానికి తగిన శ్రద్ధ తీసుకోవాలి. రైతుల దగ్గర నుంచి మార్కెట్ శాఖ ద్వారా సెస్‌ల రూపంలో రూ.500 కోట్లు వసూలవుతుంది. కాబట్టి, రైతుల దగ్గర నుంచి ప్రభుత్వం వసూలు చేసేది ఎక్కువగా ఉంది, రైతులకు ఇచ్చేది తక్కువై పోయే పరిస్థితి రావడం జరుగుతుంది. అదేవిధంగా, రైతులకు పావలా వడ్డీ రుణాలు రూ.850 కోట్లు చెల్లించాలి. దానిని కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. రాయితీ విషయంలో ఇంతవరకు రూ.150 కోట్లను మంజూరు చేశారు. మిగిలిన రూ.850 కోట్లను కూడా విడుదల చేయడానికి తగిన సప్లిమెంటరీలను బడ్జెట్‌లో పెట్టాల్సిందిగా కోరుతున్నాను. అదేవిధంగా, మహిళలకు

సంబంధించిన పావలా వడ్డీ రుణాలలో కూడా రాయితీ ప్రకారంగా రూ.2,250 కోట్లను చెల్లించాలి. కానీ, వెయ్యి కోట్లే ఇప్పటివరకు చెల్లించారు. ఇప్పుడు బ్యాలెన్స్ రూ.1,250 కోట్లను మనం చెల్లించాల్సిన అవసరం ఉంది. దానికి సంబంధించిన ప్రొవిజన్స్ ఈ బడ్జెట్‌లో కనిపించడం లేదు. మహిళలకు పావలా వడ్డీ క్రింద చెల్లించాల్సిన క్యాలుక్యులేషన్ మొత్తం రూ.1,250 కోట్లు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం సైలెంట్ అయిపోయింది. రూ.1250 కోట్లు చెల్లించడానికి తగిన ప్రొవిజన్లను రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని కోరుతున్నాం. చేనేత కార్మికులకు సంబంధించిన రుణాల మాఫీ గురించి మొన్న ముఖ్యమంత్రి గారు చెప్పారు. కేవలం రూ.109 కోట్లు మాత్రమే విడుదల చేశారు. రుణాల మాఫీకి గత బడ్జెట్‌లో రూ.312 కోట్లను కేటాయించారు. అంతకుముందు బడ్జెట్‌లో కూడా కేటాయింపులు చేశారు. కానీ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. కనీసం ఇప్పుడైనా సరే మిగిలినటువంటి బ్యాలెన్సులను చెల్లించి, చేనేత కార్మికులకు సహాయం చేయాలి. వారి రుణాల మాఫీ చేయించడానికి కృషి చేయాలని కోరుతున్నాను. ఎస్సీ, ఎస్టీల ఉప ప్రణాళికకు సంబంధించిన నిధులన్ని దారిమళ్లి పోతున్నాయి. ఏన్నోసార్లు చెబుతున్నాం, ఎన్ని సార్లు చెప్పినప్పటికీ కూడా ఆ విధానం మారడం లేదు. దళితులకు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు దారి మళ్లించకుండా పూర్తి స్థాయిలో వారికే ఖర్చు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం.

తరువాత ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన అసైన్‌మెంటు భూముల గురించి వెలుగు కార్యక్రమం ద్వారా డిపార్ట్‌మెంటు వారు ఒక సర్వే నిర్వహించారు. ఆ సర్వేలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన అసైన్‌మెంటు భూములన్నీ కూడా ధనికుల చేతుల్లోకి మారి పోయాయి. క్షేత్ర స్థాయికి వెళితే, పట్టా మీద ఎస్సీ ఎస్టీల పేర్లు ఉంటాయి కానీ అనుభవించేది మాత్రం అక్కడ ఉండే ఒక సామంతరాజు లేక ధనికుడు. కాబట్టి, వెలుగు కార్యక్రమంపై డిపార్ట్‌మెంటు వారు సర్వే చేసి, రూరల్ డిపార్ట్‌మెంటుకు ఒక రిపోర్టునిచ్చింది. ఆ రిపోర్టును తెప్పించుకొని ఎక్కడెక్కడ ఆ విధంగా ఉన్నారో సర్వే చేయాలి. రెవెన్యూశాఖ మంత్రిగారు దాని మీరు సర్వే చేయించాలి. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ఏవైతే అసైన్‌మెంటు భూములను వెలుగు కార్యక్రమం ద్వారా ఇచ్చిందో, వాటిలో 60 శాతం భూములు వారి చేతుల్లో లేవని డిపార్ట్‌మెంటు వారు సర్వే చేసి రూరల్ డిపార్ట్‌మెంటు వారికి ఒక రిపోర్టును సమర్పించారు. ఆ రిపోర్టును మీరు (రెవెన్యూ డిపార్ట్‌మెంటు వారు) తెప్పించుకొని, Revenue Department is more competent. మీరు ఎమ్మార్వోలచేత వెరిఫికేషన్ చేయించి, ఆ విధంగా ఏవైతే ఎస్సీ, ఎస్టీల చేతిలో లేకుండా వేరే విధమైన అమ్మకాలు, లీజుకివ్వడం లేదా, దౌర్జన్యంగా అక్కడున్న వారు లాక్కోవడం వంటివన్నీ కూడా జరిగిన చోట వారి నుండి తొలగించి, తిరిగి ఎస్సీ, ఎస్టీలకు ఆ భూములను అందజేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. అదేవిధంగా, బీసీలకు సంబంధించిన అనేక రకాలైన ఫెడరేషన్లను పెట్టారు. రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర, సగర, ఉప్పర, పూసర, శాలివాహన ఇలా తొమ్మిది పేర్లతో ఫెడరేషన్లను ఏర్పాటు చేశారు. ఏ ఫెడరేషన్‌కు కూడా నిధుల కేటాయింపు లేదు. ఇంత పావర్టీ ఎక్కడ నుంచి వచ్చింది? ప్రజల తాలూకు పేదరికం గురించి మాట్లాడుకోవాల్సిన మనం, ప్రభుత్వం తాలూకు పేదరికం గురించి మాట్లాడుకునే పరిస్థితి రావడమనేది దురదృష్టకరమైన విషయం. అలాగే, ఫీజు రియంబర్స్‌మెంటు విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా పూర్తి స్థాయిలో అమలు జరపాలి. ఏ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఫీజు రియంబర్స్‌మెంటును ఆ ఆర్థిక సంవత్సరంలోనే రియంబర్స్ చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం.

ఎందుకంటే, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పోరేషన్లకు  సంబంధించిన ఆస్తులను తాకట్టు పెడతామన్నారు.   It is a shame to the Government.  ఇంతకంటే అవమానం మరొకటి లేదు.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : ఎవరన్నారు?

శ్రీ దాడి వీరభద్రరావు : మీరే అన్నారు.  కాదని చెప్పండి.  లెటర్స్ చూపించారు, బ్యాంకులకు వెళ్లారు. బ్యాంకుల వాళ్లు రాసిన ఉత్తరాలున్నాయి, ప్రెస్ వాళ్లు చూపించారు.  అప్పుడు బ్యాంకు వాళ్లు ఏమన్నారంటే, ఎస్సీ, ఎస్టీ, బీసీల తాలూకు లబ్ధిదారులు కార్పోరేషన్ల నుండి ఋణాలను తీసుకున్న వారి పేర్లను కూడా మాకు ఇవ్వండి.  రేపు ఒక వేళ గవర్నమెంటు గనుక డబ్బివ్వకపోతే, ఆ లబ్ధిదారుల దగ్గర నుంచి మేము వసూలు చేస్తామని వాళ్లు కూడా చెప్పడమనేది జరిగింది. కాబట్టి, కాటగారికల్‌గా ఆ ప్రతిపాదనలను మీరు విరమించుకోవాలి.  ప్రభుత్వ ఆస్తులను అమ్మి, బ్రతకాలని – అమలు జరపడమనేది సరైన విధానం కాదు. ఇదివరకు ఖాళీ భూములను అమ్మేశారు. ఇప్పుడు ఖాళీ భూములను ఎవరూ కొనడం లేదని, అస్తులను, రేపు ఇంకా చాలకపోతే సెక్రటేరియట్‌ను అమ్మేసి, ఇంకా చాలకపోతే మనమేదో చెట్టుక్రింద కూర్చొని సభ జరుపుకోవచ్చని, కౌన్సిల్, అసెంబ్లీ బిల్డింగులను కూడా అమ్మేసే పరిస్థితులు వస్తే..  ఏమి ప్రభుత్వం సార్ ఇది. అందుచేత, ప్రభుత్వ ఆస్తుల్ని రక్షించాల్సిందిగా కోరుతున్నాం. రక్షించడానికి చేతగాకపోతే తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ఆర్కియాలజీ డిపార్ట్‌మెంటుకి ఇచ్చేశారు కదా! అలాగే ఇవన్నింటినీ కూడా కేంద్ర ప్రభుత్వం తాలూకు ఆర్కియాలజీ డిపార్టుమెంటుకి ఇచ్చేయండి.  మరలా రాష్ట్ర ప్రభుత్వం తాలూకు ఆర్కియాలజీ డిపార్ట్‌మెంటుకు కాదండీ. ఈ రాష్ట్రానికి సంబంధించిన ఆస్తులన్నింటినీ మీరు రక్షించలేని పరిస్థితుల్లో ఉన్నారు కాబట్టి, ఈ మొత్తం ఆస్తులను తీసుకువెళ్లి ఆర్కియాలజీ  డిపార్ట్‌మెంటుకి ఇవ్వండి.  కనీసం బయట నుంచైనా చూసుకొని దండం పెట్టుకొని వెళ్లిపోతాం.

అలాగే,  ఎమ్మార్ ప్రాపర్టీస్, రహేజా ప్రాపర్టీస్, ఏపీఐఐసీలో అనేక రకాలైన డీలింగ్స్‌తో, సంస్థకు అనేక వేల యకరాల భూములిచ్చారు.  హౌసింగ్, హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ, విశాఖపట్నం అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకి కూడా భూములనిచ్చారు. ఈ భూములన్నింటినీ ఏ రకంగా అలాట్ చేశారు.  ఆ భూములు వినియోగంలో ఉన్నాయా? పాత అగ్రిమెంట్ల ప్రకారంగా ఆ భూములను వినియోగంలోకి తెస్తున్నారా? ఎమ్మార్ ప్రాపర్టీలకు చెందిన వాళ్ల మీద క్రిమినల్ చర్యలను ఎందుకు తీసుకోలేదని హైకోర్టు మిమ్మల్ని అడిగింది.  చర్యలెందుకు తీసుకోలేదండీ? హైకోర్టు సుప్రీంకోర్టు వారు strictures పాస్ చేసినా, లెక్కచేయనంత గొప్ప ప్రభుత్వమండీ ఈ రాష్ట్ర ప్రభుత్వం.  కోర్టులకే మీరు భయపడటం లేదు.  సుప్రీంకోర్టు తీర్పు ఎంత? ఇస్తే ఇచ్చుకోనియండిలే .. దానినెవడు అమలు పరుస్తాడని అనుకునేటువంటి పరిస్థితికి రావడం జరుగుతున్నది.

(కం)

మ.1.30

ధరల నియంత్రణకు ఈ రోజు వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ధరలు తగ్గించకపోతే మధ్య తరగతి, సామాన్య ప్రజలు బ్రతకలేనటువంటి పరిస్థితి ఉంది. దానిమీద స్పెషల్ ఎఫర్ట్ చేయాల్సిన పరిస్థితి ఉంది. రచ్చబండ కార్యక్రమంలో 32000 దరఖాస్తులు హౌసింగ్, రేషన్, పెన్షన్ కోసం రావడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరికి అన్నీ ఇస్తామంటున్నారు. అన్ని ఇవ్వడానికి డబ్బు ఎక్కడ ఉంది? ఉన్న స్కీములు నడపడానికే మీకు డబ్బు లేదు. కొత్తగా ఇచ్చేటటువంటి వాటికి మీరు అమలుజరుపుతారనే నమ్మకం ప్రజలకు ఏం వస్తుంది? బడ్జెట్ ప్రకారంగా ఖర్చుచేసేలా చూసుకుని అదనంగా ఎంత కావాలో చూసుకోవాలి కానీ ఊరికే శ్యాంక్షన్‌లు ఇచ్చేయడం, జి.వోలు ఇచ్చేయడం, కార్డులు ఇచ్చేయడం వాళ్ళకు బియ్యం ఇవ్వకపోవడం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చేటటువంటి కిరోసిన్‌లో కూడా కోతలు విధించి, అర లీటరు కిరోసిన్ ఇస్తున్నారు. ఇదేం సరిపోతుంది.

వైద్య, ఆరోగ్య రంగాల విషయానికి వస్తే తగినటువంటి నిధులు మీరు మంజూరు చేసి ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలి. నేషనల్ హెల్త్ మిషన్ నుండి వచ్చేటటువంటి నిధులను కూడా ఖర్చు పెట్టకుండా మిగిలిపోయే పరిస్థితి ఉంది. వచ్చినటువంటి నిధులను ఖర్చు పెట్టకపోవడం చాలా ద్రోహం. వచ్చిన కేంద్ర ప్రభుత్వ నిధులను ఖర్చు పెట్టడానికి తగిన ప్రయత్నం చేస్తూ అదే విధంగా ఎం. ఎల్ ఏలు, ఎక్స్ ఎం. ఎల్. ఏలు, ఎం. ఎల్. సిలు, ఎక్స్ ఎం. ఎల్. సిలకు రీయంబర్స్‌మెంట్ సిస్టమ్ ఉంది. సాధారణ యం.యల్. ఏ కూడా రిటైర్ అయ్యాక వాళ్ళకు మెడికల్ ట్రీట్‌మెంట్ కోసం ముందు సొంతంగా డబ్బు పెట్టుకోవాల్సి వస్తోంది. రీయంబర్స్‌మెంట్ కోసం ఆరు నెలలు, ఏడు నెలలు తిరిగినా. ఆ డబ్బు రానటువంటి పరిస్థితి ఉంది. ఆరోగ్యం బాగలేకపోయినా వాళ్ళు ఆసుపత్రులలో జాయిన్ కాలేని పరిస్థితి ఉంది. లాస్ట్‌టైం కీ.శే వై.యస్ రాజశేఖర్ రెడ్డి గారికి, శ్రీ రోశయ్య గారికి కూడా చెప్పాము. ప్రజంట్ యం. యల్. ఏలు, యం. యల్. సిలు, ఎక్స్ యం.యల్.ఏలు, యం. యల్. సిలు రీయింబర్స్‌మెంట్ కోసం తిరగకుండా, డబ్బు చెల్లించాల్సిన అవసరం లేకుండా ఆరోగ్య శ్రీలో ఏ రకమైన సిస్టమ్ పెట్టారో అటువంటి సిస్టమ్‌ను కానీ, హెల్త్ కార్డును కానీ ప్రవేశ పెట్టి వారు నేరుగా ఆసుపత్రికి వెళ్ళి వైద్యం చేయించుకునేలా ఏర్పాట్లు చేస్తే బాగుంటుందని కోరుతున్నాము.

హౌసింగ్‌కు, ఎడ్యుకేషన్‌కు, రోడ్స్‌కు తగినంత అమౌంట్ మీరు కేటాయించలేదు. ఉపాధి హామీ పథకంలో బ్రహ్మాండంగా అవినీతి జరుగుతోంది. వాటిని రిస్ట్రిక్ట్ చేయాలి. బడ్జెట్‌లో కొత్తదనం ఏమీ లేదు. ఈ ప్రభుత్వం కొంచెం యాక్టివేట్ అవ్వాల్సిన అవసరం ఉంది. కొత్త ముఖ్యమంత్రిగారు కాబట్టి.....

(అంతరాయం)

ప్రభుత్వ ఆస్తులు ఏవైతే ఉన్నాయో వాటి ద్వారా సక్రమంగా మనకు ఇన్‌కం వచ్చేలాగ ట్రాన్స్‌పరెంట్ బిడ్డింగ్ సిస్టమ్ ప్రవేశ పెట్టాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ సంపదను అమ్మేయడం అనేది ప్రక్కన పెట్టేసి, అమ్మకం అనేది దయచేసి చేయకండి. భూముల అమ్మకాలను ఇందులో పెట్టలేదు సంతోషం. మిగిలిన అమ్మకాలు ఏవీ చేయకుండా ప్రభుత్వ ఆస్తులను కాపాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం మనం మంజూరు చేసినటువంటి నిధిని, అవినీతికి పాల్పడకుండా సక్రమంగా ఖర్చు పెట్టడానికి చర్యలు తీసుకోవాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ టి.భానుప్రసాదరావు( కరీంనగర్ ) : అధ్యక్షా, మొట్టమొదటగా ఈ బడ్జెట్ మీద మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు నేను ధన్యవాదాలు చెబుతున్నాను. ఈ రోజు రాష్ట్ర ఆర్థిక మంత్రిగా, మొట్టమొదటి సారిగా బడ్జెట్ ప్రవేశపెట్టిన శ్రీ రామనారాయణ రెడ్డి గారికి అభినందనలు తెలియచేస్తూ..... ఈ సభలో ప్రవేశపెట్టిన ధర్మాన ప్రసాదరావుగారికి అభినందనలు తెలియచేస్తూ...... వారు ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తీరు చూస్తుంటే మరిన్ని బడ్జెట్‌లు ప్రవేశ పెట్టాలని మనస్ఫూర్తిగా ఉన్నప్పటికీ ఒక తెలంగాణ వాదిగా, ఆశావాదిగా రానున్న బడ్జెట్ తెలంగాణాలో వస్తుందని ఎదురు చూస్తూ, కనీసం మా కరీంనగర్ శ్రీధర్ బాబుగారు అయినా బడ్జెట్ ప్రవేశ పెడతారని........

(సభలో నవ్వులు)

మరొకసారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కిరణ్‌కుమార్ రెడ్డి గారి కొత్త నేతృత్వంలో ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉందని గ్రామీణ ప్రాంతంలో సామాన్య ప్రజల అభివృద్ధికి, వారి సంక్షేమానికి ముఖ్యంగా వ్యవసాయ రంగంలో అదే విధంగా గ్రామీణాభివృద్ధిలో మరియు గ్రామీణ నీటి సరఫరా రంగంలో, ముఖ్యంగా సంక్షేమరంగానికి వచ్చేటప్పటికి రూ.2 కిలో బియ్యం, ఆరోగ్యశ్రీ వంటి పేద ప్రజానీకానికి సంబంధించిన ప్రతి కార్యక్రమాన్ని, సాంఘిక సంక్షేమ పథకాలను యావత్ దేశం గర్వించే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందనీ, దానిని అదేవిధంగా కంటిన్యూ చేస్తామని మంత్రిగారు హామీ ఇవ్వడం హర్షించదగిన విషయం.

ఒకవైపు సామాజిక భద్రత దృష్ట్యా వికలాంగుల పెన్షన్‌లు, ఓల్డ్ ఏజ్ పెన్షన్‌లు ఇస్తూ గత 6 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం సామాన్య ప్రజల సంక్షేమానికి ఏవిధంగా కట్టుబడి ఉందో, అదే కంటిన్యూ చేసి కొత్తగా వచ్చినటువంటి ఫైనాన్స్ మినిస్టర్‌గారు కూడా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్ళే విధంగా బడ్జెట్ ప్రవేశ పెట్టారు.

శ్రీ టి.భానుప్రసాదరావు : ఆర్థిక మాంద్యం ప్రభావం కానివ్వండి ఆర్థిక ప్రగతి కానీ కుంటుపడకుండా చూడాలి. గత కొంత కాలంగా ప్రపంచ ఆర్థిక మాద్యం మన రాష్ట్రంలో కూడా ఏర్పడి ప్రస్తుతం సాధారణ పరిస్థితికి వచ్చిందనీ, ఈ మాంద్యం గురించి మంత్రిగారు తెలియచేయడం హర్షించదగిన విషయం. ఈ రోజు నియోజకవర్గ అభివృద్ధి నిధులకు సంబంధించి ఈ సంవత్సరం కూడ కొనసాగిస్తున్నామని మంత్రిగారు తెలిపారు. ఆర్థిక మాంద్యం నుంచి బయటకు వచ్చాము కాబట్టి ఈ సారి మంత్రిగారు నియోజకవర్గ నిధులను రెట్టింపు చేస్తారేమోనని గౌరవ సభ్యులంతా ఎదురుచూసారు. కానీ రెట్టింపు చేయకపోయినా యధాతథంగా కొనసాగించినందుకు మంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

ఎలాంటి తరతమ బేధాలు మా ప్రభుత్వంలో లేవు. రాష్ట్రమంతటా ఒకే యూనిట్‌గా తీసుకొని ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలు అందించే విధంగా ఉంది కాబట్టి మరలా ఒకసారి అధికారంలోకి రాగలిగాము.

ఇక వ్యవసాయ రంగంలో తీసుకుంటే ఈ బడ్జెట్‌లో దాదాపు 960 కోట్ల రూపాయలు గత బడ్జెట్‌కు అదనంగా కేటాయిస్తూ రూ.2793 కోట్లకు పెంచడం జరిగింది. ఈ ప్రభుత్వానికి వ్యవసాయ రంగంపై ఉన్న చిత్తశుద్ధిని మరొకసారి నిరూపించుకోవడం జరిగింది. ముఖ్యంగాఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే రైతుల పక్షపాతిగా ఉంటుందనేది గత ఆరున్నర సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు. దేశ ప్రజలు కూడా, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా రైతు పక్షపాతిగా వ్యవహరిస్తోందీ, ఏ విధంగా గ్రామీణ ప్రాంతంలో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తోందో చూస్తున్న సందర్భంలో మరొకసారి రైతులకు మరింత చేయూతనిస్తూ రూ.960 కోట్లను అదనంగా కేటాయించడం హర్షించదగిన విషయం.

2010లో ఖరీఫ్‌లో విపత్తులతో పంటలు దెబ్బతిన్నటువంటి రైతులకు రుణాలపై వడ్డీ మాఫీని ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డిగారు ప్రకటించడం జరిగింది. దానికి బడ్జెట్‌లో రూ.230 కోట్లు కేటాయించే విషయంలో కాంగ్రెస్ నాయకులు ఏ విధంగా మాటకు కట్టుబడి ఉంటారో నిదర్శనంగా చెప్పుకోవచ్చు. గ్రామ విత్తన పథకానికి కేటాయింపుల్లో ప్రాధాన్యత నివ్వడం జరిగింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో1.71 లక్షల క్వింటాళ్ళ ఫౌండేషన్ సీడ్‌ను ఉత్పత్తి చేయాలని కూడా లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. అదే విధంగా రైతులకు శిక్షణ కార్యక్రమాలు ఇవ్వడంలో కానివ్వండి, రాష్ట్రీయ వికాస్ యోజన, విద్యా పరిశోధనలకు బడ్జెట్‌లో పెద్ద పీట వేయడం జరిగింది.

ను.1.40,

అయితే, పారిశ్రామిక రంగానికి వచ్చేటప్పటికి గత బడ్జెట్‌లో రూ.850 కోట్లు కేటాయించినప్పటికినీ, వాస్తవ ఖర్చు చేసినది రూ.320 కోట్లు మాత్రమేల ఈ రాష్ట్ర పురోభివృద్ధిలో ఒకవైపు వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, నీటి పారుదల రంగాలకు ఏవిధంగానైతే ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి ముందుకు తీసుకువెళుతుందో, అదే విధంగా రాష్ట్రం ముందుకు వెళ్ళాలంటే పారిశ్రామిక రంగంలో కూడా, ప్రోత్సాహకాలను ఇవ్వడంతోపాటుగా ఇస్తున్న ప్రోత్సాహకాలను మరింత పెంచాల్సిన అవసరం వుంది. ఈ రోజు పరిశ్రమలకోసం దాదాపుగా 240 సంస్థలకి భూములు కేటాయించడం జరిగింది. భూములకు కేటాయించిన సంస్థలు ఎన్నివున్నప్పటికీ కూడా ఆ 240 సంస్థల్లో ఈ రోజు వరకు ఎటువంటి పనులు ప్రారంభించలేదు. ఈ ప్రభుత్వం వాటిపై తక్షణమే చర్యలు తీసుకునే విధంగా చేయాలి.

అంతేకాకుండా, 111 ఎస్.ఇ.జెడ్‌లకు ఇక్కడ ప్రభుత్వం భూములను కేటాయింపులు చేయడం జరిగింది. 111 ఎస్.ఇ.జెడ్‌లలో దాదాపు 25 లక్షల మందికి ఉపాధి కల్పించాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 60,000 మందికి మాత్రమే ఉపాధి కల్పించిన పరిస్థితి ఉంది. చిన్న తరహా పరిశ్రమలకు వచ్చేటప్పటికీ ప్రభుత్వం నుంచి ఆశించినంతగా, అంటే సాధారణంగా చిన్నతరహా పరిశ్రమలు పెట్టుకునేవారు ప్రభుత్వం నుంచి ఎక్కువగా ఆశిస్తారు అయితే ప్రభుత్వానికి లిమిటేషన్స్ ఉన్నప్పటికీ, గతంలో ఉన్న పభుత్వాలకంటే కూడా ఎక్కువ ప్రోత్సాహకాలు ఇచ్చినప్పటికీ కూడా, ఈ ప్రభుత్వం నుంచి ఆశించినంతగా ప్రోత్సాహకాలందక చిన్నతరహా పరిశ్రమలకి సంభందించిన వారు కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితి ఉంది. కాబట్టి మంత్రిగారిని కోరేది దయచేసి ఈ చిన్న తరహా పరిశ్రమలకు సంబందించినటువంటి ప్రోత్సాహకాలను దృష్టిలో పెట్టుకొని మరింత ప్రోత్సహించడు ద్వారా రాష్ట్రం పారిశ్రామికాభివృద్ధి వైపుగా ముందుకు తీసుకుపోయే అవకాశం ఉంటుంది. ఈ 111 ఎస్.ఇ.జోన్స్ ఎక్కడైతే ప్రభుత్వం భూములను కేటాయించిందో, దాదాపుగా 25 లక్షల మందికి ఉపాధి, ఉద్యోగ వసతులు కల్పించాల్సినటువంటి ఈ ఎస్.ఇ.జోన్స్ లో కేవలం 65,000 మందికి మాత్రమే ఉపాధి అవకాశాలు వచ్చినటువంటి పరిస్థితిలో మిగిలినటువంటి ఎస్.ఇ.జోన్స్ మీద వత్తిడి తెచ్చి వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రయత్నం జరగాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

CHAIRMAN: I request Mr T. Bhanu Prasad to continue your speech tomorrow. Now the House is adjourned to meet again at 10.00 AM tomorrow i.e on Saturday the 26th February, 2011.

(The House then adjourned at 1.44 PM to meet again at 10.00 AM tomorrow i.e on Saturday the 26th February, 2011.)